06-5Pg1fB.qxd:06-5Pg1fB.qxd 01/01/01 7:59 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM






గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

6-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50





06-5pg2exHMNWJQE.qxd:06-5pg2exHMNWJQE.qxd 01/01/01 8:25 AM Page 1





ఆదివారం ధర్మవరంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు జ్ఞాపికను అందజేస్తున్న చంద్రబాబు

# ఇక మంచిరోజులొస్తున్నాయి

>> ప్రాణ ప్రతిష్ఠ చేశారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి రావాలేక, జగన్‌కు ఆహ్వానాలు పంపినా రాలేదని ఆయన తప్పుపట్టారు. 33 శాతం మహిళలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని, పేదలకు 5 సంవత్సరాల పాటు ఉచితంగా బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. 10 కోట్ల పేదలకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు ఇస్తామన్నారు. కరోనాను దృఢసంకల్పంతో ఎదుర్కొన్నామని,వ్యాక్సిన్ కనిపెట్టి ప్రపంచానికి మార్గదర్శకం అయ్యామన్నారు. చంద్రబాబు పాలనలో ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి చిరునామాగా మారుతుందని తెలిపారు. జగన్ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేసి నిరుద్యోగం పెంచారన్నారు. రూ.13,50,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించారని ఆయన దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో పాటు మద్యపాన నిషేధం విధిస్తామని ఇచ్చిన హామీ ఏమయ్యిందన్నారు. ఒక్క అవకాశం నినాదంతో అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో 25 ఎంపి స్థానాలతో పాటు 150 ఎంఎల్ఏ స్థానాలను గెలిపించి కేంద్రంలో నరేంద్రమోడీని ప్రధానిగానూ, రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. ధర్మవరం కూటమి ఎంఎల్ఏ అభ్యర్థి సత్యకుమార్‌ను, ఎంపి అభ్యర్థి పార్థసారధిని గెలిపిస్తే ఏమి కావాలన్నా ఇస్తామని ఆయన బరోసా ఇచ్చారు. సత్యకుమార్ తనకు వ్యక్తిగతంగా చాలా కావలసిన వ్యక్తి అన్నారు.

చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దేశంలో రాబోయేది ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో దుర్మార్గున్ని ఇంటికి పంపాలని ఆయన కోరారు. మూడు రాజధానులని మురిపించి జగన్ చివరకు ఒక రాజధానికూడా లేకుండా చేశారని విమర్శించారు. రాష్ట్ర రాజధాని పేరు చెప్పలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నామని ఆయన వాపోయారు. ఇక మన రాజధాని అమరావతేనని, కేంద్ర సహకారంతో అమరావతిని ప్రపంచ పటంలో చూపుతానని హామీ ఇచ్చారు. కేంద్రం, రాష్ట్రం కలిస్తే అభివృద్ధికి కొదవ ఉండదన్నారు. పోలవరం నిర్మాణాన్ని పూర్తి చేసే భాధ్యత తీసుకుంటామని అమిత్ షా చెప్పడం హర్షణీయమన్నారు. జగన్‌ను రాయలసీమ ద్రోహిగా ఆయన అభివర్ణించారు. ఐదు సంవత్సరాలలో ఒక్క సాగునీటి ప్రాజెక్టునుకూడా పూర్తి చేయలేదని ఆయన దుయ్యబట్టారు. ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయకుండా పోలవరాన్ని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే నదులను అనుసంధానం చేసి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ సాగు నీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్‌తో పాటు బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోలోని పలు అంశాలను వివరించారు. నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పనతో పాటు నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగం రూపుమాపుతామన్నారు. రైతు బరోసా కింద కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.20వేలు కలిపి రూ.26వేలు ఇస్తామన్నారు. రైతులకు 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను సరఫరా చేస్తామని, ఉమ్మడి అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. పెన్షన్లను రూ.4వేలకు పెంచినట్లు తెలిపారు.

సైకో జగన్ నిర్వాకంవల్ల రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదని, దీంతో పరిశ్రమలు ఏర్పాటు కనుమరుగయ్యాయని కానరాలేదన్నారు. జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంఘం చెప్పినట్లు పెన్షన్లను సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేసి ఉంటే వృద్ధులు చనిపోయిఉండేవారు కాదన్నారు. కావాలని పెన్షన్ పంపిణీలో వృద్ధులకు ఇబ్బందులు కల్పించిన సైకో కాక జగన్ ఎవరని ఆయన ప్రశ్నించారు. సమస్యలను సృష్టించిన జగన్‌ను ఇంటికి పంపాలా వద్దా అంటూ ఆయన ప్రజలను ప్రశ్నించారు. కోడికత్తి, గులకరాయి డ్రామా జగన్ సృష్టేనన్నారు. ఎన్నికల సమరంలో ఈ వారం అతి కీలకమైనదని జగన్ మరో డ్రామాకు తెరతీసే అవకాశం ఉందన్నారు. ప్రజలు మేల్కోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో లిక్కర్ స్కాం భారీగా సాగుతోందని, మద్యం దుకాణాల్లో ఆన్‌లైన్ పేమెంట్ ఎందుకు జరగలేదని ఆయన ప్రశ్నించారు. దోచుకుని దాచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో భూమాఫియా ఇష్టారాజ్యంగా సాగుతోందని, లేపాక్షి వద్ద భూములను కొనేసేందుకు జగన్ కుట్రలు పన్నాడని ఆయన ఆక్షేపించారు. లాండ్ టైటిల్ చట్టం ద్వారా ఇచ్చే జీరాక్స్ పేపర్ ముక్క తుడుచుకునేందుకు కూడా పనికిరాదన్నారు. ప్రైవేటు భూముల రికార్డులపై జగన్ బొమ్మ ఎందుకని ఆయన ప్రశ్నించారు. ఇంతటి అరాచకం తన జీవితంలో చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతలు చెల్లిస్తున్న జీఎస్టీని తిరిగి చెల్లిస్తామని, సంవత్సరానికి రూ.24వేలు చేనేతల అకౌంట్లలో జమచేస్తామని చంద్రబాబు బరోసా ఇచ్చారు. చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. మాల మాదిగలకు ఎస్సీవర్గీకరణ అమలు చేస్తామని తెలిపారు. గెలుపేనన్నారు. అధికారం చేపట్టగానే తన తొలిసంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే చేస్తామని చంద్రబాబు బరోసా ఇచ్చారు. ధర్మవరంలో గుడ్‌మార్నింగ్ కేతిరెడ్డికి గుడ్‌బై చెప్పాలని ఆయన కోరారు. ఎర్రగుట్టను మింగేసిన అనకొండ కేతిరెడ్డికి బైబై చెప్పాలన్నారు.సత్యకుమార్ కోసం సీటును త్యాగం చేసిన పరిటాల శ్రీరామ్‌ను అభినందించారు. శ్రీరామ్‌ను రాజకీయంగా పైకి తెస్తామని బరోసా ఇచ్చారు. జగన్ చేసే మాయలకు చిక్కుకోవద్దని ఆయన ఓటర్లను కోరారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ నేతలు చిలకం మధుసూదనరెడ్డి, టిడి వరుణ్, ఎంఎస్ పార్థసారధి, జివిఎం శేఖర్, అంజినప్ప, సందింటి శ్రీనివాసులు, వంశీలతో పాటు ఎంఎల్ఏ అభ్యర్థి సత్యకుమార్, ఎంపి అభ్యర్థి బికె పార్థసారధులు మాట్లాడారు.

# కేంద్రం ఇచ్చినా రాష్ట్రం మొండిచేయి

>> వ్వలు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ నుండి తిక్కస్వామి దర్గా మీదుగా భీమాస్ కూడలి వరకు రోడ్ షో నిర్వహించి భీమాస్ కూడలి నందు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందచేసి వారు పబ్లిసిటీ చేసుకుంటున్నారని ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ఏపికి ఐదుకోట్ల ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని అయితే ఏపిలో మాత్రం 51లక్షల ఇళ్లు మాత్రమే నిర్మించుకున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఉచిత ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశ్యంతో జలజీవన్ మిషన్ పథకం కింద రూ.14,500కోట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మంజూరు చేసిందని అయితే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజలకు నీటి సమస్య లేకుండా చూసుకోకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశాన్ని అభివృద్ధి చేశారని ఇప్పుడు ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలలో భారతదేశంమూడోస్థానంలో ఉందన్నారు. డాక్టర్ పార్థసారథిని బిజెపిలోకి నేనే చేర్చుకున్నానని ఆయనకు ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా నేనే నిర్ణయించానని అందుకే ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో వెనుక పడిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి ఎన్డీఏ కూటమితోనే సాధ్యమవుతుందన్నారు. ఆదోనిని ఇక్కడ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అభివృద్ధి చేయకుండ స్థలాలు కబ్జా చేయడంలో మాత్రం ముందున్నారని ఆరోపించారు. అందుకే ఆదోనిలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పార్థసారథి వాల్మీకిని నియమించడం జరిగిందని ఆదోని అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో తెదేపానాయకులు గుడిసె కృష్ణమ్మ, శ్రీకాంత్ రెడ్డి,భాస్కర్‌రెడ్డి,దేవేంద్రప్ప,బిజెపి నాయకులు ప్రకాష్‌జైన్,విట్టా రమేష్ పాల్గొన్నారు.



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన సభలో అమిత్‌షా, కిషన్ రెడ్డి, ఈటల తదితరులు

# రైతులకు ఏదీ ప్రత్యేకనిధి?

>>ఎక్కడా లేని వస్తువులను మన రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అమ్ముతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడుకానీ, జగన్‌మోహన్‌రెడ్డి కానీ అధికారంలోకి వస్తే వారిరువురు బీజేపీ తొత్తులుగా మారిపోతారన్నారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా మాట తప్పిందన్నారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మంచి వ్యక్తి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన కొప్పోలు రాజును, కోవూరు కాంగ్రెస్ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ప్రజానీ కానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, కోవూరు అసెంబ్లీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి చేవూరు దేవకుమార్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, హుసేన్‌బాషా, సురేష్‌బాబు, చేవూరు శ్రీధర్‌రెడ్డి, వామపక్ష నేతలు వెంకమరాజు, దయాకర్, గోపాల్, తదితరులు ఉన్నారు.

# డిజిపి రాజేంద్రనాథ్‌పై ఇసి కొరడా

>> కొనసాగిస్తున్నారు. ఆయన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా వుంటున్నా యని తొలినుంచి ప్రతిపక్షాలు విమర్శిస్తున్నా పట్టించుకోలేదు. తీరా ఎన్నికల సమయం ఆసన్నమైనా ఆయనపై ఆరోపణలు తగ్గకపోగా మరింత పెరిగాయి, సాక్షాత్తు దేశ ప్రధాని పర్యటనలోనే భద్రతా వైఫ్యలం చోటుచేసుకోవడంతో అప్పట్లోనే ఆయన మీద కేంద్ర హోం శాఖ ఆగ్రహం వ్యక్తం చేసింది. తరువాత వరుసగా తెలుగుదేశం,బిజెపి,జనసేన నాయకులు,కార్యకర్తల మీద దాడులు జరుగుతున్నా ఆయన స్పందించకపోగా దాడులకు పాల్పడ్డవారిని కాకుండా బాధితుల మీదే ఎక్కువగా కేసులు నమోదయ్యేలా కింది స్థాయి అధికారులను ఆయన ఆదేశించేవారని అపవాదు మూటగట్టుకున్నారు. తాజాగా బిజెపి నాయకుడు, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సి.ఎం.రమేష్ మీద ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అనుచరులు దాడి ఘటనలో కూడా బాధితుడైన సి.ఎం రమేష్ అనువుకాని సమయంలో ఆ గ్రామానికి వెళ్ళి ఉద్రిక్తతలకు కారకుడయ్యారని కేసు సమోదుచేయడంతో బిజెపి తో పాటు కూటమి అభ్యర్థులు తీవ్రంగా పరిగణించారు.ఇదిలా వుండగా ఆదివారం కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆంధ్రప్రదేశ్ పర్యటన కూడా వుండటంతో కేంద్ర ఎన్నికల సంఘం డిజిపి అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఆయ నను తప్పించింది.ఆయనను ఎన్నికలకు సంబంధించి ఎలాంటి పనులకు వినియోగించరాదని కూడా స్పష్టంగా ఆదేశించింది.

**కొత్త డిజిపిగా ద్వారకాతిరుమలరావు?:** ఇదిలా వుండగా రాష్ట్రానికి కొత్త డిజిపిగా ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు నియమితులయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి,ప్రస్తుత సీనియర్లలో ఎ.బి. వెంకటేశ్వరరావు తరువాత ద్వారకా తిరుమల రావు వున్నారు. ఎ.బి వెంకటేశ్వరరావు మీద క్యాట్ నిర్ణయం పెండింగులో వున్న నేపథ్యంలో ఆయన మీదవున్న సస్పెన్షన్‌ను ఎత్తివేశాకే ఆయనను పరిగణనలోకి తీసుకోవాల్సి వుంటుంది.ఈనేపథ్యంలో ద్వారకాతిరుమలరావు పేరే ప్రముఖంగా వినిపిస్తోంది.

# కులాల్ని, కుటుంబాల్ని కలిపే నైజం నాది

>> మద్దతును తెలియజేసు _న్నట్లు తెలిపిన క్రాంతికి శుభాకాంక్షలు తెలిపిన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ జనసేనకు ముద్రగడ కుమార్తె క్రాంతి దంపతులు మద్ద _తు తెలియజేయడంతో సంతోషంగా ఉందన్నారు. జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడానికి ముద్రగడ సమ్మతిని కూడా తెలుసుకుంటాను అంటూ పవన్ వ్యాఖ్యానించారు. కుటుంబాలను కులాలను విభజిస్తూ రాజకీయాలు చేయడం తనకు చేతకాదు అన్నారు. ముద్రగడను, అతని కుమార్తె క్రాంతిను కలిపిన తర్వాత పూర్తి స్థాయిలో క్రాంతి దంపతులను జనసేన పార్టీలో ఆహ్వానించడం జరుగుతుం దన్నారు. అనంతరం ఎప్పుడు ఎన్నికలు నిర్వహించిన ముద్రగడ క్రాంతికి జనసేన అభ్యర్థిగా టికెట్ ఇచ్చేందుకు హామీ ఇచ్చారు. వయసులో పెద్ద వ్యక్తిగా ముద్రగడ పద్మనాభం తనను తన పార్టీని విమర్శించిన బాధపడటం లేదని, అలాగని తండ్రిని వేభేదించి వచ్చిన ఆయన కుమార్తెను వేరు చేసి పార్టీలో ఆహ్వానించలేను అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలకు, ఆప్యాయలతకు, ఐక్యతకు విలువ నిచ్చే సగటు రాజకీయ నేతనంటూ పవన్ వ్యాఖ్యానించారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/05/24

DAY - SINGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 858978
2nd Prize Rs.7000/- 45717
3rd Prize Rs.3500/-
00057 07386 10113 13395 22768
27360 38680 52514 54199 65851
4th Prize Rs.200/-
0128 0621 1078 1438 1684 2056 4155
5592 6488 8323
5th Prize Rs.100/-
2069 2853 2860 3607 3818 6337 6552
8389 8664 9429
6th Prize Rs.50/-
0054 1648 2757 3829 5195 6682 8512
0115 1874 2802 3911 5421 6701 8525
0253 1971 2936 3980 5504 6710 8610
0510 2031 2971 4018 5608 6858 9226
0761 2041 3042 4091 5724 7128 9233
0843 2132 3107 4124 5816 7201 9288
0881 2272 3155 4188 5855 7473 9421
0889 2290 3187 4282 5934 7573 9741
1033 2335 3218 4327 6078 7822 9766
1053 2348 3290 4385 6135 7836 9899
1385 2404 3397 4471 6244 7891
1424 2540 3471 4619 6489 8274
1434 2563 3550 4946 6498 8308
1548 2568 3599 4990 6534 8417
1602 2661 3627 5154 6654 8472

DAY - KUIL SERIES Dr No:237
1st Prize Rs.100000/- 332242
2nd Prize Rs.7000/- 65790
3rd Prize Rs.3500/-
08565 12249 14561 18059 37602
60662 73690 75004 80025 94062
4th Prize Rs.200/-
0039 0244 0455 0477 2103 2252 2576
3307 6263 9134
5th Prize Rs.100/-
0230 1793 2648 3227 3949 4189 4927
7067 7893 8243
6th Prize Rs.50/-
0198 2048 3607 4796 5990 7100 8436
0235 2095 3766 4914 6259 7229 8455
0260 2279 3806 4972 6286 7276 8940
0289 2400 3999 5062 6365 7299 8943
0365 2594 4064 5134 6383 7333 9136
0649 2622 4108 5506 6385 7355 9322
0779 2761 4178 5535 6430 7452 9657
0842 2810 4250 5644 6464 7467 9695
0870 2828 4343 5714 6479 7499 9736
0974 2867 4355 5718 6547 7520 9956
0985 3009 4385 5734 6602 7635
1023 3075 4437 5778 6668 7651
1439 3101 4525 5871 6717 7656
1711 3127 4571 5941 6803 7684
1737 3519 4774 5987 6855 8025

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/05/24

DAY - ROSA SERIES Dr No:237
1st Prize Rs.100000/- 191568
2nd Prize Rs.7000/- 94076
3rd Prize Rs.3500/-
09567 45949 57759 58891 60862
65155 79450 83240 88835 89779
4th Prize Rs.200/-
3052 4391 4503 4770 5867 6493 6784
7179 8962 9600
5th Prize Rs.100/-
1750 2717 2809 2923 3768 3885 7175
8292 8807 9623
6th Prize Rs.50/-
0185 2071 3291 5472 6974 8002 9322
0320 2249 3620 5626 7067 8201 9367
0370 2268 3669 5748 7195 8246 9426
0515 2437 3814 5767 7222 8248 9460
0651 2511 3821 5779 7480 8374 9498
0717 2545 3939 5847 7643 8513 9744
0977 2558 4003 5852 7656 8612 9750
1191 2597 4038 5946 7668 8651 9758
1230 2601 4488 5965 7728 8777 9805
1351 2666 4560 6115 7801 8805 9875
1605 2963 4679 6147 7827 8919
1607 3036 4686 6161 7864 9016
1864 3121 5069 6164 7912 9147
1955 3157 5126 6173 7941 9197
1982 3263 5335 6192 7947 9318

DAY - DEAR SERIES Dr No:237
1st Prize Rs.100000/- 283729
2nd Prize Rs.7000/- 69304
3rd Prize Rs.3500/-
07654 18961 37455 39598 42603
69526 77106 81042 96413 97297
4th Prize Rs.200/-
0710 1465 3289 3469 4120 5675 6321
6781 7996 8307
5th Prize Rs.100/-
0965 3884 4438 5147 5554 6905 7066
8584 8731 8837
6th Prize Rs.50/-
0026 1450 2801 4110 6567 8361 9201
0081 1531 2906 4690 6876 8378 9221
0178 1605 2952 4756 6901 8460 9275
0221 1723 3222 5015 6995 8466 9321
0344 1833 3257 5035 7025 8488 9419
0460 1916 3262 5099 7125 8489 9651
0467 1974 3274 5419 7246 8565 9757
0505 1985 3361 5695 7281 8607 9758
0579 2417 3362 6241 7343 8727 9848
0619 2437 3419 6249 7390 8756 9924
0894 2502 3553 6288 7497 8781
1062 2611 3652 6318 7532 8784
1350 2614 3678 6328 7872 8918
1430 2638 3718 6352 8268 9055
1446 2701 3774 6436 8352 9131

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/05/24

DAY - THANGAM SERIES Dr No:237
1st Prize Rs.100000/- 527637
2nd Prize Rs.7000/- 48354
3rd Prize Rs.3500/-
02711 23451 32474 42175 56109
65517 80002 84407 87343 98585
4th Prize Rs.200/-
1004 1005 1007 1647 2068 2579 4587
4877 5774 9940
5th Prize Rs.100/-
0233 0719 1373 1782 1934 6174 6656
6939 7382 8120
6th Prize Rs.50/-
0074 1308 3213 4910 6323 7512 9253
0246 1314 3301 5145 6405 7771 9320
0387 1515 3375 5184 6530 7925 9333
0390 1653 3535 5206 6628 8134 9363
0453 1762 3815 5249 6903 8168 9440
0600 1831 3877 5312 6933 8303 9721
0614 1852 3954 5331 7054 8386 9831
0673 1864 4036 5471 7074 8424 9849
0706 2058 4251 5665 7113 8616 9941
0767 2177 4305 5940 7140 8675 9980
0787 2214 4408 5950 7195 8732
0910 2568 4434 6142 7287 9021
0945 2669 4464 6147 7347 9055
0946 2945 4687 6201 7451 9106
1242 3190 4818 6226 7476 9126

DAY - VAIRAM SERIES Dr No:96
1st Prize Rs.50000/- 719319
2nd Prize Rs.7000/- 93870
3rd Prize Rs.3500/-
00489 09286 20583 24577 26002
40779 42717 46340 65155 75437
4th Prize Rs.200/-
0832 1557 2077 2111 4214 6394 6864
6950 7804 8276
5th Prize Rs.100/-
0216 0604 1232 4534 4679 5346 5886
6916 9362 9845
6th Prize Rs.50/-
0141 1572 3478 4444 6311 7572 9156
0177 1702 3527 4489 6427 7743 9243
0232 1767 3563 4576 6455 7785 9291
0375 2013 3739 4781 6545 7988 9317
0424 2114 3809 4836 6660 7999 9587
0611 2410 3828 4924 6677 8071 9683
0632 2528 3841 4959 6784 8117 9762
0672 2645 3849 5109 6825 8222 9851
0714 2780 3875 5135 6848 8225 9873
0811 2971 3926 5138 6860 8406 9989
1051 3059 4027 5264 6891 8709
1099 3105 4180 5309 6910 8746
1428 3149 4228 5725 7036 8934
1503 3410 4347 5820 7290 8964
1519 3472 4379 5852 7408 8970

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/05/24

DAY - NALLANERAM SERIES Dr No:237
1st Prize Rs.50000/- 155544
2nd Prize Rs.7000/- 41851
3rd Prize Rs.3500/-
00799 02974 08372 09024 09591
11517 68314 68527 83508 90610
4th Prize Rs.200/-
0814 2456 4106 5953 7198 7254 7944
8717 9052 9299
5th Prize Rs.100/-
0373 1130 2705 4176 5457 7015 7409
8531 8975 9697
6th Prize Rs.50/-
0035 1639 3046 4733 6312 6976 9141
0260 1853 3227 4838 6344 7152 9218
0296 2008 3386 4966 6379 7305 9264
0428 2166 3388 5012 6586 7563 9316
0512 2192 3428 5045 6615 7610 9339
0806 2243 3474 5126 6666 7682 9348
1004 2255 3677 5243 6686 7792 9686
1107 2366 4113 5271 6709 8156 9784
1171 2444 4159 5398 6715 8345 9917
1174 2538 4198 5463 6749 8582 9936
1224 2695 4244 5519 6775 8620
1267 2906 4468 6041 6819 8657
1288 2920 4476 6059 6828 8849
1291 2932 4607 6226 6934 8856
1489 2949 4646 6264 6956 8878

DAY - MANI SERIES Dr No:96
1st Prize Rs.50000/- 468917
2nd Prize Rs.7000/- 09259
3rd Prize Rs.3500/-
09735 13786 30299 53493 54951
55860 59235 63498 76660 88320
4th Prize Rs.200/-
0628 1146 1415 5570 5597 6844 7659
8248 9479 9594
5th Prize Rs.100/-
1190 1853 1973 4275 4604 5462 5527
5661 5841 7791
6th Prize Rs.50/-
0005 2050 3903 5288 6703 7974 9013
0047 2253 3930 5372 6769 8120 9044
0456 2314 4103 5450 6883 8253 9123
0548 2424 4150 5496 6948 8341 9162
0892 2530 4272 5631 6971 8451 9182
0932 2669 4307 5634 7019 8472 9227
0970 2965 4562 5837 7173 8602 9392
1047 2986 4638 5949 7219 8625 9444
1117 3017 4773 6106 7271 8678 9818
1322 3082 4848 6248 7319 8731 9964
1442 3150 4883 6279 7447 8771
1464 3166 4885 6416 7580 8803
1712 3373 5010 6459 7829 8830
1840 3602 5141 6624 7906 8906
1881 3854 5149 6646 7924 8967

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/05/24

DAY - KUMARAN SERIES Dr No:237
1st Prize Rs.50000/- 977853
2nd Prize Rs.7000/- 31572
3rd Prize Rs.3500/-
14565 17636 27720 44059 64642
69236 88920 90553 91753 94425
4th Prize Rs.200/-
0091 0272 0480 0881 1456 1846 1859
2573 8727 8860
5th Prize Rs.100/-
0983 1367 1644 2148 2880 3305 3765
4652 7595 8143
6th Prize Rs.50/-
0000 1085 3169 4345 5837 7473 8596
0009 1276 3336 4595 5845 7487 8639
0026 1321 3524 4657 6086 7536 8732
0066 1375 3791 4743 6113 7592 8758
0102 1552 3833 4749 6143 7664 9127
0278 1821 3878 4793 6215 7808 9177
0303 1843 4005 4809 6385 7834 9519
0321 1998 4017 4871 6620 7876 9597
0333 2032 4025 4928 6987 8100 9628
0454 2033 4028 5066 7014 8324 9951
0606 2246 4084 5208 7018 8331
0629 2270 4148 5685 7027 8402
0676 2665 4166 5785 7080 8507
0751 2836 4171 5788 7412 8577
0969 2948 4241 5798 7424 8587

DAY - VISHNU SERIES Dr No:237
1st Prize Rs.50000/- 653792
2nd Prize Rs.7000/- 98758
3rd Prize Rs.3500/-
01885 06739 19369 20432 28950
40056 62838 63991 71133 71613
4th Prize Rs.200/-
0479 1536 2206 3447 4989 6648 6868
8136 8152 9544
5th Prize Rs.100/-
0193 1616 3563 3582 3805 4353 7683
8183 9418 9626
6th Prize Rs.50/-
0014 0930 1820 2836 4936 6737 8709
0024 0972 1905 2948 5318 6762 8850
0058 1052 1982 3077 5357 6899 9208
0119 1168 2159 3203 5417 6950 9239
0214 1247 2174 3500 5493 7224 9467
0242 1257 2182 3626 5506 7377 9476
0403 1373 2212 4002 5523 7420 9578
0486 1435 2273 4101 5541 7484 9757
0493 1469 2358 4213 5923 7608 9881
0570 1485 2633 4307 5949 7611 9915
0609 1522 2695 4524 6126 7791
0681 1637 2713 4634 6209 8118
0725 1685 2723 4772 6410 8171
0752 1695 2750 4794 6417 8291
0797 1748 2826 4864 6721 8680

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/05/24

SWARNALAXMI SERIES Dr No:237
1st Prize Rs.50000/- 281176
2nd Prize Rs.7000/- 47109
3rd Prize Rs.3500/-
14398 24242 33756 46289 54602
63489 76280 88723 91345 99233
4th Prize Rs.200/-
1554 2193 2922 3345 4050 4421 4764
5082 7157 7338
5th Prize Rs.100/-
2179 2763 5101 5930 6878 6885 7348
7367 8899 9886
6th Prize Rs.50/-
0011 1131 2738 4173 5619 7557 8781
0020 1194 2746 4174 5943 7939 8906
0136 1214 2994 4195 5989 8020 8945
0187 1245 3017 4221 6334 8136 9429
0272 1252 3032 4257 6374 8240 9432
0302 1478 3231 4369 6394 8339 9461
0508 1537 3319 4503 6745 8351 9556
0536 1725 3415 4896 6837 8369 9563
0703 1955 3507 5179 6851 8458 9803
0711 2188 3541 5247 6908 8500 9838
0772 2511 3555 5268 7132 8527
0825 2607 3599 5400 7213 8575
0984 2670 3790 5439 7366 8613
1099 2702 3818 5477 7522 8629
1100 2728 3934 5494 7552 8638

DAY - LION SERIES Dr No:96
1st Prize Rs.50000/- 523134
2nd Prize Rs.7000/- 35631
3rd Prize Rs.3500/-
14563 24546 37590 42125 53756
63491 79513 84569 91307 94476
4th Prize Rs.200/-
2668 2746 2943 4849 7068 7159 7505
7675 9067 9851
5th Prize Rs.100/-
1468 1977 2519 3117 3664 3960 5943
6362 8484 9133
6th Prize Rs.50/-
0026 1945 3046 4545 5649 7481 9176
0074 2035 3081 4553 5667 7703 9222
0202 2096 3084 4643 5836 7865 9350
0250 2186 3139 4698 6429 7950 9395
0340 2239 3201 4709 6437 7959 9593
0591 2253 3249 4723 6448 8076 9611
0773 2267 3416 4891 6497 8115 9696
0908 2310 3525 4919 6639 8425 9808
1061 2462 3560 4953 6674 8430 9905
1212 2595 3601 4981 6698 8615 9951
1273 2637 3877 5078 6889 8621
1274 2781 3981 5091 6933 8926
1337 2819 4045 5135 6956 8955
1358 2896 4108 5205 7229 8982
1572 2979 4127 5269 7388 9158

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం

>>గాయపడినవారిలో శర్మ సంతానం మనన్, దీపాలిలు ఉన్నారని వారిని ఆసుపత్రికిచికిత్స నిమిత్తం తరలించినట్లు చెప్పారు. బాధితుల కారును ఢీకొన్న వాహనాన్ని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలుగాలిస్తున్నాయని చెప్పారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామని, ఆ తర్వాతనే కుటుంబాలకు అప్పగిస్తామని ఎస్ఐ చెప్పారు.

# హైదరాబాద్‌లో ఒకేరోజు 1.5 కోట్లు సీజ్

## ఎన్నికల నిబంధనలలో భాగంగా విస్తృత తనిఖీలు

**హైదరాబాద్, మే5, ప్రభాతవార్త:** బ్యాంకులకు నగదు తీసుకెళ్ళే రెండు వాహనాలను తనిఖీ చేసిన సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు, వాటికి సరైన ఆధారాలు చూపించని కారణంగా డబ్బు సీజ్ చేసిన వైనం ఆదివారం చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచీ దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు సరిహద్దులతో పాటూ ప్రధాన చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. నేతలు ఓటర్లను డబ్బు, మద్యం, ఇతర వస్తువులతో ప్రలోభపెట్టకుండా రేయింబవళ్ళు పకడ్బందీగా పహారా కాస్తున్నారు. ఈ క్రమంలోనే నగరంలో మేడ్చల్, శామీర్‌పేట ప్రాంతాల్లో సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా బ్యాంకులకు నగదు చేరవేసే రెండు వాహనాలను సోదా చేసి రూ.98 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. తాము బ్యాంకులకు ఈ నగదుని చేరవేస్తున్నామని సిబ్బంది చెప్పినా సరైన క్యూఆర్ కోడ్‌లు లేకుండా డబ్బు తరలించే యత్నం చేసినందుకుగానూ ఆ డబ్బును సీజ్ చేశారు. అంతే కాకుండా రంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్‌పై ఎస్ఓటీ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో ఓ కారులో రూ.58.86 లక్షల నగదును గుర్తించారు. ఈ డబ్బుకు కూడా ఎటువంటి ఆధారాలూ చూపకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఐతే పట్టుబడిన డబ్బు ఎవరిదై ఉంటుందనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ డబ్బుకు సరైన పత్రాలు చూపించని పక్షంలో ఆయా మొత్తాలను ఐటీ శాఖలో అప్పగిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

# ఢిల్లీపిసిసి అధ్యక్షుడుగా దేవేందర్‌యాదవ్

**న్యూఢిల్లీ, మే 5:** ఢిల్లీ కాంగ్రెస్ కమిటీకి కొత్త అధ్యక్షుడుగా దేవేందర్ యాదవ్ నియమితులయ్యారు. డిపిసిసి తాత్కాలికఅ ధ్యక్షుడిగా ఉన్న ఆయన ఆదివారం కొత్త అధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించారు. తనకు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చేందుకు కృషిచేస్తానన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలోని ఏడుస్థానాలు ఇండియా కూటమి గెలుచుకుంటుందని ధీమా వ్యక్తంచేసారు ఇది తనకు ఎంతో ముఖ్యమైన రోజు అని ఎందుకంటే తనకు పెద్ద బాధ్యత అప్పగించారని, నాపై విశ్వాసం చూపించిన కేంద్ర నాయకత్వానికిధన్యవాదాలు చెపుతున్నట్లు యాదవ్ తెలిపారు.

# ముసిరిన వాన మబ్బులు

>> సోమవారం నుంచి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి,ములుగు,యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి సహా పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. 7వ తేదీ నుంచి ఏపీలో శ్రీకాకుళం.విజయనగరం,పార్వతీపురం మన్యం. విశాఖపట్నం, అనకాపల్లి, పల్నాడు,చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. మిగిలిన చోట్ల తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. అదివారం 30 మండలాలో తీవ్ర వడగాలులు,247 మండలాలో వడగాలులు వీచినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నిన్నమొన్నటి దాకా ఎండలు ఎడతెరిపి లేకుండా దంచికొట్టాయి. ఆదివారం ఒక్కసారిగా తెలంగాణలో వాతావరణం మారిపోయింది. ఈదురు గాలులు,ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు బీభత్సం సృష్టించాయి. జనగామలోని రఘునాథపల్లి మండలం కోడూరులో పిడుగుపడి దాసరి అజయ్ అనే 23 ఏళ్ల యువకుడు చనిపోయారు. అక్కడే ఉన్న యువకుడి తల్లి రేణుక తృటితో తప్పించుకుంది. పిడుగుపాటులో అజయ్‌తో సహా రెండు గేదెలు కూడా చనిపోయాయి. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం కేంద్రంలో వడగళ్ల పడుతోంది.ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఒడగూడెంలో పిడుగు పాటుకు బాస బుల్లోడు(46)అనే రైతు మృతి చెందాడు. అక్కడక్కడ పశువులు కూడా మృత్యువాత పడ్డాయి. నల్లగొండ జిల్లాలోని చిట్యాల్‌లోని శాంతినగర్‌లో పిడుగు పడి కొబ్బరి చెట్టు కాలిపోయింది. ఈదురుగాలులకు చెట్లు కూలిపోయాయి. మహబూబ్‌నగర్ జిల్లా కేసముద్రంలో ఉరుములతో కూడిన వర్షం వల్ల కేసముద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో పోసిన మొక్కజొన్న,వరి రాశులు తడిసిపోయాయి. దాన్యం రాశుల్లోకి వర్షం నీరు చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరు కాలాలు కష్టపడి పండించిన పంట నష్టపోయిన తమని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. సూర్యపేట, ఖమ్మం,నాగర్‌కర్నూల్,కొత్తగూడెం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడ్డాయి.

## వారం - వర్జ్యం

తేది : 06-05-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
త్రయోదశి మ.2.41, రేవతి సా.5.42
వర్జ్యం ఉ.6.50-8.17
దు.మ.12.38-1.29, మ.3.12-4.03
శుభసమయం ఉ.10.26-12.38,సా.5.43-5.57
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఏక కాలంలో అనేక విషయాలను సానుకూల పరచుకోవడానికి కృషి చేస్తారు.

**వృషభం :** వ్యక్తిగత విషయాలను ప్రక్కన పెట్టి లక్ష్యసాధనే ధ్యేయంగా అడుగులు ముందుకు వేస్తారు.

**మిథునం:** ముఖ్యమైన విషయాలలో మీ అభిప్రాయం ప్రకారమే నిర్ణయాలను తీసుకుంటారు.

**కర్కాటకం :** మంచి వ్యాపార దక్షతను కనబరచి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోగలుగుతారు.

**సింహం :** జీవిత భాగస్వామితో కలిసి సంతాన పురోగతి గురించి చర్చలు సాగిస్తారు.

**కన్య :** సాహసోపేతమైన నిర్ణయాలకు, కార్యాలయంలో మీ స్థాయి యథాతథంగా ఉంటుంది.

**తుల :** నూతన వ్యక్తి వలన ఉపయుక్తమైన సమాచారాన్ని తెలుసుకుంటారు.

**వృశ్చికం:** బ్యాంకులు వ్యవహారాలు సానుకూల పడతాయి. మీ పని తీరు అందరి మన్ననలను అందుకుంటుంది.

**ధనుస్సు:** ఆర్థిక మార్గాల పెంపునకు మరింతగా కృషి చేయవలసి వస్తుందని భావిస్తారు.

**మకరం :**ఉన్నత స్థానంలోని వారు మీ పట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని భావిస్తారు.

**కుంభం :** ఆర్థికంగా సర్దుబాట్లు చేయవలసి రావడం శక్తికి మించిన పనే అవుతుంది.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవడం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు  : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50



**నేను కూడా స్కూలులో బెత్తం దెబ్బలు తిన్నా: సిజెఐ** 9లో

**నిద్ర పోయిన స్టేషన్ మాస్టర్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్**






# ఇక మంచిరోజులొస్తున్నాయి





ఆదివారం ధర్మవరంలో జరిగిన ప్రజాగళం సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా, చంద్రబాబు, సభకు హాజరైన ప్రజలు

### బిజెపి, టిడిపి, జనసేన పార్టీల కలయిక అపూర్వం: కేంద్ర హోంమంత్రి అమిత్ షా

### రాష్ట్రంలో ఏర్పడేది ఎన్‌డిఎ ప్రభుత్వమే

### కేంద్ర సహకారంతో రాష్ట్ర అభివృద్ధి: చంద్రబాబు

**ధర్మవరం టౌన్, మే 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ, తెలుగు దేశంపార్టీ, జనసేన పార్టీల కలయిక అపూర్వ ఘట్టమని, ఇక రాష్ట్రానికి అన్ని మంచిరోజులేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. ఈ కలయికపట్ల కొందరు వ్యక్తం చేసిన అనుమానాలు అనుమానాలుగానే మిగిలిపోతాయని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ధర్మవరంలో జరిగిన ప్రజాగళం సభలో ఆయన టిడిపి అధినేత నారా చంద్ర బాబునాయుడుతో కలిసి మాట్లాడారు. భారత్ మాతాకూ జై, వందేభారత్, జై శ్రీరామ్ అంటూ ప్రారంభించిన ఆయన ప్రసంగంలో రామాయణంలో ప్రాధాన్యత సంతరించుకున్న లేపాక్షి, సామాజిక సేవ, ప్రేమ బోధించిన సత్యసాయిబాబాలకు ఆయన ప్రణామాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న అవినీతి, అరాచకంపై పోరాడేందుకు తమ కూటమి ఏర్పడిందని తెలిపారు. మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మిత్రత్వం రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. అమరావతిని ఏకైక రాజధానిగా మార్చడంతో పాటు రాష్ట్రంలో నెలకున్న నేరాలు, భూ మాఫియాలను అరికట్టేందుకు తమ కూటమి పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం నిర్మాణానికి కేంద్రం తగిన నిధులను మంజూరు చేసినప్పటికీ జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి నిర్మాణాన్ని పూర్తీచేయలేకపోయిందని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డాక పోలవరాన్ని పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామన్నారు. దేశంలో ఏర్పడిన ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి అభ్యర్థి ఎవరని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే అవకాశం ఉందా అంటూ ఆయన సూటిగా ప్రశ్నించారు. 70 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఏమి చేసిందని ఆయన నిలదీశారు. నరేంద్రమోడీని ముచ్చటగా మూడవ సారి ప్రధానిని చేయడమంటే దేశాన్ని సుభిక్షం చేయడమేనన్నారు. మోడీ గ్యారంటీ కింద 3 కోట్ల మంది మహిళలను లక్షాధికారులను చేయడం, 10 కోట్ల పేదలకు ఉచిత విద్యుత్ ఇవ్వడం, రైతులకు పిఎం కిసాన్ నిధులను అందించేందుకు నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రెండవసారి మోడీ ప్రధాని కాగానే అయోధ్యలో భగవాన్ శ్రీరామ్‌కు >>2

### డిజిపి రాజేంద్రనాథ్‌పై

# ఇసి కొరడా

### హఠాత్తుగా బదలీ ఆదేశాలు



**అమరావతి,మే 5 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ బాస్ కె.వి.రాజేంద్రనాథరెడ్డి మీద కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది.ఎన్నికల విధులను ఆయన సక్రమంగా నిర్వహించడం లేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించి డి.జి.పి రాజేం ద్రనాథ్‌రెడ్డిని వెంటనే బదిలీ చేయాలని రాష్ట్ర ఎన్నికలసంఘం కమిషనర్ ముకేష్‌కుమార్ మీనా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్. జవహర్‌రెడ్డిలను ఆదేశించింది. ఆయనను వెంటనే రిలీవ్ చేసి బాధ్యతలు ఆయన కింది అధికారికి అప్పగించేలా ఆదేశించింది. అలాగే కొత్తడిజిపి ఎంపిక కోసి సోమవారం ఉదయం 11గంటల కల్లా అర్హతగల ముగ్గురు అధికారుల జాబితా పంపాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.తొలి నుంచి వివాదాస్పదుడిగా పేరు తెచ్చుకున్న డిజిపి కె.వి. రాజేంద్రనాథ్‌రెడ్డి నియామకం కూడా వివా దాస్పదమే.ఆయన కన్నా సీనియర్లు 11మంది వున్నా, కేవలం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సొంతజిల్లావాసి కావడంతో ఆయనను 11మందిని పక్కన పెట్టి ఇన్‌ఛార్జి డిజిపిగా నియమించి >>2

**'అనంత' డిఎస్పీపై బదలీ వేటు** 10లో

# 7,8న మళ్లీ పోస్టల్ బ్యాలట్లు

### 450 కోట్ల నగదు, వస్తువులు సీజ్

### సున్నిత ప్రాంతాల్లో పటిష్ట నిఘా

### రాష్ట్ర సిఇఒ ఎంకె మీనా



ఆదివారం విజయనగరంలో మీడియాతో మాట్లాడుతున్న ఎంకెమీనా

**విజయనగరం, మే 5 ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు ఈ నెల 7,8వ తేదీల్లో మరో అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించారు. ఆయన ఆదివారం జిల్లాలో పర్యటించారు. జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియు, గురజాడ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను సందర్శించారు. ఓటింగ్‌కు చేసిన ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ, హెల్ప్‌డెస్క్‌లు, క్యూలైన్లు, పోలింగ్ బూత్‌లను ఆయన పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడి వారి సమస్యలను, అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్ల గురించి ఆయన ఓటర్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో పోస్టల్ ఓటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను, స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఈ సందర్భంగా సీఈవోకు వివరించారు. ఈ సందర్భంగా సీఈఓ మీనా విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతీ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పోస్టల్ ఓటర్ల జాబితాలో పేర్లు లేని వారు, ఓటు కోసం దరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఎన్నికల డ్యూటీ ఆర్డర్, గుర్తింపు కార్డును సంబంధిత ఫెసిలిటేషన్ సెంటర్‌కు తీసుకెళ్ళి, ఓటు పొందవచ్చని సూచించారు. ఇలాంటి వారి కోసం ఈనెల 7,8వ తేదీల్లో ఓటు వేయడానికి అవకాశం ఇస్తామని తెలిపారు. అన్ని ఫెసిలిటేషన్ సెంటర్లలో కనీస మౌలిక సదుపాయాలను, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర వ్యాప్తంగా పక్కా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఓటింగ్‌ను దృష్టిలో పెట్టుకుని ఓటింగ్ రోజు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

ఎండ తగలకుండా క్యూలైన్ల వద్ద నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నామని మహిళలు, వృద్దులు, విభిన్న ప్రతిభా వంతులకు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తాగునీరు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ ఓటర్లు కూడా ఎండ నుంచి రక్షణకు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీఈఓ మీనా సూచించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు, ప్రలోభాలను అరికట్టేందుకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 450 కోట్ల విలువైన నగదు, మద్యం, వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ఆయన వెల్లడించారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఒ ఎస్.డి అనిత, పోస్టల్ బ్యాలెట్ నోడల్ ఆఫీసర్ కె.సందీప్ కుమార్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముసిరిన వాన మబ్బులు

### నడివేసవిలో కురిసిన వర్షం

### పిడుగుపాటుకు ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, మే5:** సూర్యుడి భగభగల నుంచి ఉక్కిరి బిక్కిరి అవుతున్న తెలుగు రాష్ట్రాల ప్రజలకు గుడ్ న్యూస్. వాతావరణం మారింది. తెలంగాణలో శనివారం వరకు ఎండలు మండిపోగా, ఆదివారం కాస్త చినుకులు కురిశాయి. ద్రోణి ప్రభావంతో ఈనెల 7న ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ సంస్థ పేర్కొంది. ఏపీలో ఇప్పటికే పలు చోట్ల వర్షాలు పడుతున్నాయి. సోమవారం కూడా పలు చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదే సమయంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రానున్న ఐదు రోజులపాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. రాష్ట్రంలో పలు చోట్ల ఉరుములు,మెరుపులతో పాటు ఈదురుగాలులతో వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ అయింది. అయితే కొన్ని జిల్లాల్లో వడగా లులు కూడా వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ చెప్పింది. >>2



ఆదివారం ఆదోనిలో మాట్లాడుతున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

# కేంద్రం ఇచ్చినా రాష్ట్రం మొండిచేయి

### 5 కోట్ల ఇళ్లు ఇస్తే 51 లక్షలే నిర్మించారు

### రాష్ట్రంలో మద్యం,మట్టి,ఇసుక మాఫియా: రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

### మోడీ నినాదంతో దద్దరిల్లిన ఆదోని

**ఆదోని,మే 5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ది చేయడంలో శూన్యం..దోచుకోవడంలో మాత్రం ముందుందని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ఆదివారంఎన్నికల ప్రచారంలోభాగంగా ఆదోనిలో కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పర్యటించారు. ముందుగా ఆయనకు ఎన్‌డిఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పార్థసారథి, ఎంపి అభ్యర్థి నాగరాజు, మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్రఉపాధ్యక్షులు మీనాక్షినాయుడు, జనసేన ఇంచార్జ్ మల్ల >>2

# కులాల్ని, కుటుంబాల్ని కలిపే నైజం నాది



### వారాహి విజయభేరిలో పవన్

### మద్దతు తెలిపిన ముద్రగడ క్రాంతి

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మే 5, ప్రభాతవార్త :** కులాల మధ్య ఐక్యతను పెంచి కులాలను, కుటుంబాలను కలిపే సగటు రాజకీయ నేతనని, కులాలను, కుటుంబాలను విభజించి రాజకీయాలు చేయడం తనకు చేతకాదని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. తుని పట్టణంలో స్థానిక గొల్ల అప్పారావు సెంటర్లో వారాహి విజయభేరి బహిరంగ సభలో ఆదివారం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్ వద్దకు ముద్రగడ కుమార్తె క్రాంతి దంపతులు వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. జనసేనపార్టీకి పూర్తి >>2

# రైతులకు ఏదీ ప్రత్యేకనిధి?

### ఇచ్చిన హామీలు అమలు చేయని జగన్

### ప్రత్యేక హోదా వస్తే రాష్ట్ర రూపురేఖలే మారేవి: పిసిసి చీఫ్ షర్మిల



కోవూరు పట్టణంలో ఆదివారం న్యాయయాత్ర బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న షర్మిల

**కోవూరు,(నెల్లూరు) మే 5 ప్రభాతవార్త :** ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా చర్యలు తీసుకుంటే రాష్ట్ర విభజన అనంతరం ఈరాష్ట్రాన్ని పరిపాలించిన ఇరువురు ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్‌ను అదోగతిపాలు చేశారని ఏపీ కాంగ్రెస్ పార్టీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం, కోవూరు పట్టణంలో ఆదివారం ఆమె న్యాయయాత్ర బహిరంగ సభను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న రాజ శేఖర్‌రెడ్డి రైతుల సంక్షేమానికి విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తే జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమానికి ఏమి చేశారని ప్రశ్నించారు. రైతుల కోసం ఒక ప్రత్యేకమైన నిధి ఏర్పాటు చేస్తామని చెప్పినా ఆదిశగా ఆయన అడుగులు వేసిన దాఖలాలు లేవన్నారు. రైతుల మద్దతు ధర కోసం సంవత్సరానికి 3 వేల కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు ఏస్తానని చెప్పినా ఆదిశగా అడుగులు వేయలేదన్నారు. గతంలో ఎన్నికల ప్రచార యాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి మైక్ పట్టుకుని సంక్రాంతి వచ్చినప్పుడల్లా జాబ్ క్యాలెండర్ వస్తుందని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో ఐదు సంక్రాంతులుపోయినాఒక్కజాబ్‌క్యాలెండర్ కూడారాలేదన్నారు. ప్రపంచంలో >>2

### రోడ్డు ప్రమాదంలో

# ఆరుగురు దుర్మరణం

### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**సవాయిమాధోపూర్,(రాజస్థాన్) మే 5:** జిల్లాలోని హైవేపై కారు, మరొక వాహనం ఢీకొనడంతో ఒకే కుటుంబానికిచెందిన ఆరుగురుమృతిచెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఢిల్లీ ముంబయి ఎక్స్‌ప్రెస్‌వేపై బనస్ నది వంతెన సమీపంలో ఈప్రమాదంజరిగింది. సవాయి మాధోపూర్‌లోని గణేశ మందిరంలో పూజలు నిర్వహించుకునేందుకు ఈ కుటుంబం వెళుతోంది. గుర్తుతెలీని వాహనం వారి కారును ఢీకొనడంవల్లకారులో ఉన్న ఆరుగురుచనిపోగా ఇద్దరు గాయపడ్డారని బోన్లి స్టేషన్ ఎస్ఐ ధరమ్‌పాల్ సింగ్ తెలిపారు. మనిశ్‌శర్మ, ఆయన భార్య అనిత, కైలాశ్‌శర్మ ఆయన భార్య సంతోషిణి, సతీష్‌శర్మ ఆయన భార్య పూనమ్‌లు ఉన్నారన్నారు. ఇక తీవ్రంగా >>2

భూమ్మీద మనిషంత గొప్పవాడు ఎవడూ లేడు. మనిషిలో మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

-విలియం హామిల్టన్

# కయ్యానికి కాలుదువ్వుతున్న నేపాల్

పొరుగుదేశంలో సత్సంబంధాలు కోరుకునే దేశాలే ప్రపంచ దేశాల్లో అత్యధికంగా కనిపిస్తుంటాయి. అలాంటిది పక్కనే ఉన్న హిమాలయ శ్రేణుల్లోని అతి చిన్నదేశం నేపాల్ భారత్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్నదంటే భారత్ శక్తిని తక్కువ అంచనా వేసి ఉండాలి. లేదా మరేదైనా అగ్రరాజ్యం వత్తాసుతో అయినా ఈ కుతంత్రాలకు పాల్పడుతున్నట్లుగా భావించాలి. ఉత్తరాఖండ్‌లోని లిపులేక్, లింపియాధురా, కాలాపానీ ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ కొత్త చిత్రపటాన్ని రూపొందించి వివాదానికి తెరతీసిన ఆనాటి నేపాల్‌ప్రభుత్వం ఇదంతా చైనా మద్దతుతోనే చేస్తుందని ఆనాడు గుర్తించాం. ముందు అదేమీ లేదని చెపుతూ వచ్చిన నేపాల్‌ప్రభుత్వం మళ్లీ అదేకొత్త వివాదానికి తెరతీస్తూ ఆ ప్రాంతాలను తమవిగాపేర్కొంటూ చేసిన కొత్త భౌగోళిక చిత్రపటానికి పార్లమెంటు ఆమోదం తీసుకోవడం, అందుకోసం రాజ్యాంగ సవరణకు సైతం ప్రయత్నాలు చేయడం వంటివి జరిగాయి. ప్రతిపక్షాలు వ్యతిరేకించినా, చైనాతో సత్సంబంధాలు మంచిది కాదని హెచ్చరించినా అప్పటి అధికార ప్రభుత్వం అవేమీ లక్ష్యపెట్టలేదు. ఫలితంగా ఆ వివాదం ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉంది. ఉత్తరాఖండ్‌లో అంతర్భాగంగా ఉన్న ఈ మూడు ప్రాంతాలను తమవిగా పేర్కొంటూ చేపడుతున్న వివాదం వెనుక పెద్దవ్యూహమే ఉందని నిస్సందేహంగా అంగీకరించాల్సిందే. ఈ మూడు ప్రాంతాలను తమవిగా పేర్కొంటే నేపాల్‌కు మిత్రదేశంగా రావాలని ఉవ్విళ్లూరుతున్న చైనా ఎలాంటి అడ్డంకులు లేకుండా భారత్‌లోప్రవేశించేందుకు వీలుంటుంది. అంతేకాకుండా నేపాల్‌తో మైత్రిని కొనసాగిస్తూనే ఆదేశం మొత్తం కబళించినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇప్పటికే నిధులు అందచూపించి పెట్టుబడులు పెట్టడం, ప్రాజెక్టులు చేపట్టడం వంటివాటితో చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుంటున్న సంగతి తెలిసిందే.ఎటొచ్చీ భారత్ సరిహద్దుల్లోనే చైనా కుతంత్రాలు ఎక్కడా చెలామణీ కావడంలేదు. పైగా ఎప్పటికప్పుడు అడ్డుకట్టవేస్తూ వస్తున్న భారత్ దౌత్యపరంగాను, రక్షణరంగపరంగాను కూడా జవాబులు చెపుతూనే వస్తోంది. ఇప్పుడు నేపాల్‌లోని ఈ మూడు భాగాలు తమవిగా పేర్కొంటే భారత్‌కు స్మగ్లింగ్ మరింత యధేచ్ఛగా సాగుతుంది. చైనా ఉత్పత్తులు మరింతగా వెల్లువలా వచ్చే ప్రమాదం ఉంది. దేశీయ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుంది. తద్వారా ఆర్థికవృద్ధిపైనా ప్రభావం కనిపిస్తుంది. నేపాల్‌కు అత్యంత కీలక ప్రాంతం చైనాతోనే సరిహద్దుఉంది. మొత్తం 2926 కిలోమీటర్ల సరిహద్దుప్రాంతంలో 1236 కిలోమీటర్లు చైనా వెంబడి ఉంది.మరో 1690కిలోమీటర్లు భారత్‌వైపుఉంది. ఇక నేపాల్‌కు భారత్‌లోని ఉత్తరాఖండ్,ఉత్తరప్రదేశ్, బీహార్, సిక్కిం,పశ్చిమబెంగాల్‌ప్రాంతాలున్నాయి. భౌగోళిక చిత్రపటం వివాదం కొనసాగిస్తూనే నేపాల్‌మరో దుందుడుకు చర్యలకు దిగింది.తన దేశ కరెన్సీ100 రూపాయల నోటుపై వివాదాస్పద మ్యాప్‌ను ముద్రించాలని,అదే తమ భౌగోళిక ప్రాంతమన్న వాదాన్నితెరపైకి తెచ్చింది. ఇప్పటివరూ పాతమ్యాప్‌నే ముద్రిస్తున్న నేపాల్ తాజాగా కొత్త మ్యాప్ వినియోగించేందుకు ఆదేశ ప్రధాని పుష్పకమాల్ దహల్‌ప్రచండ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం తీర్మానించింది. వాదాన్ని పైకితెచ్చింది. మే మొదటివారంలోనే జరిగిన ఈ కేబినెట్ సమావేశంలో నేపాల్ 100 రూపాయలనోటును రీడిజైన్ చేయాలని నిర్ణయించారు. రాజ్యాంగ సవరణతో 2020 జూన్ 18న నేపాల్ తన రాజకీయ భౌగోళిక చిత్రపటంలో లిపులేక్, కాలాపానీ, లింపియాధుర ప్రాంతాలు తమవిగా పేర్కొంటూ గజిట్ నోటిఫికేషన్‌ను జారీచేసుకుంది. భారత విదేశాంగశాఖ, రక్షణరంగం కూడా ఎట్టిపరిస్థితుల్లోను ఈప్రాంతాలు భారత్‌లోని అంతర్భాగం అని అంగుళం భూమిని కూడా వదులుకునేది లేదని భారత్ కుండబద్దలుకొట్టినట్లు చెప్పినా నేపాల్‌మాత్రం తన దుందుడుకు చర్యలను కట్టిపెట్టడంలేదు.వీటంతటికీ కూడా చైనా వత్తాసుఉందని నిస్సందేహంగా గుర్తించాలి.గతంలో కూడా సరిహద్దుప్రాంతాల్లో తిష్టవేసి స్థానిక భాషల్లో చైనా భూభాగంఅని ప్రచారం చేయడం, చైనాభాషలో అక్కడి గ్రామాలకు పేర్లుపెట్టడం, అక్కడిప్రజలను తమవైపు తిప్పుకునేందుకు ప్రలోభాలకు గురిచేయడం,ఆతర్వాత నయాన్నోభయాన్నో వారిని వెళ్లగొట్టి ఆప్రాంతాలను ఆక్రమించుకోవడం చైనాకు వెన్నతో పెట్టినవిద్య. అక్కడితో ఆగకుండా ఆ సరిహద్దుప్రాంతంలోనే భారీ ప్రాజెక్టును చేపట్టి ఆప్రాంతం మొత్తంగా తమవిగా ఆక్రమింపచేయడం చైనా సాంప్రదాయం అనిఅందరికీ తెలిసిందే.ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్‌పై ఇదేతరహా వివాదాన్ని చైనా నడిపిస్తోంది. ఇప్పుడు కొత్తగా నేపాల్ చేపట్టిన ఈ భౌగోళిక రాజకీయ చిత్రపటం వివాదంపై భారత్ జోక్యంచేసుకోకపోతే భవిష్యత్తులో భారత భూభాగం నేపాల్ పరిధిలోకి వెళ్లిపోతుందనే భయాందోళనలు ఆప్రాంతవాసుల్లో వ్యక్తమవుతున్నాయి. హిమాలయలో భారత్ పలుప్రాజెక్టులను కూడా చేపట్టింది. కొంత నిధుల అండకూడా అందించింది. అయినా అవేమీ పట్టించుకోకుండా శత్రుదేశంతో చేతులు కలుపుతోంది.ఆదిలోనే ఈ సమస్య తీవ్రతను గుర్తించి మొగ్గస్థాయిలోనే తుంచివేయకపోతే భవిష్యత్తులో విపరీత పరిణామాలకు దారితీస్తుంది. భారత్‌తో స్నేహమంటూనే కయ్యానికి కాలుదువ్వే దేశాల్లో మాల్దీవులతోపాటు పక్కనేఉన్న నేపాల్‌కూడా క్రమేపీ చేరుతున్నదనిపిస్తోంది.దౌత్యపరంగాను,అంతర్జాతీయ వేదికలపైనా నిక్కచ్చిగాభారత్ తనవాదనలను వినిపించి మూడు భాగాల విలీనం ఎట్టిపరిస్థితుల్లోను ఆమోదించబోమని ఇప్పటికీ భారత్‌లోనే కొనసాగుతున్నాయన్న వాదన బలంగా వినిపించకపోతే భవిష్యత్తులో భారత్‌సరిహద్దు మొత్తానికి ఇదేముప్పు ఎదురవుతుందనడంలో సందేహంలేదు.

నీకు వినడానికి కష్టంగా ఉన్నా నీ గురించి వాస్తవాలు చెప్పేవారి సలహానే తీసుకో.



రామకృష్ణ పరమహంస

పేరు ప్రతిష్టలు ఒకే చోట కూచుంటే, చెడ్డపేరు ప్రపంచమంతా పరుగు తీస్తుంది.



హరివంశరాయ్ బచ్చన్

# ప్రజావాక్కు



## నిప్పుల కుంపటిగా తెలంగాణ

రాష్ట్రం నిప్పుల కుంపటిగా మారింది. రోజురోజుకు ఎండ తీవ్రత పెరగడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతూ ఉన్నారు. 47డిగ్రీల ఉష్ణోగ్రత వివిధ ప్రాంతాల్లో నమోదు అవుతుంది. రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోత అధికంగాఉంది. ఉదయం ఏడుగంటల నుండే సూర్యుడు ప్రతాపం చూపిస్తూ ఉన్నారు. మరో వారం పాటు అధిక ఉష్ణోగ్రత ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలి. కొబ్బరి నీరు, మజ్జిగ, తేలికపాటి ఆహారం, నిత్యం నీరు తాగుతూ ఆరోగ్యాన్ని, వడదెబ్బ నుండి రక్షించుకుందాం.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## తమిళిసై రాజకీయాలు

గవర్నర్‌గా ఉన్నన్నాళ్లు బి.ఆర్.ఎస్ నాయకులతో ఏనాడో సఖ్యతతో వ్యవహరించలేదు.అయినదానికి కానిదానికి వారితో గిల్లికజ్జాలు పెట్టుకుని వివాదస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. గవర్నర్‌లా కాకుండా బిజెపి మనిషిలా పనిచేసి ఎన్నో రాజకీయాలు చేశారు.ఇప్పుడు బిజెపి ప్రచారం చేయడం కోసం మరోసారి తెలంగాణకు వచ్చి రాజకీయాలు మాట్లాడుతున్నారు. బి.ఆర్ఎస్ కాంగ్రెస్‌పార్టీలను విమర్శిస్తున్నారు. గవర్నర్ పదవికి మాయని మచ్చ తమిళిసై. ఎంత తిరిగినా బిజెపికి ఓట్లుపడవు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## బీమా పథకాలు అందుబాటులో ఉంచాలి

బీమా నియంత్రణ సంస్థ ఐఆర్‌డిఎఐ ప్రజల ఆరోగ్యం ముఖ్యంగా వయోధికులను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించి రక్షణను పెంపొందించడానికి ఆరోగ్య బీమా పాలసీలను తీసుకునే వ్యక్తులకు 65 యేళ్ల వయస్సు పరిమితిని తొలగించినది. ఇది అత్యంత హర్షించదగ్గ విషయం. ప్రజలు సమగ్రఆరోగ్యవైద్య సదుపాయాలు పొందుటకు విశేషంగా తోడ్పడుతుంది.ప్రీమియం చెల్లింపుల విషయంలో కూడా ఈ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలి. అనారోగ్యంగా ఉన్నవారికి బీమా పథకాలు బాగా ఉపయోగపడతాయి.అంతేకాక కార్పొరేట్‌హాస్పిటల్లో చికిత్సలకు కూడా నియంత్రణ పెట్టాలి. ఒక రోగచికిత్సకు ఒకే విధమైన ఫీజును అన్ని హాస్పిటల్‌లో ఉండేటట్టు చూడాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

## ఇవిఎంల తనిఖీ అవసరం

ఓటు వేయడం పౌరుల కనీసకర్తవ్యం అంటూ ప్రకటనల జోరుతో ఎన్నికల కమిషన్ ఊదరగొట్టడం చెప్పుకోవడానికి బాగానే ఉంది.అయితే ఎన్నికలలో అరకొర ఏర్పాట్లు వలన ప్రజలు ఓటు వేసేందుకు ఎన్నో దురవస్థలు అనుభవించడం ఎంతో బాధాకరం. ఇందుకు గత సార్వత్రిక ఎన్నికలే నిదర్శనం. ఇవిఎంలలో కొన్ని పని చేయకపోవడం, ఒక గుర్తుకు ఓటు వేస్తే రశీదుయంత్రంలో మరొక గుర్తు ప్రత్యక్షం కావడం, 40 శాతంపైగా ఇవిఎంలలో సాంకేతిక లోపాల కారణంగా పోలింగ్ ఆలస్యమై రాత్రి 8గంటల వరకు సాగడంతోపాటు ఓట్లు గల్లంతు బాగోతాలు కోకొల్లలు. అలాగే కొందరు చూపుడు వేలి మీద సిరా చుక్కను ఎంత సులువుగా తుడిచివేసి మరో ఓటును చేయవచ్చో,వీడియోలు తీసి ఫేస్‌బుక్, యూట్యూబ్, టెలిగ్రామ్ వేదికలుగా సామాజిక మాధ్యమాలలోచేశారు.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## జీవితం సినిమా కాదు

వై.యస్.రాజశేఖర్‌రెడ్డిని చిరంజీవి,జగన్‌మోహన్ రెడ్డిని పవన్ కళ్యాణ్ ఓడించలేక చతికిలబడ్డారు. రీల్ లైఫ్‌లో వీరిద్దరు పది మంది మెలికలు తిరిగిన రౌడీలను కొట్టిపడేసినవారు. రియల్ లైఫ్‌లో మాత్రం ఒకే ఒక్కరితో పోరాడి గెలవలేకపోయారు. నిజ జీవితంలో అనుకున్నవి అనుకున్నట్టు ఎప్పుడూ జరగవు. సినిమాల్లోలా ఏదీ అంత సులభంగా లభించదు. సినిమా అనేది ఒక మాయా ప్రపంచం.ఆ ప్రపంచంలో జరిగేవన్ని మాయలు, మోసాలు, అవాస్తవాలు అసహజాలు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## బస్ షెల్టర్‌లు ఏర్పాటు చేయాలి

హైదరాబాద్ తూర్పు వైపు నెలకొన్న ఉప్పల్ ప్రాంతం వరంగల్, జనగామ,భువనగిరి జిల్లాప్రజలు,ఘట్కేసర్ చుట్టుపక్కల పట్టణ,గ్రామీణ ప్రజలు హైదరాబాద్ నగరానికి చేరుకోవాలంటే ఏకైక మార్గం ఉప్పల్ డిపో మాత్రమే. కనుక విపరీత రద్దీతోపాటు ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతుంది.కానీ అదిఏమి శాపమో కానీ ఉప్పల్ ఫ్లైఓవర్ నిర్మాణం నత్తనడకగా కొనసాగుతుంది. కేవలం హైదరాబాద్ నగరం నుంచి ఉప్పల్ చేరుకునేందుకు పాత బస్ స్టేషన్ ఉంది. నగరానికి వెళ్లే దారిలో ఉప్పల్ బస్‌స్టాప్ వద్ద బస్ షెల్టర్ లేదు.అక్కడే యూటర్న్, ఒక మల్టీ ప్లెక్స్ పెట్రోల్ బంక్ ఉన్నాయి.వృద్ధులు,రోగులు, స్త్రీలు బస్సుల కొరకు ఎదురుచూస్తూ ఉన్నారు.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆకలి లేని ప్రపంచం సాధ్యమేనా?

**ఆహార వ్యవస్థ దుర్భలత్వం,గ్రామీణ అట్టడుగు పేలవమైన పాలన, అసమానతలను తీవ్రతరం చేస్తాయి. ఇది భారీ జనాభా స్థానభ్రంశంకు దారి తీస్తుంది. దీనికి పరి ష్కారంగా సంక్షోభ సంసిద్ధత, క్లిష్టమైన ప్రాణాలను రక్షించే సహాయం, ఆహార సంక్షోభాలకు వ్యతిరేకంగా గ్లోబల్ నెట్‌వర్క్, శాంతి, నివారణ అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసే విధానాలు అవసరం. ఆహార వ్యవస్థలను మార్చడానికి గ్రామీణాభివృద్ధిని పెంచడానికి దీర్ఘకాలిక జాతీయ అంతర్జాతీయ పెట్టుబడులు ఆవశ్యకం.కరవు నివారణకు ఏకైకమార్గం అతి తక్కువ సమయంలో సరిపడా ఆహార పదార్థాలను సత్వరం సరఫరాచేయాలి. మానవత్వం మెరుగ్గాచేయలగలదు. చేయాలి కూడా.నిబద్ధతతో సమిష్టిచర్యతో కలిసిచేయగలం.ఆకలితో ఒక్కఇల్లు కూడా లేనిప్రపంచాన్ని సృష్టించాలి.**

డి.జె.మోహనరావు

ప్రపంచంలో కుల, మత, లింగ, ప్రాంత భేదం లేకుండా అందరికీ సామాన్యమైనది ఆకలి. మూడక్షరాల పదమే కాదు. మూడు పూటలా ప్రతి ఒక్కరూ పొందే అనుభూతి. ఆకలితీరడానికి తీరకపోవడానికి కారణాలు ఏమైనాకావచ్చు. వాటికి ఆకలి, ఆహార అభద్రత, ఆహారసంక్షోభం లాంటి రకాలైన సాంకేతిక పేర్లు కలిగి ఉండొచ్చు. ఆకలితో ఉన్నవారికి ఇవేవీ అవసరం లేదు. ఆకలితో ఆహారాన్ని పొందలేకపోవడం ఆహార హక్కును తీవ్రంగా ఉల్లంగించడమే. ఏప్రిల్ చివరి వారంలో గ్లోబల్ రిపోర్ట్ ఆన్‌ఫుడ్ క్రైసిస్ 2024 నివేదిక 2023లో 59 దేశాలలో 1.3 బిలియన్ల జనాభాను విశ్లేషించింది.దీని తయారీలో యునైటెడ్ నేషన్స్ ఏజెన్సీలు, యూరోపియన్ యూనియన్, యునైడెడ్ సేట్స్ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ మొదలైన 16ఏజెన్సీలు పాల్గొంటాయి. ప్రపంచ వ్యాప్తంగా 2023లో యుద్ధం,వాతావరణ గందరగోళం, జీవన వ్యయం,సంక్షోభం వంటి వాటివలన దాదాపు 300మిలియన్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. కారణంగా ప్రపంచంలో చాలా మంది పిల్లలు ఆకలితో చనిపోయే స్థితి వచ్చింది. కరవు అంచున ఉన్న ప్రజల సంఖ్య 7,00,000కి పెరిగింది. ఇది 2022 సంఖ్య కంటే దాదాపు రెట్టింపు. అధికస్థాయి ఆహార అభద్రతను ఎదుర్కొంటున్న జనాభా వాటా2022కంటే స్వల్పంగా తక్కువ ఉంది. అయితే కోవిడ్ -19కి ముందు కంటే ఇంకా ఎక్కువే. 2022 కంటే ప్రభావితమైన వారిసంఖ్య 24 మిలియన్లకు పెరిగింది. ఇది వరుసగా ఐదవ సంవత్సరం పెరుగుదలను సూచించింది.2023లో 281.6 మిలియన్ల ప్రజలు లేదా విశ్లేషించబడిన 59ఆహార సంక్షోభ దేశాల జనాభాలో 21.5 శాతం మంది అధికస్థాయిలో తీవ్రమైన ఆహార అభద్రతను ఎదుర్కొన్నారు. మొత్తం 59దేశాలలో 18 దేశాలలో ఉన్న 71.9 మిలియన్ ప్రజలు వాతావరణ తీవ్రతల వలన 21 దేశాలలో ఉన్న 75.2 మిలియన్ ప్రజలు ఆర్థిక షాకుల వలన 20 దేశాలలో ఉన్న 134.5 మిలియన్ ప్రజలు సంక్షోభం లేదా అభద్రత వలన అధిక తీవ్ర ఆహార భద్రతను ఎదుర్కొంటున్నారు. డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, నైజీరియా, సూడాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇథియోపియా, యెమెన్, సిరియన్ అరబ్ రిపబ్లిక్, బంగ్లాదేశ్ పాకిస్తాన్, మయ్మార్లు 2023లో ప్రపంచలోనే అతి పెద్ద ఆహార సంక్షోభం ఉన్న దేశాలుగా నిలిచాయి. సూడాన్ ప్రపంచంలోనే అత్యంత ఘోరమైన ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొం



టోంది. దాదాపు మూడో వంతు జనాభాకు అత్యవసర ఆహారం సహాయం అవసరం.2023 చివరి నాటికి గాజా స్ట్రిప్ జనాభాలో దాదాపు 80శాతం మంది అంతర్గతంగా స్థాన భ్రంశం చెందారు. సుడాన్, గాజా రెండింటిలో సంఘర్షణ పరిస్థితుల కారణంగా 59 దేశాలలో బలవంతంగా స్థానభ్రంశం చెందిన వారి సంఖ్య 90మిలియన్లకు చేరుకుంది. ఇది నేరుగా 135 మిలియన్ల మంది ప్రజలను ప్రభావితం చేసింది. 2023లో గాజా స్ట్రిప్ అత్యంత తీవ్రమైన ఆహార సంక్షోభం ఉన్న ప్రాంతంగా మారింది. ఇజ్రాయెల్ బాంబు దాడులవలన ప్రజలు కడుపు నింపుకోవడానికి అవసరమైన ఆహారాన్ని కొనుగోలు చేయడానికి వారి ప్రాథమిక ఆస్తులను అమ్ముకుంటున్నారు. కొందరు ఆకలితో చనిపోయారు. సూడాన్ ప్రపంచంలోనే అతి పెద్ద అంతర్గత స్థానభ్రంశం సంక్షోభంగా మారింది. సూడాన్‌లో ఏడాది పొడవునా అంతర్యుద్ధం భారీ అంతర్గత స్థానభ్రంశం ఆహార అభద్రతకు దారి తీసింది. జులై 2024 నాటికి గాజాలో 1.1 మిలియన్ల మంది దక్షిణ సూడాన్‌లో 79,000 మంది కరవు ఎదుర్కొంటున్నారని అంచనా వేయబడింది.32 దేశాలలో ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 36 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. 2023లో ముఖ్యంగా స్థానభ్రంశం చెందిన జనాభాలో తీవ్ర పోషకాహార లోపం మరింత తీవ్రమైంది. తీవ్రమైన ఆహార అభద్రతకు సంఘర్షణ, అభద్రత, ఆర్థిక షాక్ అనే మూడు ప్రాథమిక కారణాలను నివేదిక గుర్తించింది. సంఘర్షణ, అభద్రత 20ల దేశాలోల,135 మిలియన్ల ప్రజలను, ఆర్థిక షాక్‌లు 21దేశాలలో 75 మిలియన్ల ప్రజలను ప్రభావితం చేశాయి. ఈ కారకాలు ఒకదానికొకటి సంబంధం ఉంటాయి. సుదీర్ఘమైన ఆహారభద్రత, పోషకాహారలోపాన్ని భరించే జనాభా ఆహార సంక్షోభానికి గురవుతుంది. ఆహార వ్యవస్థ దుర్భలత్వం,గ్రామీణ అట్టడుగు పేలవమైన పాలన, అసమానతలను తీవ్రతరం చేస్తాయి. ఇది భారీ జనాభా స్థానభ్రంశంకు దారి తీస్తుంది. దీనికి పరిష్కారంగా సంక్షోభ సంసిద్ధత, క్లిష్టమైన ప్రాణాలను రక్షించే సహాయం, ఆహార సంక్షోభాలకు వ్యతిరేకంగా గ్లోబల్ నెట్ వర్క్,శాంతి,నివారణ అభివృద్ధి చర్యలను ఏకీకృతం చేసే విధానాలు అవసరం.ఆహారవ్యవస్థలను మార్చడానికి గ్రామీణాభివృద్ధిని పెంచడానికి దీర్ఘకాలిక జాతీయ అంతర్జా తీయ పెట్టుబడులు ఆవశ్యకం.కరవు నివారణకు ఏకైకమార్గం అతి తక్కువ సమయంలో సరిపడా ఆహారపదార్థా లను సత్వరం సరఫరాచేయాలి.మానవత్వం మెరుగ్గాచేయలగలదు. చేయాలి కూడా.నిబద్ధతతో సమిష్టి చర్యతో కలిసి చేయగలం. ఆకలితో ఒక్కఇల్లు కూడా లేనిప్రపంచాన్ని సృష్టించాలి. ●

# ప్రశ్నార్థకమవుతున్న నోటా బటన్

మేకల రవికుమార్

ప్రత్యక్ష ప్రజాస్వామ్యంలో ఎన్నుకున్న ప్రభుత్వం సక్రమంగా పనిచేయనప్పుడు రీకాల్‌కు అవకాశం లేదు. ప్రభుత్వంపై అసంతృప్తి తెలుపుదాం అనుకునే ఓటర్‌కు దొరికేఏకైక అవకాశం తదుపరి ఎన్నికలే. అయితే ఆ ఎన్నికల్లో దొరికే ప్రత్యామ్నాయ పార్టీలు/ అభ్యర్థులు ఆశాజనకంగా లేనప్పుడు ఓట్ వేయకుండా ఉండటం మినహా ఓటర్‌కు తన అసంతృప్తిని తెలిపే అవకాశం ఉండేది కాదు. ఈ లోటును భర్తీ చేయడానికి అభ్యర్థులపై అసంతృప్తిని తెలిపే నోటా పై వారెవరు కాదు అనే ప్రత్యామ్నాయం తీసుకువచ్చారు. నిజానికి అభ్యర్థులను నిరాకరించే హక్కు. నోటాను ప్రవేశపెట్టిన 14వ దేశం భారతదేశం. భారతదేశంలో నోటాను ప్రవేశపెట్టడానికి ముందే కండక్ట్ ఆఫ్ ఎలెక్షన్ రూల్స్ సెక్షన్ 49(ఒ) ప్రకారం ఇచ్చారు. అయితే పోలింగ్ అధికారిని సంప్రదించి ఈ హక్కును వినియోగించుకోవాల్సి ఉండేది. ఈ క్రమంలో ఓటింగ్‌లో గోప్యత హక్కును కోల్పోయే వారు. ఒక తతంగంతో కూడిన వారు కావడం వల్ల ఈ విధానం పెద్దగా ప్రాచుర్యంలోకి రాలేదు. (ఈ విధానంలో ఓట్ వేయదల్చుకునే విషయాన్ని పోలింగ్ అధికారి వద్ద రికార్డ్ చేయిస్తారు) 2013లో ఈ విధానం రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీం కోర్టు ప్రకటించడంతో ఎలక్షన్ కమిషన్ దీనిని తొలగించింది. 2013లో (పియుసిఎల్)పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్)వర్సెస్ యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కేసులో (పియుసిఎల్) దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పునిస్తూ (ఇఎల్ఎమ్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లో నోటా బటన్‌ను అదనంగా ఏర్పాటు చేయవలసిందిగా ఎలెక్షన్ కమిషన్‌ను ఆదేశించింది. ఈ నోటా అవకాశం కల్పించడం వలన అభ్యర్థులలో ఎవరూ ఓటర్‌కు నచ్చని పక్షంలో వారిని తిరస్కరించే హక్కు వారికి కల్పించినట్లు ఎన్నికలలో తొలిసారి ఈ వివిఎంలలో నోటా బటన్‌ను ఏర్పాటు ఏసి నోటాకు అవకాశం ఇచ్చారు. అనంతరం 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో దేశవ్యాప్తంగా ఈ అవకాశాన్ని కల్పించారు. క్రమంగా ఓటర్లలో ఆసక్తి పెరగడంతో 2017లో గుజరాత్, 2018లో కర్ణాటక రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో జరిగిన ఎన్నికలలో మెజారిటీ మార్జిన్(మొదటి రెండు) స్థానాలలో నిలిచిన అభ్యర్థుల మధ్య గల ఓట్ల తేడా కంటే అధికంగా నోటాకు ఓట్లు పోలయ్యాయి. 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో నోటాకు 1.1%ఓట్లు నమోదు అయ్యాయి. దాదాపు అరవైలక్షల మంది నోటాను వినియోగించుకున్నారు. ఇది దాదాపు 21 పార్టీల పాలైన ఓట్ల కంటే ఎక్కువ.2019లోజరిగిన లోక్‌సభ ఎన్నికల్లో 1.04% నోటా ఓట్లు దాదాపు అరవైఐదు లక్షల ఓట్లు నోటాకు పోల్ అయ్యాయి. బీహార్, అస్సాం వంటి రాష్ట్రాలలో అత్యధికంగా 2.08% నోటా ఓట్లువేశారు. అయితే ఈనోటా ఓట్లు భారత దేశంలో కేవలం పోటీచేస్తున్న అభ్యర్థిపై ఓటర్‌కు గల అసంతృప్తిని తెలియజేసే మార్గంగా మాత్రమే ఉపయోగపడుతున్నాయి. అవి పోటీ చేస్తున్న రాజకీయా పార్టీలకు/ నాయకులకు హెచ్చరిక సంకేతాలును మాత్రమే పంపగలుగుతున్నాయి. కానీ వారిని ఎన్నిక కాకుండా నివారించలేకపోతున్నాయి. ఎలక్షన్ నియమావళి ప్రకారం అందరు అభ్యర్థుల కన్నా నోటాకు లభించిన ఓట్లు ఎక్కువ ఉన్నప్పటికీ ఆ ఎన్నికలను రద్దు చేయరు. ఆ తరువాతి స్థానంలో అత్యధిక ఓట్లు సాధించిన వ్యక్తి గెలిచినట్లు ప్రకటిస్తారు అని పేర్కొంది. ఈ నిబంధన వలన నోటా ప్రశ్నార్థమైంది. ప్రత్యేక ప్రయోజనం లేనందున నేతలు ఎన్నికల్లో విజయం సాధించడం మరింత సులువు అవుతుందనే వాదన ఉంది. అందువలన కొన్ని చట్టపర మార్పుల ద్వారా నోటాను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దడానికి నిపుణులు కొన్ని సూచనలు ఇస్తున్నారు.1.అభ్యర్థులందరి కన్నా అధికంగా నోటాకి ఓట్లు పోలైనప్పుడు (లేదా) మెజారిటీ మార్జిన్ కన్నా అత్యధిక స్థాయిలో నోటా ఓట్లు ఉన్నప్పుడు రీ ఎలక్షన్ నిర్వహించాలి. ఆ అభ్యర్థులను ప్రజలు తిరస్కరించారు. కావున రీఎలక్షన్‌తోపాటు వారు భవిష్యత్‌లో కొంత కాలంపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించాలి.దీనివలన రాజకీయ పార్టీలు నేరచరితులకు,అవినీతి పరులకు, అసమర్థులకు టిక్కెట్లు ఇవ్వకుండా జాగ్రత్తపడుతాయి. నోటా పై ప్రజలలో అవగాహన మరింత పెంచాలి. తద్వారా వారు అందుబాటులో ఉన్న అభ్యర్థులలో ఎవరినో ఒకరిని ఎన్నుకోవాల్సిన నిర్బంధ పరిస్థితికి గురికాకుండా ఉంటారు. నోటా ఓట్లు మెజారిటీ మార్జిన్ కన్నా ఎక్కువ ఉన్నప్పుడు తదుపరి అభ్యర్థుల కోసం ప్రస్తుతం మనం అనుసరిస్తున్న ఫస్ట్ పాస్ట్‌దిపోస్ట్ సిస్టమ్‌కి బదులుగా నిష్పత్తిక ప్రాతినిధ్య ఓట్ ద్వారా ఓట్ల బదాలయింపు ఆధారంగా మెజారిటీ ఓట్లు సాధించిన అభ్యర్థిని ఎంపిక చేయడం మరింత సమంజసంగా ఉంటుంది. చాలా దేశాలలో నోటాశక్తివంతంగా ఉండగా భారత్‌లోమాత్రం కేవలం ప్రజా నిరసన వేదుకగానే ఉంది.అయితే 2018లో మహారాష్ట్ర ఎన్నికల కమిషన్‌నిర్వహించిన అధ్యయనంలో గడిచిన రెండేళ్లలో స్థానిక ఎన్నికల్లో చాలాస్థానాలలో గెలిచిన అభ్యర్థులకంటే నోటాకే ఎక్కువ ఓట్లు పోలయ్యాయని తెలిసింది.పూణే జిల్లాలోని భోర్ గ్రామపంచాయితీలో 85.57%ఓట్లు నోటాకి పోలయ్యాయి. ఈ సంఘటలన వల్ల మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటాకి సంబందించిన చట్టాన్ని పునః సమీక్షించాలని భావించింది. తదుపరి స్థానికఎన్నికల్లో అధికఓట్లు వస్తే రీ ఎలక్షన్‌లో కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే నోటా తర్వాతి స్థానంలో ఉన్న వ్యక్తిని గెలిచినట్టు ప్రకటిస్తారని పేర్కొంది. తిరస్కరణకు గురైన అభ్యర్థులు రీఎలెక్షన్‌లో పోటీ చేయరాదనే నిబంధన విధించలేదు. అదే విధంగా 2018హర్యానా ఎలక్షన్ కమిషన్ కూడా నోటాను ఒకవూహాత్మక అభ్యర్థిగా పరిగణిస్తూ నోటాకు ఎక్కువ ఓట్లు వచ్చిన పక్షంలో రీ ఎలక్షన్ నిర్వహిస్తామని పేర్కొంది.అయితే ఈ మార్పును దేశవ్యాప్తంగా తీసుకురావడంతోపాటు స్థానిక ఎన్నికల్లోనే కాకుండా అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికలలో తీసుకురావల్సిన అవసరం ఉంది. అయితే ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లి అధ్యయనం ప్రకారం 2013, 2016 మధ్యపోలైన ఓట్లలో అధికశాతం ట్రైబుల్‌ప్రాంతాలలోపోలైనవే ఉన్నాయి.షెడ్యూల్డ్ ట్రైబ్స్ కోసం రిజర్వ్ చేసిన స్థానాలలో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది.దీనికి కారణం వేర్పాటువాద భావజాలం.నిమ్న కులాలకు అధికారం కల్పించేలా స్థానాలు రిజర్వ్ చేయడం జీర్ణించుకోలేని కొందరు ఇతరకులాల వారు నోటాను ఆశ్రయించడం జరిగింది. అంతే కాక ఎలక్షన్లు భారతదేశంలో అత్యంత ఖర్చుతో కూడుకున్న అంశమని నోటా కారణంగా రీ ఎలక్షన్ నిర్వహించడం దేశంపై ఆర్థికంగా చాలా భారం మోపుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ రెండు ఉదంతాలు నోటాకు మరో ఉదంతాన్ని చూపుతున్నాయి. ●

# త్రిముఖ పోటీలో జోరుమీదున్న కాంగ్రెస్

కొలను వెంకటేశ్వర రెడ్డి

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఈ నెల 13న పోలింగ్ నిర్వహించి, జూన్ 4న ఫలితాలు వెల్లడించడానికి అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమైంది. ఎన్నికల ప్రచారం ఇప్పటికే ఊపందుకుంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు మండే ఎండలను లెక్కచేయకుండా ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి. కులాలు, మతాలు, వర్గాల ప్రాతిపదికన అన్ని పార్టీలు స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను నిలబెట్టడంలో ఆచీతూచీ వ్యవహరించాయి. ఎవరికి వారుగా గెలుపుపై గంపెడాశతో ప్రజల్లోకి వెళుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిలు నువ్వా- నేనా అన్నట్లుగా పోటీ పడుతున్నాయి. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారంటీల అమలు ప్రభావంతో ప్రజలమద్దతు కూడగట్టుకోవాలని చూస్తుండగా, బిజెపి ప్రధాని మోడీ ప్రభావం, అయోధ్య రామమందిరంపై ఆశ పెట్టుకొని ప్రచారం సాగిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన బిఆర్‌ఎస్ తిరిగి తన ప్రాతినిధ్యాన్ని పదిలపర్చుకోవడం కోసం పాకులాడుతోంది. పార్టీ అధినేత కెసిఆర్, ఆయన తనయుడు కెటిఆర్, అల్లుడు హరీశ్‌రావు ప్రభుత్వ వైఫల్యాలంటూ ప్రచారం సాగిస్తున్నారు. రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల సందడి ప్రారంభమైన తర్వాత ప్రజల్లో కాంగ్రెస్ పట్ల ఆదరణ పెరుగుతోంది. శాసనసభ ఎన్నికల్లో 39.4 శాతం ఓట్లతో 64 స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేపట్టిన కాంగ్రెస్‌పార్టీ గత నాలుగు నెలల్లో తన ప్రభవాన్ని పెంచింది. ప్రజా విశ్వాసం చూరగొంటుంది. పాలకుల పనితీరుతో గ్రామీణ ప్రజల విశ్వాసాన్ని చూరగొంటుంది. రాష్ట్రంలోని అధికశాతం ముస్లిం సామాజిక వర్గం కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తోంది. మహిళల్లో 42 శాతం, పురుషుల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్‌కు సానుకూల ఫలితాలు వీస్తున్నాయి. అత్యధికులైన ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ గూటికి వస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో 42 శాతం మంది, పట్టణాల్లో 37శాతం మంది కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నారు. బిజెపి అయోధ్య రామ మందిరం, ప్రధాని మోడీ ప్రభావంపై ఆశ పెట్టుకుంది. 2018 శాసనసభ ఎన్నికల్లో బిజెపి ఏడు శాతం ఓట్లు మాత్రమే సాధించింది. అనంతర పరిణామాల్లో పార్టీ పుంజుకుంది. 2023 డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో 14 శాతం ఓటర్లను ఆకట్టుకొని 8స్థానాలను కైవసం చేసుకుంది.మరో 19స్థానాల్లో రెండవ స్థానంలో నిలబడింది. దీంతో ఈ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకోవాలనే పట్టుదలతో కార్యరంగంలోకి దూకింది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల పరిధిలో అభ్యర్థుల గెలుపుకోసం జాతీయ నాయకత్వాన్ని రంగంలోకి దింపింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 31 శాతం ఓట్లతో 39



స్థానాలకే పరిమితమైన బిఆర్‌ఎస్ ఒక రకంగా చెప్పాలంటే చతికిలపడిపోయింది. ఒక దశలో అభ్యర్థుల ఎంపిక పార్టీకి సవాల్‌గా మారింది. పలువురు సీనియర్లు పార్టీని వీడటం, జిల్లాల స్థాయిలో నాయకత్వం బలహీనపడటం, గెలిచిన ఎమ్మెల్యేలు కూడా పార్లమెంటు ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధపడకపోవడం, రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి వ్యతిరేక పవనాలు వీచడం లాంటి పరిణామాలు బిఆర్‌ఎస్‌ను ఇబ్బందికి గురి చేసింది. చివరగా అధికారంలో ఉన్నంత కాలం గడప దాటని పార్టీ అధినేత అంతా తానై ప్రచారం సాగిస్తాననే హామీ ఇవ్వడంతో అభ్యర్థులు పోటీకి నిలబడ్డారు.గత ప్రభుత్వంపై వచ్చిన అవినీతి ఆరోపణలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం బిఆర్‌ఎస్‌వైపు ప్రతికూల పవనాలు వీచడానికి ప్రధాన కారణాలయ్యాయి. బిజెపి పక్షాన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్‌షా తెలంగాణ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే సీనియర్ నాయకులు రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పక్షాన ప్రచారంలో పాల్గొన్నారు. బిఆర్‌ఎస్ పక్షాన పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు బస్‌యాత్ర ప్రారంభించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావు, బిఆర్‌ఎస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం సాగిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులతోపాటు ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులో ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే బహిరంగ సభలకు జనం తండోపతండాలుగా కదలి వస్తున్నారు. ఆయన ప్రసంగాలు యువతలో జోష్‌ను నింపుతున్నాయి. విపక్షాలపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టడంలో రేవంత్ దిట్ట అనే పేరు వాడవాడలా వినబడుతోంది.కాంగ్రెస్ పట్ల మహిళలు, ముఖ్యంగా యువకులు పెద్దఎత్తున ఆకర్షితులవుతున్నారు. ముస్లిం సామాజిక వర్గం ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతోంది. ఎన్నికల సమరం ముగిసే నాటికి కాంగ్రెస్ బలం మరింత పుంజుకుంటుందని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న సర్వేలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ తర్వాతి స్థానంలో బిజెపి ఉండబోతుందని పేర్కొంటున్నాయి. బిఆర్‌ఎస్ ఒకటి,రెండు స్థానాలు గెలవడం కూడా కష్టమనే భావన వ్యక్తమవుతోంది. కాంగ్రెస్, బిజెపిలు తమ బలం పెంచుకొనే విధంగా పావులు కదపడం, బిఆర్‌ఎస్ శ్రేణులు చతికిలపడిపోవడం లాంటి పరిణామాలు సుస్పష్టంగా కనిపిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఉచిత బస్ ప్రయాణం, 200ల యూనిట్ల వరకుఉచిత కరెంటు, 500ల రూపాయలకే గ్యాస్‌సిలిండర్ పథకాల అమలుపట్ల గ్రామీణ మహిళలు జేజేలు పలుకుతున్నారు.ఉద్యోగాల భర్తీ, నియామకాల ప్రక్రియ కొనసాగింపుపై యువతలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూల ప్రభావం కనబడుతోంది. రేవంత్‌రెడ్డి పాలన బాగుందని 34శాతం మంది,పరవాలేదని 33శాతం మంది గ్రామీణులు తమ అభిప్రాయంగా తెలియచేస్తున్నారు. చేసిన వాగ్దానాలు నెరవేర్చగలరనే నమ్మకాన్ని 38శాతం మంది వ్యక్తం చేశారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనతో పోల్చుకోలేమని, ఈ ప్రభుత్వం పట్టుదలతో, ప్రజాసమస్యలపట్ల స్పందిస్తుందని గ్రామీణులు విశ్వసిస్తున్నారు. ఈ ప్రభావం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సుస్పష్టంగా కనిపిస్తోంది. ●

## దుకాణాలను టార్గెట్ చేస్తున్న దొంగలు



యడ్లపాడు, మే 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామంలో దొంగల భీభత్సం చేయటం జరిగింది. శనివారం రాత్రి సమయంలో గ్రామంలో సుమారు అయిదు బడ్డీ బంకులలో ఒక ఫ్లాస్టిక్ సామానులు అమ్మే దుకాణంలో చొరబడి చిందరవందరచేయటం జరిగింది. చిన్నపాటి దుకాణాలలో కొద్ది పాటి మాత్రం నష్టం మాత్రమే జరిగిందని ఎక్కడా భారీగా దొరకకపోవటంతో ఫ్లాస్టిక్ సామానుల ఉన్న దుకాణంలోని వాటర్ మోటర్ తీయటం జరిగింది. ఇంతలో అలికిడి కావటంతో పరారయ్యారని, ఇందులో ఇద్దరు మాత్రం సీసీ కెమారాలలో కనపడుతున్నారని, ఇంకా ఉండేఉంటారని స్థానికులు తెలుపుతున్నారు. రాత్రి సమయాలలో గస్తీ ఏర్పాటుచేసి దొంగల అటకట్టించాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు.

## శివనాగ మనోహర్ నాయుడు దేవాలయాలలో ప్రత్యేక పూజలు



యడ్లపాడు, మే 5, ప్రభాతవార్త : మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలోని వేణుగోపాల స్వామి, ఉప్పరపాలెం గ్రామంలోని అంకమ్మతల్లి, బోయపాలెం గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి, రామాలయాలలో వైకాపా అభ్యర్ధి కావటి శివనాగ మనోహర్ నాయుడు పూజలు నిర్వహించారు. అదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వంకాయలపాడు, బోయపాలెం, ఉప్పరపాలెం గ్రామాలలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వైకాపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు టిడిపిలో చేరిక



**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త:** యడ్లపాడు మండలం పుట్టకోట గ్రామానికి చెందిన వైసిపి నాయకులు వెల్లెల పద్మారావు, ములమంటి శ్రీనివాసరావులు ఆదివారం పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లెల రాజేష్‌నాయుడు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. వీరికి రాజేష్ నాయుడు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యం సుబ్బారావు, టిడిపి నాయకులు ఎ రంగారావు, చిలకలూరిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పధకాలతో అన్ని వర్గాలకు సంక్షేమం

**బాపట్ల,మే05,ప్రభాతవార్త:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగేదేశం పార్టీని గెలిపిస్తే సూపర్ సిక్స్ పధకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పధకాలు అందుతాయని బిజేపి,టిడిపిజనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని 4,5,6 వార్డులలో అయన అదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.తొలుత అయా వార్డుల ప్రజలు ఆయనకు హారతులు,పూలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పధకాల ద్వారా మహిళా సాధికారత ద్యేయంగా మహిశక్తి పేరిట తెలుగుదేశం పార్టీ మహిళకు పెద్ద పీట వేస్తుందన్నారు. పట్టణంలో తాగునీరు,మురుగు కాలువల ప్రక్షాళన ,దోమల నివారణ,సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన విషయంలో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సంకీర్ణప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పధకాలను అందించాలనే ద్యేయంతో నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పధకాలను అందించారన్నారు. సూపర్ సిక్స్ పధకాలతో పాటు ఎన్‌డిఎ రూపొందించిన మ్యానిఫెస్టోతో ప్రజలకు మెలు జరుగుతుందన్నారు. అందువలన రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను,ఎంపి అభ్యర్ధిగా తన్నెటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త నామన శివన్నారాయణ,టిడిపి.జనసేన,బిజేపి కార్యకర్తలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన

**బాపట్లరూరల్,మే05,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా తీర్చిదిద్దుతానని జనసేస,బిజేపి,టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పట్టణంలోని కూరగాయలు,చేపల మార్కెట్‌లో అదివారం వేగేశన నరేంద్రవర్మ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టి విజయం సాధించిన వెంటనే సూపర్ సిక్స్ పధకాలను అమలు చేస్తామన్నారు. కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల కష్టాలను,క్రయ విక్రయాలను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ ప్రాంతం అంతా ఇరుకుగా ఉందని ఎన్నికల అనంతరం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కొద్ది సేపు కూరగాయలు విక్రయించి వారి అభిమానాన్ని పొందారు. అదే విధంగా చేపల మార్కెట్‌లో పర్యటించి చేపల రేట్లు ,చేపల రకాల ను అడిగి తెలుసుకుని రానున్న రోజుల్లో మత్స్య కారులకు చేపల విక్రయం కొరకు చేపల మార్కెట్‌ను అదునీకరించి వారి వ్యాపార అభివృద్ధికి పాటుపడతానన్నారు.అదే విధంగా చికెన్ దుకాణంలో,మటన్ దుకాణంలో చికెన్,మటన్‌ను కైమా కొట్టి అందరిని అచ్చర్యానికి గురిచేశారు.అన్ని రంగాల వ్యాపారులు అర్ధికంగా అభివృద్ధి చెందాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను,ఎంపి అభ్యర్ధిగా తన్నెటి కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓట్లువేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,బిజేసి,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా నాట్యమండలి కళాకారుడు జీవరత్నం భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఐ నాయకులు బొంతా జీవరత్నం మరణించిన సంగతి విదితమే. కాగా ఆయన అంత్యక్రియలు ఆదివారం వారి స్వగ్రామంలో జరిగాయి. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ వేలూరు గ్రామం వెళ్లి జీవరత్నం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు వైసిపి నాయకులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, నార్నె హనుమంతురావు, పఠాన్ అక్బర్, సాంబశివరావు, హనుమంతురావు, దేవరకొండ గోపి, కళ్యాణ్, హిదాయత్, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బొంతా కోటేశ్వరరావులు పాల్గొని నివాళులు అర్పించారు.

## టీడీపీ నుంచి వైసీపీలోకి భారీగా చేరిక



**మాచర్ల, మే 5 ప్రభాతవార్త** మాచర్ల పట్టణంలోని రెండు వార్డుకు చెందిన 15 టీడీపీ కుటుంబాలు ఆదివారం ఆ పార్టీని వీడి వైసీపీలో చేరాయి. అలాగే 18, 20 వార్డులకు చెందిన టీడీపీ నేతలు కూడా వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో వైసీపీ గెలుపు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అలాగే మండలంలోని భైరవునిపాడుకు చెందిన 25 కుటుంబాలు వైసీపీ యువజన విభాగంరాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి సమక్షంలో వైసీపీలో చేరారు.

## టీడీపీ నేతపై వైసీపీ నేతలు దాడి



**మాచర్ల, మే 5 ప్రభాతవార్త:** టీడీపీ నేతపై వైసీపీ నేతలు దాడి చేసిన సంఘటన మాచర్ల పట్టణంలో ఆదివారం జరిగింది. పట్టణంలోని 13వ వార్డులో టీడీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నాడని మాజీ కౌన్సిలర్ కుమారుడు మంజుల కేశవపై వైసీపీ నేతలు రాళ్ల దాడి చేశారు. ఈ దాడిలో కేశవ తలకు గాయం కాగా అడ్డుకోబోయిన ఓర్సు వెంకటరమణ అనే ఆమె కాలికి గాయమైంది. వీరిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్యులు చికిత్సనందిస్తున్నారు.

# గుంటూరు వార్త



## పిడుగుపాటుకు ఇరువురికి గాయాలు - 56 మేకలు మృతి



**దుర్గి, మే 5 ప్రభాతవార్త:** పిడుగుపాటుకు ఇరువురు గాయపడగా, 56 మేకలు మృతిచెందిన సంఘటన మండలంలోని కాకిరాలలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రాముడు, కొంగ లక్ష్మీనారాయణ, బూతురు లక్ష్మయ్య అనే ముగ్గురు తమ మేకలను ఆదివారం అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో ఉరుములతో కూడిన వర్షం పడడంతో మేకలను తోలుకొని వారు ముగ్గురు చెట్టు కిందకు వెళ్లారు. అకస్మాత్తుగా పిడుగు పడడంతో చెట్టు కింద ఉన్న లక్ష్మీనారాయణ, లక్ష్మయ్యలకు గాయాలు కాగా 56 మేకలు మృతిచెందాయి. వీటి విలువ రూ. 10 లక్షల వరకు ఉంటుంది. గాయాలపాలైన వారిని మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు రిఫర్ చేశారు.

## పల్నాడు జిల్లాలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

**నరసరావుపేట, మే 5 ప్రభాతవార్త**





పల్నాడు జిల్లాలో సజావుగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ జరిగిందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఆదివారం 5వతేదీ నుండి 6,7 తేదీలలో జరుగుతుందన్నారు. నరసరావుపేటకు సంబంధించి ఎస్ఎస్ఎన్ కళాశాల, పెదకూరపాడుకు సంబంధించి జెడ్పీ పాఠశాల, చిలకలూరిపేటకు సంబంధించి గణపవరం జెడ్పీ పాఠశాల, సత్తెనపల్లికి సంబంధించి సత్తెనపల్లి జెడ్పీ గరల్స్ హైస్కూల్, వినుకొండకు సంబంధించి లయోలా పాఠశాల, గురజాలకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, మాచర్లకు సంబంధించి జెడ్పీ గరల్స్ హైస్కూల్‌లో పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు వినియోగించుకున్నారని తెలిపారు. ప్రతి చోట పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఉద్యోగులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా క్రమబద్ధంగా నిర్వహించేందుకు ముందస్తుగా తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. మూడు రోజుల్లో ఎప్పుడైనా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చున్నారు. ఏ రోజు ఏఏ కేటగిరి వారు ఓటు హక్కు వినియోగించుకోవాలో స్పష్టంగా తెలియజేయడం జరిగిందన్నారు. అదే విధంగా పోస్టల్ బ్యాలెట్‌ల వద్ద మంచినీరుతో పాటు ఇతర అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్రమ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రాథమిక చికిత్సను అందించేందుకు వైద్య సిబ్బందిని సైతం ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు.

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపైనే చంద్రబాబు రెండవ సంతకం





**: ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త:** రాబోయే కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండవ సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుమీదనే పెడతానని చెప్పిన విషయాన్ని మాజీమంత్రి, చిలకలూరిపేట నియోజకవర్గ కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. జనం భూములు, ఆస్తులను కబ్జాకోరుల పాలు చేసే దొంగ చట్టంపై ఒక్క క్షణం కూడా ఉపేక్షించబోమని చంద్రబాబుకూడా ఇప్పటికే స్పష్టమైన హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆదివారం పట్టణంలోని వాసవీ గ్రాండ్‌లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రత్తిపాటి,లావు రత్తయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆర్యవైశ్య లం దరిని ఒకచోట చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. వైకాపా ఏలుబడిలో చిలకలూరిపేట, రాష్ట్రంలో కూడా గతంలో ఎన్నడూ లేని కొత్త సంస్కృతి తీసుకువచ్చారని, వాళ్లే కేసులు పెడతారు. వాళ్లే బేరమాడతారు, వాళ్లే వదిలించ మంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దమనుషుల్లా పోలీసులను పంపి, డబ్బులు గుంజి, మళ్లీ తామే విడిపించామని ప్రజలను నమ్మిస్తామన్నారు. అలాంటి మోసగాళ్ల పట్ల ఆర్యవైశ్యులతో పాటు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాటి తెలిపారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా కూడా వైకాపా అంతకంటే ప్రమాదకరమైన దందాకు తెరలేపిందని ఆందోళన వ్యక్తం చేశారు. అసలే మనం ఫోర్జరీల కాలంలో ఉన్నామని, ఏదిపడితే అది ఫోర్జరీ చేస్తున్నారని, నోరులేని వారిది, బలహీనులది, అండలేనటువంటివారివి ఫోర్జరీ చేస్తున్నారని వివరించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుకావాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. 2019లో అబద్దాలు, అసత్యప్రచారంతో విడదల రజిని గెలిచిందని, ఇప్పుడు మాత్రం స్థానికంగా వైకాపాకు ఓటేసే వారని ఎద్దేవా చేశారు. నాడు రజిని తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్ముతారని తాను అనుకోలేదని భావోద్వేగానికి గురైన ప్రత్తిపాటి ఆ విషయంలో తాను పొరపాటుపడటంతో మోసకారి గెలిచిందన్నారు. గెలిచన తరువాతనే ఆమె నిజ స్వరూపం ఏమిటో చిలకలూరిపేట ప్రజలకు అర్థమైందన్నారు. ఆర్యవైశ్యులకు కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పారన్నారు. వీటన్నింటికి మించి శాంతి భద్రతలు ఉంటాయని, ఆర్యవైశ్యుల జోలికి రావాలంటే భయపడే పరిస్థితి ఈ రాష్ట్రంలో రావాలన్నారు. జగన్‌రెడ్డి ఎలాంటి వారో ఒక మాటలో చెపుతానని, రోశయ్య మరణించిన రోజు ఏ ముఖ్యమంత్రి అయినా అటు వంటి పెద్దాయనను గౌరవించకుండా ఉంటారా అని ప్రశ్నించారు. కానీ కనీసం జగన్ నివాళులు అర్పించ టానికి కూడా వెళ్లలేదన్నారు. తనపై రోశయ్య ప్రత్యేక ప్రేమ చూపేవారని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలిపారు. చిలకలూరిపేటలో ఆర్యవైశ్యులే తన బలమని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. ఈ విషయం జిల్లాతోపాటురాష్ట్ర ప్రజలకు తెలుసునని ప్రత్తిపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ జయరా మిరెడ్డి, నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలు దాసరి ఉషారాణి, టిడిపి రాష్ట్ర నాయకుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## సమశ్యాత్మక గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో సిసి కెమారాల ఏర్పాటు

**యడ్లపాడు, మే 5, ప్రభాతవార్త :** జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందుస్తు చర్యలలో భాగంగా అయా గ్రామాలలోని పోలింగ్ బూత్‌లలో సీసీ కెమారాల ఏర్పాటుచేస్తున్నట్లు ఎస్సై శామ్యూల్ రాజీవ్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం, కారుచోల, గుత్తావారిపాలెం, ఉన్నవ, తిమ్మాపురం గ్రామాలలో ఏర్పాటు చేయటం జరిగిందని, త్వరలో మరో కొన్ని గ్రామాలలో ఏర్పాటుచేస్తామన్నారు. పోలింగ్ బూత్‌లలో మరియు కేంద్రానికి సమీపంలో ఉన్న ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు.

## బాపట్లను అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

**బాపట్ల,మే05,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎకో హోస్‌లో అదివారం బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్ధులతో ముఖాముఖి కార్యక్రమాన్ని పౌర సమాఖ్య అద్వరనయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసిపి అభ్యర్ధి కోనా రఘుపతి,టిడిపి,జనసే,బిజేపి ఉమ్మడి కూటమి అభ్యర్ధి వేగేశన నరేంద్రవర్మ, సమాజ వాదిపార్టీ అభ్యర్ధి గొర్ల శ్రీనివాసరావు, బిఎస్‌పి పార్టీ అభ్యర్ధి గూదె రాజారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పౌర సమాఖ్య అధ్యక్షులు బి.శరత్‌బోస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పౌరసమాఖ్య సభ్యులు పి.విజయ కుమార్,పిసి సాయిబాబు,పి.అశామాదవి, జి.రమాదేవి,జీవి అడిగిన ప్రశ్నలకు అభ్యర్ధులు సమాదానాలు తెలిపారు.అభ్యర్ధులు అందరూ బాపట్లలో పెరగనున్న జనాబాకి తగినట్లుగా పరిశ్రమలు,ఉపాది అవకాశాలు పెరగడానికి ,విద్యారంగంలో నైపుణ్యాభివృద్ధికి,నల్లమడవాగు అభివృద్ధికి,బాపట్లను సాంస్కృతిక,క్రీడా రంగాలలో అభివృద్ధి చేయడానికి,వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువులు,పురుగుమందుల విచక్షణారహిత వాడకాన్ని అరికట్టడానికి బాపట్లను పర్యావరణ రహితంగా అభివృద్ధి చేయడానికి, ప్రభుత్వ ఉద్యోగుల్లో జవాబుదారి తనం పెంచడానికి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉంటామని సమాదానాన్ని తెలిపారు.


**Format C-1**

(Declaration about Criminal Cases)

(As per the judgment dt.25th September, 2018 of the Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest Foundation &OrsVs. Union of India &Anr.)

Name and address of Candidate:
**GONUGUNTLA VENKATA SIVA SITA RAMAANZANNEYLLU**
**S/o late Satyanarayana. R/o Door No.29-377, Kothapet, Vinukonda (P&M), Palnadu Dist., Andhra Pradesh Pin.522 647**

Name of Political Party: **Telugu Desam Party**
(Independent candidates should write "Independent 'here)
Name of Election: **Member of Legislative Assembly**
Name of Constituency: **99 - Vinukonda AC**

**I, GonuguntlaVenkata Siva Sita Rama Anzanneyllu** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | NAME OF THE COURT | CASE NO. AND DATED | STATUS OF CASE(S) | |
|---|---|---|---|---|
| 1. | JCJC Vinukonda | F.I.R No. 33/2024 04-04-2024 Ipuru P.S | Investigation | U/s.188 and 504 of IPCDisobedience to Order duly promulgated by Public Servant and Intentional Insult with intent to provoke breach of the Peace. |
| 2. | JCJC Vinukonda | F.I.R No. 163/2023 Dt.25-07-2023 Vinukonda P.S | Investigation | U/s.143,447,379,506 r/w 34 IPCUnlawful Assembly, Criminal Trespass, Theft, Criminal Intimidation r/w Common intention. |
| 3. | JCJC Vinukonda | F.I.R No. 130/2023 Dt.17-05-2023 Vinukonda P.S | Investigation | U/s.143,341,188 r/w 34 IPCUnlawful Assembly, Wrongful Restraint and Disobedience to Order duly promulgated by Public Servant r/w Common intention. |
| 4. | JCJC Vinukonda | F.I.R No. 86/2023 Dt.09-09-2023, as CC NO 641/2022. Vinukonda P.S | Summons | U/s.143, 341 r/w 34 of IPC Unlawful Assembly, Wrongful Restraint r/w Common intention. |
| 5. | JCJC Vinukonda | F.I.R No. 39/2023 Dt.17-05-2023, as cc no :196/2023. Savalyapuram P.S | Summons | U/s.143,188,341 r/w 34 IPCUnlawful Assembly, Disobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint r/w Common intention. |
| 6. | JCJC Guntur | F.I.R No. 407/2023 Dt.07-10-2023 Arundelpet P.S | Investigation | U/s.188,341,143,147 r/w 149 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint, Unlawful Assembly, Rioting r/w Common Object. |
| 7. | JCJC Vinukonda | F.I.R No. 279/2021 Dt.27-07-2021, as CC NO : 362/2021Vinukonda P.S | Summons | U/s.188,143,341r/w 34 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly, and Wrongful Restraint r/w Common intention. |
| 8. | JCJC Vinukonda | F.I.R No. 68/2021 Dt.10-02-2021 Vinukonda P.S | Investigation | U/s.188,143 and 341r/w 149IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly and Wrongful Restraint r/w Common Object. |
| 9. | JCJC Vinukonda | F.I.R No. 169/2021 Dt.12-12-2021 Ipur P.S | Investigation | U/s.341,353 r/w 34 IPCWrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty r/w Common intention. |
| 10. | JCJC Vinukonda | F.I.R No. 147/2021 Dt.22-11-2021, as CC No : 462/2022. Savalyapuram P.S | Summons | U/s.188,143,341IPCDisobedience to Order duly promulgated by Public Servant, Unlawful Assembly and Wrongful Restraint. |
| 11. | JCJC Guntur | F.I.R No.193/2021 Dt.24-05-2021 Kothapet P.S | Investigation | U/s. 269,188 IPC and Sec 51(B) DM Act 2005 Negligent act likely to spread Infection of deceased dangerous to Life, Disobedience to Order duly promulgated by Public Servant and Refuses to comply with any direction of Government. |
| 12. | JCJC Mangalagiri | F.I.R No. 924/2021 Dt.17-09-2021 Tadepalli P.S | Investigation | U/s 143,341,188,269,270 r/w 149 IPCUnlawful Assembly, Wrongful Restraint, Disobedience to Order duly promulgated by Public Servant, Negligent act likely to spread Infection of deceased dangerous to Life, Malignant act likely to spread infection of decease dangerous to life r/w Common Object. |
| 13. | JCJC Vinukonda | F.I.R No. 218/2020 Dt.12-09-2020, as CC No: 401/2021 Vinukonda P.S | Summons | U/s.188,269 IPC & Sec3 of EDA ActDisobedience to Order duly promulgated by Public Servant and Negligent act likely to spread Infection of deceased dangerous to Life and Commits act of violence against Health Care service Personnel. |
| 14. | JCJC Vinukonda | F.I.R No. 38/2020 Dt.14-03-2020,as CC No:275/2022. Savalyapuram P.S | Summons | U/s.188,341,290 IPCDisobedience to Order duly promulgated by Public Servant, Wrongful Restraint and Public Nuisance in cases not otherwise provided for. |
| 15. | JCJC Sattenapalli | F.I.R No. 32/2020 Dt.27-02-2020 Sattenapalli Town P.S | Investigation | U/s.143,341,188 r/w 149 IPCUnlawful Assembly, Wrongful Restraint, Disobedience to Order duly promulgated by Public Servant r/w Common Object. |
| 16. | JCJC Guntur | F.I.R No. 309/2020 Dt.01-07-2020 Kothapet, P.S | Investigation | U/s.143,283,341,353,188,269 r/w 34 IPC and Sec 51 DM Act of 2005 and Sec 3 of ED Act 1897Unlawful Assembly, Danger or Obstruction in Public Way or Line of Navigation, Wrongful Restraint, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty, Disobedience to Order duly promulgated by Public Servant, Negligent act likely to spread Infection of deceased dangerous to Life r/w Common intention and for Obstruction etc., and Commits act of violence against Health Care service Personnel. |
| 17. | JCJC Mangalagiri | F.I.R No. 463/2019 Dt.16-08-2019 Tadepalli, P.S | Investigation | U/s.143,342,186, 188,353,341 r/w 149 IPC & Sec 32 of IPC Unlawful Assembly, Wrongful Confinement, Obstructing Public Servant in discharge of Public Functions, Disobedience to Order duly promulgated by Public Servant, Assault or Criminal force to deter Public Servant from discharge of his duty Wrongful Restraint r/w Common Object and Words referring to acts include illegal omissions. |
| 18. | JCJC Vinukonda | F.I.R No. 62/2009 Dt.26-02-2009 Vinukonda P.S | Investigation | U/s.151 Cr. P.C., Arrest to prevent the commission of Cognizable Offences. |

**(B)** Details about case of Conviction for Criminal Offences : **NIL**

| Sl. No. | Name of the Court & date(s) of order(s) | Description of offences(s) & punishment imposed | Maximum Punishment Imposed. |
|---|---|---|---|
| Not Applicable | | | |

In the case of election to council of state or election to legislative council by MLA's, mention the election concerned in place of name of constituency.

Sd/-*GonuguntlaVenkata Siva Sita RamaAnzanneyllu*

6 -5pg8Cheli f.qxd:6 -5pg8Cheli f.qxd 01/01/01 9:01 AM Page 1





ఆదివారం సిర్పూర్ కాగజ్‌నగర్ బహిరంగ సభలో మాట్లాడుతున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



ఆదివారం కాగజ్‌నగర్ బహిరంగ సభకు హాజరైన అశేష జనసందోహం

# రేవంత్ చేసేది ఫేక్ ప్రచారం

- ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీలకు ఇస్తాం
- కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఎటిఎంగా మారింది
- 10 సీట్లలో బిజెపి జెండా ఖాయం
- కాగజ్‌నగర్ బహిరంగ సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే5:** రాష్ట్రంలో వరుస పర్యటనలతో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ప్రచారాలను హోరెత్తిస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం నాడు ఆదిలాబాద్‌లోని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బిజెపి జనసభకు హాజరైన ఆయన... బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలపై తీవ్రంగా ధ్వజమెత్తారు. కేంద్రంలో కమలం పార్టీ వస్తే రిజర్వే షన్లు రద్దు చేస్తుందని ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని మండిపడ్డారు. ఆ ఫేక్ వీడియోను సిఎం రేవంత్‌రెడ్డి కూడా సర్క్యులేట్ చేశారని విమర్శించారు. తన మాటలను వక్రీకరించి ఫేక్ వీడియో సృష్టించారని అమిత్‌షా ఆక్షేపించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీల రిజర్వేషన్లను బిజెపి కాపాడుతుందని సభా వేదికగా మరొక్కసారి పునరుద్ఘాటించారు. గతంలో బిఆర్ఎస్ అవినీతి చేసేదని, ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిర్పూర్ కాగజ్‌నగర్ సభకు హాజరైన కేంద్ర మంత్రి,ఆదిలాబాద్ లోక్‌సభ అభ్యర్థి గోడెం నగేశ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహిం చారు. ఈ క్రమంలోనే హస్తం పార్టీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. బిజెపి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, తనపై ఓ ఫేక్ వీడియోను కాంగ్రెస్ వైరల్ చేసిందని షా మండిపడ్డారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల్లో రెండు విడతల పోలింగ్ ముగిసిందని, లోక్‌సభ ఎన్నికల తొలి రెండు విడుతల్లో బిజెపి సెంచరీ కొడుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఈసారి బిజెపి 10 లోక్‌సభ సీట్లలో విజయం సాధిస్తోందని,కేంద్రంలో మరోసారి మోడీ సర్కార్ వస్తోందని తెలిపారు.తెలంగాణలో కొన్నాళ్లుగా బిజెపి ఓట్ల శాతం పెరుగుతోందని ఆయన తెలిపారు. దేశంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓవైపు మోడీ... మరోవైపు రాహుల్‌బాబా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. పండుగలను కూడా సైనికుల మధ్య జరుపుకునే మోడీ ఓవైపు... సెలవుల కోసం బ్యాంకాంక్ టూర్లు వేసే రాహుల్ బాబా ఓవైపు ఉన్నారని అమిత్‌షా ఎద్దేవా చేశారు.తాను ఎక్కడికి వెళ్లినా... మోడీ.. మోడీ అనే నినాదాలే వినిపిస్తున్నాయన్నారు. 70 ఏళ్లుగా అయోధ్య రామమందిరం నిర్మాణం జరగకుంగా కాంగ్రెస్ అడ్డుకుందని ఆరోపించారు. రెండోసారి ప్రధానిగా నరేంద్రమోడీ వచ్చాకే రామమందిర ప్రతిష్ట జరిగిందని స్పష్టం చేశారు. మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ... ఇద్దిరినీ రామమందిర ప్రతిష్టకు ఆహ్వానించామని అమిత్‌షా గుర్తు చేశారు. తమ ఓటు బ్యాంకు పోతుందని ఖర్గే,రాహుల్‌గాంధీ అయోధ్యకు రాలేదని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం... కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం నిధులను కాంగ్రెస్ పార్టీకి మళ్లిస్తుందని మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని విస్మరించిందని గుర్తు చేశారు. అయితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మంచిర్యాల-ఉట్నూర్ రైల్వే లైన్ నిర్మిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు అమిత్‌షా హామా ఇచ్చారు. బీసీ,ఎస్టీ,ఎస్సీ రిజర్వేషన్లు తొలగించి... వాటిని ముస్లింలకు కట్టబెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనంటూ ఆయన విమర్శించారు. బిజెపి అధికారంలోకి ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసి ఎస్సీ,ఎస్టీ,ఆదివాసీలు ఇస్తామన్నారు.తెలంగాణ విమోచన దినం జరుపుకోవాలంటే బిజెపి అధికారంలోకి రావాలని కోరారు. ప్రధాని మోడీపై ఎలాంటి అవినీతి మరకలు లేవని అమిత్‌షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదల కోసం పనిచేసే మోడీ కావాలో... రాహుల్ బాబా కావాలో తేల్చుకోవాలంటూ ప్రజలకు అమిత్‌షా సూచించారు. ఓవైసీ ఓటు బ్యాంకు, రాహుల్ ఓటు బ్యాంక్ ఒకటేనన్నారు. మోడీ పాలనలో ఉగ్రదాడులు లేవన్నారు. కశ్మీర్‌లో తిరంగా జెండా ఎగిరినా... సర్జికల్ స్ట్రైక్ చేసి ఉగ్రవాదులను అంతం చేసిన... ఆ ఘనత మాత్రం ప్రధాని మోడీదేనని అమిత్‌షా వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ప్రచారం చేస్తుందని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.

# మీ పిల్లల భవిష్యత్తుకోసమే ఆరాటం

## అయోధ్య ర్యాలీలో ప్రధాని మోడీ



ఆదివారం అయోధ్యలో బాలరాముని విగ్రహానికి నమస్కరిస్తున్న ప్రధాని మోడీ

**అయోధ్య, మే 5:** కాంగ్రెస్ తోపాటు సమాజ్‌వాదీ రెండుపార్టీల్లో కుటుంబరాజకీయాలపై ప్రధాని నరేంద్రమోడీ మరోసారి ధ్వజమెత్తారు. వారి కుటుంబప్రయోజనాలకోసమే విపక్ష పార్టీలుపనిచేస్తుంటే తాము మాత్రం వచ్చే తరాలభవిష్యత్తుకోసం కృషిచేస్తున్నామని చెప్పారు. సమాజ్‌వాది వ్యవస్థాపకుడు ములాయంసింగ్‌సొంతజిల్లాలోనిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీఎ స్పీ కాంగ్రెస్‌కుటుంబరాజకీయాలపై మండిపడ్డారు. తనతోపాటుయూపి సీఎం యోగి ఆదిత్యనాథ్‌నుప్రస్తావిస్తూ పైవ్యాఖ్యలుచేసారు. మాకు పిల్లలు లేరు. మీ పిల్లలభవిష్యత్తుకోసమే పనిచేస్తున్నాం. ఎందుకంటేమోడీ ఉన్నా లేకునా దేశం ఉంటుంది. అందుకే వచ్చే వెయ్యేళ్లు భారత్‌శక్తివంతంగా ఉండాలని పునాదులు వేస్తున్నాం అన్నారు.

అయితే ఎస్పీ కాంగ్రెస్‌లు మాత్రం వారు వారి పిల్లల భవిష్యత్తుకోసం ఎన్నికల్లో పోటీచేస్తున్నాయి. ఆ రెండుపార్టీల ఉద్దేశాలు మంచివికావు. వారి కుటుంబాలకుప్రయోజనం చేకూర్చేందుకు ఓటుబ్యాంకు కోసమే పనిచేస్తాయి. వారి బుజ్జగింపు రాజకీయాలను బయటపెట్టినందువల్లే ప్రజాస్వామ్యం రాజ్యాంగం గురించి అవాస్తవాలుప్రచారంచేస్తున్నాయన్నారు. ఆరెండుపార్టీల వారసత్వం కార్లు, బంగ్లాలు రాజకీయాలనుప్రభావితం చేయడమే. కొందరుమెయిన్‌పురి, కన్నౌజ్, ఈటావాప్రాంతాలను తమ రాజ్యాలుగా భావిస్తేమరికొందరు మాత్రంమీరట్ రాయ్‌బరేలిలను తమ ఇలాకాగా భావిస్తారు. కానీ మోడిసృష్టించినవారసత్వం మాత్రం ప్రతి ఒక్కరికోసం 2047లో మీకుమారుడు, కూతురు కూడాప్రధాని లేదా ముఖ్యమంత్రి కావచ్చు. రాజకుటుంబాల వారసులుమాత్రమే ఈ పదవులను చేపడతారనే దుష్ట సాంప్రదాయాన్ని ఈ చాయ్‌వాలా తుంగలో తొక్కాడు అనిఆ రెండుపార్టీలపై ప్రధానిమోడీ విరుచుకుపడ్డారు.

అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్టాపన తర్వాత మళ్లీ ఇప్పుడే ప్రధాని అయోధ్యకు వచ్చారు. బాలక్‌రామ్‌ను మోడీ దర్శించుకోవడం ఇదే తొలిసారి. స్థానికంగా నిర్వహించిన భారీరోడ్‌షోలో పాల్గొన్నారు. సుగ్రీవ కోటనుంచి లతాచౌక్‌వరకూ రెండు కిలోమీటర్లమేరప్రధానిరోడ్‌షో కొనసాగింది. మోడీపర్యటననేపథ్యంలో నగరమంతా ప్రధానియూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కటౌట్‌లతో నిండిపోయింది. ప్రధాని రాకసందర్భంగా అయోధ్య రామమందిరంచుట్టూభద్రతను కట్టుదిట్టంచేసారు. బాలక్‌రామ్‌కు సాష్టాంగప్రణామంచేసినమోడీ అనంతరం పూజా కార్యక్రమాల్లోపాల్గొని పండితుల ఆశీర్వాదం పొందారు.

# పేద కుటుంబాలకు యేటా లక్ష సాయం



ఆదివారం నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్

- రిజర్వేషన్‌లో 50 శాతం నిబంధన తొలగిస్తాం
- నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణలో రూ. 8,500 సాయం
- నిర్మల్ జనజాతర సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్

**హైదరాబాద్,మే5,ప్రభాతవార్త:** తెలంగాణలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల తరహానే కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే పేదల కుటుంబానికి ఏటా లక్షరూపాయలు ఆర్థికచేయూత ఇస్తామని నేరుగాబ్యాంకులోనే ఆర్థిక సహాయంజమవుతుందని అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామి ఇచ్చారు. ఆదివారం నిర్మల్‌లో కాంగ్రెస్ జనజాతర సభలో ప్రసంగించారు. ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామంటున్నారని అలా జరిగితే దళిత,గిరిజన,వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లకు కూడా ముప్పవాటిల్లుతుందని ఇంకా అసమానతలు తగ్గిపోని ఈ వ్యవస్థలో రిజర్వేషన్‌లు రద్దు అవుతాయని ఆయన హెచ్చరిం చారు. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ 50శాతం కంటే ఎక్కువ జనాభా ప్రాతిపదికన ఇస్తామని దీనికి కులగణన కూడా దేశవ్యాప్తంగాచేస్తామని తెలిపారు. ప్రైవేటికరణఅంటనే రిజర్వేషన్ తొలగింపు రాజ్యాంగం రద్దు చేయడం మాత్రమే అని ఆయన అన్నారు. బిజెపి కేవంల ధనికుల కోసం మాత్రమే పనిచేస్తుందని, 22 మంది బడాబాబులకు 16లక్షల కోట్లు రుణమాఫి చేశారని, ఆ డబ్బులతో దేశంలోని పేదలకు ఒక్కొరికి 25వేల రూపాయలు ఇవ్వొచ్చని ఆయన వివరించారు. మేం రైతులకు రుణమాఫీచేస్తే ఉపాధిహామి పనులు గ్రామీణులకుకల్పిస్తే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారని ఆరోపిం చారని మరి సంపన్నులు దోచిన సొమ్ముమాట ఏంటని అని రాహుల్ ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నదని ప్రతి మహిళకు నెలకు 2500రూపాయలు ఇస్తున్నారని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇదే పద్దతి దేశంలో కుటుంబానికి లక్ష రూపాయలు ఇస్తామని తెలంగాణలో ఒక్కొ కుటుంబానికి లక్షా 30వేలరూపాయలు లబ్దికలుగుతుందని లెక్కలుకట్టి రాహుల్ వివరించారు.

# '12 ఎంపి సీట్లు గెలిస్తే మళ్లీ రాజకీయాలను శాసించనున్న కెసిఆర్'

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 5 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో 12 ఎంపి స్థానాలల్లో గెలిపిస్తే తిరిగి కెసిఆర్ రాజకీయాలను శాసించే అవకాశం ఉంటుందని కెటిఆర్ తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రామ్‌నగర్ క్రాస్‌రోడ్స్‌లో కెటిఆర్ భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కెటిఆర్ ఎంట ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠాజైసింహా, వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు. సరిగ్గా నాలుగు నెలల తర్వాత ఇక్కడికి వచ్చాను. కెసిఆర్‌పై అభిమానంతో 24 అసెంబ్లీ సీట్లకుగాను 16 మంది బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు. ఒక్కటంటే ఒక్క సీటును కూడా కాంగ్రెస్‌కు ఇవ్వలేదు. ఒకే ఒక్క సీటు బిజెపికు ఒక్క సీటులో గెలిపించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను ఆగం చేసి బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. నాలుగున్న నెలలు అయింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఉప్పల్ క్రాస్‌రోడ్స్‌లో బహిరంగ సభలో పాల్గొని ఇక్కడికి వస్తుంటే మెట్రో పిల్లర్లపై సిఎం రేవంత్‌రెడ్డి సిగ్గులేకుండా ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పుకొచ్చాడు. రాష్ట్రంలో పర్యటించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్క్రిప్ట్ చదివాడే తప్ప అందులో నిజమెంతో అబద్ధమెంతో తెలుసుకోలేకపోయాడని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నేడు అమలు కాలేదన్నారు. నెలకు 2500 మహిళలకు రావడం లేదని, పెద్దమనుషులకు రూ.4వేలు రావడం లేదు. తులం బంగారం ఇస్తానన్నాడు, చదువుకుంటున్న ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానని చెప్పాడు అవి కూడా ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కూడా అమలుకు నోచుకోలేదన్నారు. ఐదు సంవత్సరాల కింద బిజెపి అభ్యర్థిగా జి.కిషన్‌రెడ్డిని సికింద్రాబాద్ స్థానం నుంచి గెలిపించారని, హైదరాబబాద్‌కు వరదలు వస్తే ఒక్క రూపాయి కూడా తేలేదని, హైదరాబాద్‌లో మెట్రోరైల్ నిర్మించుకుంటే ఒక్క పైసాసహాయం కేంద్రంనుంచి మంజూరు చేయించలేకపోయాడని విమర్శించారు

# పిప్పిని పిండి చేస్తున్నారు !

ఆరోగ్య పర్యావరణ స్పృహ పెరగడంతో బర్రెపాలు, ఆవుపాల స్థానంలో బాదంపాలు, సోయాపాలు ఇలా రకరకాల ఫ్లేవర్లు అందుబాటులోకి వస్తున్నాయి. తెలిసిందేగా! బాదం, సోయా, ఓట్స్ నుంచి ఆ పాలు తీసిన తర్వాత ఆ పిప్పిని ఏం చేస్తారు? ఇంతవరకూ ఆ పిప్పికి పెద్దగా ప్రయోజనం ఉండేది కాదు. కానీ ఆహార వృథాని అరికట్టే నక్రమంలో ఆ పిప్పినీ అప్‌సైకిల్డ్ ఫ్లోర్ పేరుతో పిండిగా మార్చేస్తున్నారు. కాస్త ముదురు రంగులో ఉండే పిండిని పిజ్జా బేస్‌లు



మొదలుకుని వివిధ రకాల ఉత్పత్తుల్లో మైదాకు బదులు వాడుతున్నారు. ఈ ఏడాది ఇదో ట్రెండ్‌గా కూడా మారింది. మన నువ్వుల నుంచి నూనె తీసిన తర్వాత వచ్చిన తెలక పిండిని వంటల్లో వాడినట్టుగా అన్నమాట. ✶

# పగలు నిద్రపోతున్నారా?

రోజంతా అలసిపోయిన శరీరానికి రాత్రి నిద్ర కొత్త శక్తిని పుంజుకునేలా చేస్తుంది. అయితే కొంత మంది రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోయినప్పటికీ పగటిపూట కూడా ఎక్కువ నిద్రపోతున్నారని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది వారి తప్పు కాదట. ఇడియోపతిక్ హైపర్సోమ్నియా లేదా స్లీప్ అప్నియా అనే డిజార్డర్ వల్ల ఇలా జరుగుతుందట. ఈ పరిస్థితి 15 నుంచి 50 సంవత్సరాల మధ్య ఎప్పుడైనా రావచ్చు. దీనివల్ల శారీరక బలహీనతలతో పాటూ భావోద్వేగాలనూ అదుపు చేసుకోలేరట. ఏ విషయంపైనా దృష్టిసారించలేరట. క్రమంగా మెదడులో నాడీవ్యవస్థ మందగిస్తుందట. దీనివల్ల మాట్లాడటానికీ, కదలడానికీ కూడా బద్ధకంగా తోస్తుంది. ఇలా జరగడాన్ని స్లీప్‌పెరాలసిస్ అని కూడా అంటారు. ఇది కొన్ని నిమిషాలపాటు మాత్రమే ఉంటుంది. దీని కారణంగా నిద్రలేమి ఏర్పడుతుంది. రాత్రి నిద్ర సరిగా పట్టదు. ఒక్కోసారి తలతిరగడం వంటివీ జరుగుతాయి.



సమస్య ఉన్నవాళ్లు రాత్రి సమయంలో ఎక్కువసేపు మేల్కొని ఉంటారు. దీనివల్ల ఆకలి పెరిగి, వేళకానీ వేళల్లో తిని బరువూ పెరుగుతారట. దీని అదుపులో ఉంచాలంటే మాత్రం పగటిపూట నిద్రకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా మూడునెలలు ఇలా చేయగలిగితే సమస్య అదుపులోకి వస్తుంది. ✶

# చెలి

# సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ..



మనీషా

**వ్యవసాయాన్ని వ్యాపారంగా మలుస్తోంది.. మెట్రో నగరాల్లోని రెస్టరంట్లలో ఓ చైనీస్, జపనీస్..లాంటి విదేశీ రుచులు ఎన్నో దొరుకుతుంటాయి. కానీ మా తెగ వంటలెందుకు ఇక్కడ దొరకవు.. అన్న ప్రశ్నే ఆమెను వ్యాపారవేత్తను చేసింది. ఓపెన్‌ఫీల్డ్ పేరుతో అగ్రో బిజినెస్ మొదలుపెట్టి తమ వంటలూ, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెబుతూ ఏడాదికి రూ.50 లక్షలకు పైగా టర్నోవర్‌నూ అందుకుంటోంది 33 ఏళ్ల మనీషా ఓరాన్. ఎలా అంటే..**

ఓవైపు రకరకాల వంటల ఘుమఘుమలు.. మరోవైపు క్యాంప్‌ఫైర్ దగ్గర కాలక్షేపం చేసేవారు కొందరైతే, రాత్రిపూట నక్షత్రాలను చూస్తూ మైమరిచిపోయేవారు ఇంకొందరు.. అలాగని అదేదో పెద్ద రిసార్ట్ కాదు. రాంచీ సరిహద్దులోని ఖాళీ పొలాలు. వీటన్నింటి వెనుక ఉన్నది మనీషా. ఆమెది ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీ. తను డెంటల్ సర్జన్ , గిరిజన అమ్మాయి పై చదువుల కోసం నగరానాకి వెళ్లినప్పుడు, తిందామంటే విదేశీ రుచులెన్నో దొరికాయి కానీ, వారి సంప్రదాయ వంటకాలు మాత్రం మచ్చుకైనా కనిపించలేదట. దాంతో వారి వంటలను అందరికీ పరిచయం చేయాలని 2018లో భర్త కుమార్ అబిషేక్ ఓరాన్ , స్నేహితుడు ప్రతీక్ టొప్పోతో కలిసి ఓపెన్ ఫీల్డ్ పేరుతో బిజినెస్ మొదలుపెట్టింది. అందుకు ఝార్ఖండ్ స్టేట్ ట్రైబల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సబ్సిడీని ఇచ్చింది. ఖుంటి జిల్లాలోని ఘుసిబరీ గ్రామంలో పదెకరాల పొలంలో ఫామ్‌స్టేలూ, వర్క్‌షాపులనూ ఏర్పాటుచేసి వందల మంది నరగామస్థులను ఈ వ్యాపారంలో భాగం చేసింది మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ చేయడానికే కాదు.. కల్చరల్ అంబాసిడర్‌లగానూ గ్రామస్థులనే నియమించుకుంది.

సంప్రదాయానికి ఆధునికత జోడిస్తూ.. బ్రౌన్ రైస్, పనసపండు కూర, రాగి రొట్టెలు, ఫుట్‌కల్ చట్నీ, జామున్ ఖుఖరీ మష్రూమ్స్, వెజ్, నాన్ వెజ్ రకాలతో కాంటెంపరరీ ట్రైబల్ తయారుచేస్తారిక్కడ. రాష్ట్రంలోనే అతి పెద్ద గులాబీల ఫామ్ కూడా ఇందులోనే ఉంది. ఫామ్‌స్టేకి వచ్చే సందర్శకులకు ఫామ్ టూర్‌నూ, స్థానిక కమ్యూనిటీను దగ్గర నుంచి చూసే అవకాశాలన్నీ కల్పిస్తారు. రాత్రి క్యాంపింగ్‌లో భోజనం, బోన్‌ఫైర్, వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. శామ్ కీ పాఠశాల పేరుతో స్థానిక పిల్లలకు ఆర్థిక అంశాలు, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్సు, ఫొటోగ్రఫీ వంటి వాటితో శిక్షణ ఇస్తోంది. కమ్యూనిటీ ఉండే ప్రజలకు వర్షపు నీటిని ఆదా చేయడం, సేంద్రియ వ్యవసాయం, నర్సరీ మేనేజ్‌మెంట్, రాంచీ ఏర్పాటుచేసిన అంతర్జాతీయ



సదస్సులోనూ ప్రదర్శించింది. ప్రస్తుతం ఓపెన్‌ఫీల్డ్ వార్షికాదాయం రూ.50 లక్షలకు పైమాటే. ✶

# వృషభ శాపం

అమృతం కోసం **దేవతలు,** రాక్షసులు చేసిన క్షీరసాగర మథనంలో ఎన్నో వస్తువులు ఆవిర్భవించాయి. వాటన్నింటితో పాటు హాలాహల ఎగజిమ్మింది. దేవదానవులందరూ భయపడ్డారు.

అప్పుడు జగరక్షకుడైన పరమశివుడు ఆ హాలాహలాని పరమ ప్రీతితో సేవించాడు. ఆ ప్రయత్నంలో కొన్ని విషపు చుక్కలు నేలపై చిందబోతుండగా వెంటనే వాటిని నందీశ్వరుడు తాగేశాడు. అది చూసి అందరూ ఉలిక్కిపడ్డారు. నందీశ్వరుడికి ఏమవుతుందోనని ఆందోళన చెందారు. అప్పుడా మహాదేవుడు అభయమిస్తూ నంది నా నమ్మినబంటు. నన్ను శరణుజొచ్చినవాడు. అందుకే నాశక్తులన్నీ అతడికి సంనక్రమించాయి. నందికి నా రక్షణ ఎన్నటికీ ఉంటుంది అన్నాడు. తనను విశ్వసించిన వారికి పరమేశ్వరుడు ఎంత శక్తినిస్తాడో ఆ సంఘటన స్పష్టం చేసింది. పరమేశ్వరుడి వాహనమైన వృషభాన్ని ధర్మానికి ప్రతిరూపంగా భావిస్తారు.

'వృష' అంటే ఉత్కృష్టమైన, 'భ' అంటే ప్రకాశం అని అర్థం. ఆ రెండూ కలిసి 'వృషభం' అనే నామం నందికి సార్థకమైంది. మహేశ్వరుణ్ణి దర్శించుకునేందుకు రావణుడు ఒకసారి కైలాసానికి వెళ్లగా నందీశ్వరుడు అతణ్ణి అడ్డగించాడు. దాంతో కోపగించిన లంకాధీశుడు నువ్వో సామాన్యమైన ఎద్దువి! నన్ను అడ్డగిస్తావా? అంటూ తూలనాడాడు. పైగా కోతిలా కనిపిస్తున్నావని వెక్కిరించాడు. దాంతో వృషభం ఆనగ్రహించి 'కోతి చేతిలో నీ సామ్రాజ్యం దహనమవుతుంది వానర మూక దాడి చేయడంతో నువ్వు పతనమవుతావు అని శపించింది. పరమేశ్వరుడు పరమాత్మకు ప్రతీక అయితే వృషభం' జీవాత్మకు ప్రతీక అని మన ధర్మగ్రంథాలు వ్యాఖ్యానించాయి. ✶

# వేసవి తాపానికి చెక్..



- మనం ఎప్పుడూ వినే మాట.. రోజుకు ఆరు నుంచి ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగాలనేది.కానీ తాజాగా నెబ్రాస్కాలింకన్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో వచ్చిన కథనాన్ని బట్టి ఆ లెక్క అందరికీ ఒకలా కాకుండా మనిషి మనిషికీ మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటి అనేక అంశాలను బట్టి శరీరానికి మారుతుంది. వాళ్ల ఆరోగ్యస్థితి, చేసే పనులు, వాళ్లున్న వాతావరణం లాంటిఅనేక అంశాలను బట్టి శరీరానికి నీళ్లు అవసరమవుతాయి. తమకు ఎంత కావాలనిపిస్తే అంతే తాగాలి,
- తగినన్ని నీళ్లు తాగకపోయినా, అతిగా తాగినా కూడా ప్రమాదమేనంటున్నారు.
- దాహం మరీ ఎక్కువయ్యేదాకా నీళ్లు తాగకుంటే చాలా ఎక్కువ నీళ్లు తాగాల్సి వస్తుంది. అది కడుపుబ్బరం, తలనొప్పి, మైకం లాంటి సమస్యలకు దారి తీసే అవకాశం ఉంది.
- ఎండలో వెళ్లేట్లయితే నీళ్లు ఎక్కువ తాగాలి. లేకుంటే చెమట రూపంలో నీరు వెళ్లిపోయి డీహైడ్రేషన్ ఏర్పడు ప్రమాదం ఉంది.
- ఎండగా ఉన్నప్పుడు కూల్‌డ్రింక్స్ సోడా, ఐస్, ఎసెన్స్ కలిపిన పండ్లరసాలు, కోల్డ్ కాఫీ లాంటి పానీయాలు తాగాలనిపిస్తుంది. నిజానికి ఇవన్నీ హాని చేసేవే. కనుక వాటికి బదులు నీళ్లు తాగడమే మంచిది.
- మనం చాలాసార్లు నిలబడి నీళ్లు తాగుతాం. దీనివల్ల రక్తం పల్చబడుతుంది. వాపు లాంటి సమస్యలు వస్తాయి. అందువల్ల ఇక నుంచి కూర్చుని నీళ్లు తాగండి. ✶

# ఆరుబయట ఆడుతున్నారా !

**ఈ రోజుల్లో పిల్లలు గ్యాడ్జెట్లతోనే సమయం ఎక్కువగా గడిపేస్తున్నారు. దాంతో వాళ్లలో ఒత్తిడి, ఊబకాయం వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఈ సమస్యలకు శారీరక శ్రమనిచ్చే ఆటలాడటమే పరిష్కారం.** అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. జ్ఞాపకశక్తీ మెరుగవుతుంది.

పెద్దల్లో మాత్రమే కాదు పిల్లల్లోనూ ఒత్తిడి ఎక్కువే. ఇందుకు కారణాలు అనేకం. ఆరుబయట ఆటలు వీరిలో ఆ ఒత్తిడిని తగ్గిస్తాయి. శరీరానికి డి-విటమిన్ అందిస్తాయి. ఫలితంగా ఎముకలూ ఆరోగ్యంగా ఉంటాయి. రన్నింగ్, జంపింగ్ వంటివి బరువు పెరగకుండా చేస్తాయి. స్వచ్ఛమైన గాలి పీల్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.

- పిల్లలు ఆడటం మొదలుపెడితే ఆపడం కష్టం. అంతలా లీనమైపోతారు మరి. ఇదీ మంచిదేనట. వారు ఆటలోని ప్రతి అంశాన్నీ నిశితంగా గమనించడం అలవాటవుతుంది. పైగా సహజకాంతిలో ఆడితే కంటిచూపూ మెరుగవుతుంది.



- ఆరు బయట ఆడటం వల్ల తోటి పిల్లలతో కలుస్తారు. మాట్లాడతారు. దాంతో సామాజిక నైపుణ్యాలు మెరుగుపడటమే కాకుండా, సొంతంగా ఆలోచించడమూ నేర్చుకుంటారు. గాలి, వెలుతురులో ఆడటం వల్ల వారిలో మెలటోనిన్ వృద్ధి చెంది, చిన్నారులకి నిద్ర బాగా పడుతుంది.
- బుడతలు బయట ఆడుతున్నారంటే చుట్టూ ఉండే పరిసరాలను గమనించకుండా ఉంటారా! ఏ మూల ఏముందంటూ ప్రతి విషయాన్నీ తెలుసుకోవడానికే చూస్తారు. ఈ అలవాటు వారిలో సృజనాత్మకతను మెరుగుపరుస్తుంది. అంతేకాదు ఆందోళన, నిరాశ నిస్పృహలు దరిచేరనీయదు. ఇంకా ఏడిహెచ్‌డి లక్షణాలు ఉంటే వాటినీ తగ్గిస్తుంది. ✶

# నేడు ఇ సెట్-2024 పరీక్ష

## రేపటి నుంచి ఇపి సెట్ పరీక్షలు ప్రారంభం

### 11 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వివిధ కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్స్ (సెట్స్) నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. అందులో భాగంగా నేడు (సోమవారం) .. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2024 పరీక్షను నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్‌లోని .. ఈసీఈ, ఈఐఈ, సీఎస్ ఈ, ఈఈఈ, సివిల్, ఎంఈసీ, సీహెచ్‌ఈ, మైనింగ్, ఎంఈటీ, పీహెచ్ ఎం, బీఎస్ఎం కోర్సుల్లో ప్రవేశాలను తీసుకోనున్నారు. పరీక్ష నిర్వహణ కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 99 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వ హించ నున్నారు. 24,272 మంది దరఖాస్తు చేసుకున్నారు. నిమిషం నిబంధనను అమలు చేయనున్నారు.

**రేపటి నుంచి 11 వరకు .. ఇంపి సెట్-2024 పరీక్షలు**

రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించిన పరీక్షలు రేపటి(మే 7) నుంచి 11 వరకు నిర్వహించనున్నారు. అపరాధ రుసుంతో ఈఏపీ సెట్‌కి దర ఖాస్తు చేసుకోవడానికి ఆదివారం గడువు ముగిసింది. గత ఏడాది వరకు ఎం సెట్ పేరుతో నిర్వహించిన పరీక్షకు 3,20,683 దరఖాస్తులు రాగా .. ప్రస్తుతం ఈఏపీ పేరుతో నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి గతం కంటే 34 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఈఏపీ సెట్-2024కి గత శనివారం సాయం త్రం వరకు ఇంజనీరింగ్‌కి సంబంధించి 2,54,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. రెండింటికి కలిపి ఇప్పటివరకు 345 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 3,54,393 దరఖాస్తులు వచ్చాయి. ఇపి సెట్-2024కి సంబంధించి అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 7, 8 తేదిల్లో నిర్వహించ నున్నారు. మే 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ పరీక్షలను నిర్వహించనున్నారు.



ఎర్రగడ్డ వాసవి బృందావనం అపార్టుమెంటువాసులతో జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

# ఓటు వేయడం, వేయించడం అందరి బాధ్యత

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మే 5, ప్రభాతవార్త:** ఓటు హక్కు మన అందరి బాధ్యత, ఓటు వేయడం, వేయించాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ వాసవి బృందావన్ అపార్టుమెంటు వాసులతో కలిసి ముచ్చ టించారు. వాసవి బృందావనం అపార్టుమెంటు వాసులు తనకు చాలా ప్రత్యేకం అనీ ఇక్కడ ఎంతోమంది ఆత్మీయులు మిత్రులు ఉన్నార న్నారు. సామూహికంగా అందరు కలిసి ఓటుహక్కు వినియోగించుకోవాలని తర్వాత మీమీ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటే అది మరికొంతమందిని ప్రోత్సహించే దిశగా అవకాశం ఉంటుందన్నారు. ఓటింగ్ శాతం కూడా పెంచాల్సినటువంటి బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేశభద్రత, సమగ్రత, అభివృద్ధి కోసం అవినీతిరహిత ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. బిజెపికి ఓటువేసి మోదీని మరోసారి ఆశీర్వదించి తనను మరోసారి సికిందరాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించాలని కోరారు.

కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షు రాలు జూటూరి కీర్తిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు శివకుమార్, మోహన్‌రెడ్డి, మహేష్, ప్రభాకర్‌రెడ్డి, వాసవి బృందావనం అధ్యక్షుడు వీరయ్య గుప్త, ప్రధాన కార్యదర్శి నామ రవిందర్‌నాథ్, ఉపాధ్యక్షులు సుబ్బరాజు, జాయింట్ సెక్రటరీ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కష్టంగా నీట్ కెమిస్ట్రీ ప్రశ్నలు

## ప్రశాంతంగా ముగిసిన నీట్-2024 పరీక్ష

### 557 నగరాల్లో పరీక్ష నిర్వహణ

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా మెడికల్ ఎంబీబీఎస్, బీడీఎస్ వంటి మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేష నల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024 ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్వహించింది. కెమిస్ట్రీ ప్రశ్నలు కొంచెంగా కష్టంగా వచ్చినట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులు చెబుతు న్నారు. బాటనీ, జువాలజీ ప్రశ్నలు సాధారణంగా ఉన్నాయని.. ఫిజిక్స్ ప్రశ్నలు సాధారణంగానే ఉన్నట్టు చెప్పారు. అయితే ఒకటి, రెండు ప్రశ్నలు ఔట్ ఆఫ్ సబ్జెక్టు నుంచి వచ్చినట్టు విద్యార్థులు భావిస్తున్నందున వాటిపై ఎన్‌టీఏ వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంతోపాటు ఇతర దేశాల్లో నీట్ పరీక్షను నిర్వహించారు. పరీక్షను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.20 గంటల వరకు నిర్వహించారు. నీట్ పరీక్ష కోస 24 లక్షల మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్టు ఎన్‌టీఏ వెల్లడించింది. దేశంలో 557 నగరాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఇతర దేశాల్లోని 14 నగరాల్లోనూ నీట్ పరీక్షను నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సుమారు 74వేల మంది దరఖాస్తు చేసుకోగా.. ఏపీ నుంచి మరో 60వేల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలుస్తోంది. నిమిషం నిబంధనను అమలు చేశారు. మూడు గంటల ముందు నుంచే .. ఉదయం 11 గంటల నుంచే పరీక్షా కేంద్రంలోనికి విద్యార్థులను అనుమతించారు. సాధారణ దుస్తులతోనే పరీక్షలకు అనుమతించిన నిర్వహకులు. మధ్యాహ్నం 1.30 గంటల తరువాత విద్యార్థులను పరీక్ష కేంద్రాలోనికి అనుమతించలేదు.

# ఉద్యోగం పేరిట నిరుద్యోగికి రూ. 46.19 లక్షల టోకరా

## సిసిఎస్‌కు చిక్కిన నిందితుడు



సిసిఎస్‌కు చిక్కిన నిందితుడు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** హైదరాబాద్‌కు చెందిన ఓ నిరుద్యోగికి బెంగళూరుకు చెందిన వ్యక్తి బడా కంపెనీలో ఉద్యోగం పేరట ఏకంగా 46.19 లక్షల రూపాయల మేరకు టోకసావేశాడు. ఈ కేసులో నిందితుడిని సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. దీనికి సంబంధించిన వివరాలను సి సిఎస్ సైబర్ క్రైం డిసిపి కవిత ఆదివారం మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడు గత ఏడాది టెలిగ్రాంలో వచ్చిన ప్రకటన చూసి బడా కం పెనీలో ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అయితే ఇతనికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించిన బెంగళూరులోని దొడ్డబెల్లపూర ప్రాంతానికి చెందిన మహేష్ పలు దఫాలు గా హైదరాబాద్ నిరుద్యోగి నుంచి 46.19 లక్షల రుపాయలను కాజేశాడు. దీని తరువాత ఉద్యోగం అదిగో...ఇదిగో...అంటూ కాలాయాపన చేయసాగాడు. దీ నిపై బాధితుడు గత డిసెంబర్ నెలలో సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు రంగంలో దిగిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేయ గా మహేష్ మోసం వెలుగు చూసింది. నిందితుడిని శనివా రం నాడు బెంగళూరులోని అతని నివాసంలో రెస్టు చేసి, స్థానిక కోర్టులో హాజరుపరిచి హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండుకు తరలించారు. కాగా నిందితుడి వద్ద దోచుకున్న సొమ్ములో నయాపైసా పట్టుబడలే దు. కేవలం మూడు సెల్‌ఫోన్లు మాత్రపై లభించాయి. వీటిని జప్తు చేశారు.

# లైంగికదాడులు చేసేవారికి బిజెపి అండదండలు



గాంధీభవన్‌లో ఆదివారం గాంధీవిగ్రహం వద్ద టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తదితరుల నిరసనదీక్ష

## ప్రజ్వల్‌రేవణ్ణను వెంటనే అరెస్టు చేయాలి

### గాంధీభవన్‌లో నిర్వహించిన నిరసన దీక్షలో టిపిసిసి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** దేశంలో మహిళలపై లైంగిక దాడులు చేసేవారికి బిజెపి అండదంటలు వుంటున్నాయని పశ్చిమబెంగాల్‌లో రాజ్‌భవన్‌లో బిజెపి నాయకుడిపై సాక్షాత్తూ ఒక మహిళ కూడా ఇటీవలే ఆరోపణలు చేశారని బిజెపి నేతలే మహిళలపై అత్యధికంగా లైంగికదాడులు చేస్తున్నారని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునితారావు ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆదివారం గాంధీవిగ్రహం వద్ద నిరసనదీక్షలు సునీతారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సెక్స్ కుంభకోణంలో కూరుకుపోయిన ప్రజ్వల్‌రేవన్నను వెంటనే అరెస్టుచేయాలని డిమాండ్ చేశారు. ప్రజ్వల్ రేవన్న జర్మనికి పారిపోయిన విషయం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు తెలిసే జరిగిందని ఆమె ఆరోపించారు. భేటి పడావోభేటి బచావో నినాదం ఇస్తూ మహిళను లైంగికంగా దాడులు చేస్తున్నారని ఆయన తెలిపారు. రేవణ్ణ తండ్రి, కొడుకు నీచమైన సంఘటనకుప పాల్పడుతున్నారని ఆరోపించారు. బయటికి దేశంకుపారిపోయిన రేవన్న అరెస్ట్ చేసి దేశానికి తీసుకురావాలని అని ఆమె డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకురక్షణ కరువైందని అన్నారు. బిజెపికి ఓటువేస్తే ఏమవుతుందో భయంగా ఉందని అన్నారు. ప్రధానమంత్రి మోడీ, హోం మంత్రిఅమిత్‌షా నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ కూడా మహిళలకు రక్షణ లేకుండా పోయింది. కిషన్‌రెడ్డ బండిసంజయ్ ఈటెల రాజేందర్ ఎం దుకు రేవన్నఘటనపై మాట్లాడరని ఆమె ప్రశ్నించారు. నిర్మలాసీతారామ్ ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నోరు తెరవాలి లేకుంటే 58శాతం మహిళలు మోడికి బిజెపికి ఓటు వేయరని హెచ్చరించారు. కర్ణాటక మహిళలకు న్యాయం జరుగపోతే చెప్పలతో దాడిచేస్తాం అని మోడీ బిజెపికి వ్యతిరేకంగా నినాదలు చేశారు.

# నేటి నుంచి దోస్త్-2024 దరఖాస్తుల స్వీకరణ

25 వరకు మొదటి విడత రిజిస్ట్రేషన్

15నుంచి వెబ్‌ఆప్షన్లు ప్రారంభం

జూన్ 3న సీట్ల కేటాయింపు..

4 నుంచి 10 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు అవకాశం

జూలై 8 నుంచి క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో.. డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024 దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించ నున్నారు. ఈ నెల 25 వరకు దరఖాస్తులను స్వీకరించ నున్నారు. ఈ నెల 15 నుంచి వెబ్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. జూన్ 3న మొదటి విడత సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న చేపట్టి.. జూన్ 4 నుంచి 10 వరకు ఆన్‌లైన్ సెల్ఫ్‌రిపోర్టింగ్‌కు అవకాశమిచ్చారు. జులై 8 నుంచి డిగ్రీ మొదటి సంవత్సరం క్లాసులను ప్రారంభించనున్నారు. డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ, బీబీఎంలలో అడ్మిషన్లు ఇవ్వనున్నారు. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, మహిళా యూనివర్సిటీల్లో అడ్మిష న్లను దోస్త్ ద్వారా చేపట్టనున్నారు. రూ. 200తో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రాష్ట్రంలోని 1066 డిగ్రీ కాలేజీల్లో 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 136 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలున్నాయని తెలిపారు. ఈ ఏడాది బీఎస్సీలో బయోమెడికల్‌సైన్స్‌తో పాటు బీఏలో హిస్టరీ-ఎకనామిక్స్- పొలిటికల్ సైన్స్, బీఏ- పబ్లిక్ పాలసీ ఎండ్ గవర్నెన్స్, బీకామ్ ఫైనాన్స్ కోర్సును ప్రారంభించనున్నారు. విద్యార్థి ఫోన్ నంబర్ ఆధార్‌తో లింక్ అయి ఉంటే నేరుగా దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆధార్‌తో ఫోన్ నంబర్ లింకు కాకుంటే తల్లి లేదా తండ్రి ఫోన్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవ డానికి అవకాశం కల్పించారు. ప్రత్యేకంగా వాట్సాప్ నంబ ర్‌ను దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ కోసం ఏర్పాటు చేశారు. 7901002200 నంబర్‌కు హాయ్ అని పంపిస్తే దోస్త్ మెను రావడమే కాకుండా ఎలా దరఖాస్తు చేసుకోవాలో చెబుతుంది. ఫేస్‌బుక్ అకౌంట్‌తో పాటు, ట్విట్టర్ అకౌంట్‌కూడా ఓపెన్ చేశారు. అలాగే దోస్త్ యూ ట్యూబ్ ఛానల్‌లో హెల్పింగ్ వీడియోలను కూడా చూడవచ్చు.

**మొదటి విడత రిజిస్ట్రేషన్ వివరాలు..**

మొదటి విడత రిజిస్ట్రేషన్ మే 6 నుంచి 25 వరకు, వెబ్ ఆప్షన్లు మే 15 నుంచి 27 వరకు, మొదటి విడత సీట్ల కేటాయింపు జూన్ 3న, ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ 4 నుంచి 10 వరకు. రెండోవిడత రిజిస్ట్రేషన్(రూ.400తో) జూన్ 4 నుంచి 13 వరకు.

# గ్యారంటీలపై నిలదీస్తుంటే ఆక్రోశంతోనే మంత్రి ఆరోపణలు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కై నన్ను ఓడించే కుట్ర చేస్తున్నారు

### బిజెపి అభ్యర్థి, ఎంపి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలైన దొంగలు కేసీఆర్, కేటీఆర్‌లే అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ఆరోపించారు... ఎమ్మెల్యే కేటీఆర్ నియోజకవర్గమైన సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ వార్ రూమ్‌ను ఏర్పాటు చేసుకుని మా ఫోన్లన్నీ ట్యాప్ చేసినట్లు ఈ కేసులో నిందితుడైన ప్రణీత్‌రావు చెప్పారన్నారు.. అట్లాగే కేసీఆర్ చెబితేనే ఫోన్లను ట్యాప్ చేశామని రాధాకిషన్ రావు పోలీసుల విచారణలో వెల్లడించారని తెలిపారు. ఇంత స్పష్టమైన ఆధారాలున్నా కేసీఆర్, కేటీఆర్‌లను ఎందుకు అరెస్ట్ చేయలేదు? ఎందుకు విచారణ జరపలేదు అని బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేసీఆర్‌తో కుమ్మక్కైనందువల్లే తదుపరి విచారణ లేకుండా కేసును నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని కాపువాడలో మున్నూరుకాపు సంఘం నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాపువాడకు వెళ్లిన బండి సంజయ్ వారిని కలిసి బీజేపీకి ఓటేయాలని అభ్యర్థించారు. కాపు సంఘం నేతలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. అధికార పార్టీ దొంగ హామీలతోపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను ఎండగడుతున్న తనను ఓడించేందుకు ఆ రెండు పార్టీలూ ఒక్కటై కుట్ర చేస్తున్నాయన్నారు. నా బలగం మీరే, మీరు పెంచిన బిడ్డను నేను, మీ అండతో ఎంపీగా ఎన్నికైన మీ ప్రోత్సహంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అలుపెరగని పోరాటాలు చేసి కేసీఆర్‌ను గద్దె దించిన అని అన్నారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 6 గ్యారంటీలపైనా నిలదీస్తున్నా, నేను పక్కా లోకల్ అని అన్నారు. కష్టాల్లో ఉంటే కనీసం స్పందించలే, మూడు పార్టీల ముగ్గురు అభ్యర్థులను బేరీజు వేసి తీర్పు ఇవ్వాలని కోరుతున్నా అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 6 లేక 7వ తేదీ నుండి పంట నష్టపరిహారం పంపిణీ

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంట నష్టంపై ఈ నెల 6వ తేదీ లేదా 7వ తేదీ లోపుగా సంబంధిత రైతుల ఖాతాల్లో పరిహారాన్ని జమ చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో రాష్ట్రంలో మార్చి నెల 16 నుంఇ 24 వరకూ కురిసిన వడగళ్ల వానాలకు దాదాపు 10 జిల్లాల్లో 15,814 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వ హామీ మేరకు 15,81,40,000 రూపాయలు పంట నష్ట పరిహారం కింద రైతులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎన్నికల కోడ్ నుండి మినహాయింపు వచ్చిన నేపథ్యంలో పరిహారాన్ని చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

# రక్షణ పేరిట పోలీసులు సతాయించడం సరికాదు

## మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (సైదాబాద్), మే 5, ప్రభాతవార్త:** బిజెపి మీటింగ్‌లలో సెక్యూరిటీ పేరిట పోలీసులు సతాయించడం సరికాదని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. గేట్ల దగ్గరకు వాహనాలను అనుమతించాలని, గేట్ల వద్ద దిగిన తర్వాత వాహనాలు పార్కింగ్‌కు వెళ్తాయని తాము ముందే చెప్పడం జరిగిందన్నారు. అయితే పోలీసులు ఇదేమి పట్టించుకోకుండా వాహనాలను ఎక్కడో దూరంగా ఆపుతున్నారని, తమపై ఇలా కక్ష గట్టడం సమంజసం కాదన్నారు. జాతీయ అధ్యక్షుడు నడ్డా మీటింగ్ సమయంలో కూడా ఇదే విధంగా పోలీసులు ఆటంకం కలిగించడం జరిగిందన్నారు. రక్షణ పేరిట బిజెపి మీటింగ్‌లకు ఆటకం కలిగించ వద్దని ఆయన పోలీసులను కోరారు.

# షిరిడీ బస్సులో భారీ చోరీ

## ప్రయాణికుల బ్యాగులు మాయం

### విలువైన వస్తువులున్నాయని బాధితుల ఆందోళన

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** షిరిడీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన బస్సులో ప్రయాణికుల బ్యాగులు మాయమవడంతో కలకలం రేగింది. వివరాల్లోకి వెళ్తే, శిరిడీ వెళ్ళి దైవ దర్శనం చేసుకున్న ప్రయాణికులు టీఎస్ఆర్‌టీసీ లహరి బస్సులో నగరానికి చేరుకున్నారు. మియాపూర్ ప్రాంతంలో బస్సు దిగి చూసేసరికి వారి లగేజిలు మాయమయ్యాయి. తమ తమ బ్యాగులలో సెల్‌ఫోన్లు, నగదు తదితర విలువైన వస్తువులు ఉండడంతో ఆందోళనకు గురయిన ప్రయాణికులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఖచ్చితంగా ఇది దొంగల పనే అనీ, మార్గ మధ్యలో లగేజిలు, బ్యాగులూ పడిపోయే అవకాశమే లేదని ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులూ అభిప్రాయపడుతున్నారు. మియాపూర్ పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# బిసిల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల



సభలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశ్రాంత ఐఎఎస్ అధికారి చిరంజీవులు తదితరులు

**హైదరాబాద్ మే 5, ప్రభాతవార్త:** పదేళ్ల బిజెపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ఒబిసి ప్రధానమంత్రి ఉన్నా ఈ వర్గాలకు న్యాయం జరగ లేదని, అందుకే ఈ లోకసభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఏర్పడిన 'ఇండియా కూటమి'కి బీసీలు సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో బీసీల రాజకీయ మేధోమథన రాష్ట్ర స్థాయి సమావేశం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ, కార్య నిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్ అధ్యక్షతన జరిగింది. జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి కేంద్రంలో అధికారం లోకి వస్తే మొట్ట మొదటి సంతకం సామాజిక, ఆర్థిక సమగ్ర కులగణన అంశంపైనే చేస్తుం దన్నారు. బీసీలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబ డాలన్నారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ చిరంజీవులు మాట్లా డుతూ బీసీలు తమ లక్ష్యసాధన కోసం ప్రయాణం కొనసాగించాలని, లక్ష్యసాధనలో భాగంగా అనివార్యంగా కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు.

# రూ.3 వేల కోట్ల అప్పునకు సర్కార్ ఇండెంట్

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో కాంగ్రెస్ సర్కార్ తాజాగా మళ్లీ 3 వేల కోట్ల రూపాయల మేర అప్పు చేయనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్‌కు ఇండెంట్ పెట్టింది. ప్రభుత్వ బాండ్లను బహిరంగ మార్కెట్లో ఈ నెల 7వ తేదీన వేలం వేయడం ద్వారా మరల 3 వేల కోట్ల రూపాయలను సేకరించనుంది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు నెలల కాలానికి 5,500 కోట్ల రూపాయలు అప్పు చేసినట్లవుతుంది. కాగా ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్‌లో 59,625.21 కోట్ల రూపాయల మేర అప్పులు తీసుకురావాలని వార్షిక అంచా బడ్జెట్‌ల్లో పేర్కొంది.

# పంటలు దెబ్బతిని ముగ్గురు రైతుల ఆత్మహత్య

**హైదరాబాద్, మే 5, ప్రభాతవార్త:** సాగునీరు అందకపోవడంతోపాటు, ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో పంటలు ఎండి నష్టాల పాలైన ముగ్గురు రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. సాగు కోసం చేసిన అప్పులు తీరే మార్గం లేక రాష్ట్రంలోని కరీంనగర్, సిద్దిపేట్, హన్మకొండ, జిల్లాల్లో ఈ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. స్థానికుల కథనం ప్రకారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని శివారు లక్ష్మీపురానికి చెందిన రైతు తక్కళ్లపల్లి మురళీధర్‌రావు (46)కు ఎకరం 20 గుంటల భూమి, బావి ఉన్నాయి. వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పులుచేసి కొంత భూమిలో పత్తి, మరికొంత విస్తీర్ణంలో వరి పంటను సాగు చేశారు. అయితే బావిలో నీళ్ల అడుగంటి, పంటలకు సాగు నీరు అందక పోవడంతో పంట మొత్తం ఎండిపోయి పెట్టుబడి మట్టిపాలైంది. దీంతో చేసిన 6 లక్షల రూపాయల అప్పులు తీరే మార్గం కనిపించ లేకపోగా, వడ్డీలు పెరిగిపోతున్నాయి. ఈ అప్పులు ఎలా తీర్చాలా అనే వేదనతో తీవ్ర మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ప్రాణాలు తీసుకున్నారు.

అలాగే కరీంనగర్ జిల్లా దేశరాజుపల్లికి చెందిన కంకణాల రమేశ్ (40) రెండు ఎకరాల భూమి కౌలుకు తీసుకుని అందులో వరి పంటను సాగు చేశారు. పెట్టుబడి కోసం బంధువుల వద్ద అప్పులు తెచ్చాడు. అయితే నీరందక పంట సరిగా పండ లేదు. దీంతో అప్పులు పెరిగి వాటిని తీర్చే అవకాశం కనిపించక గ్రామ శివారులోని మహంకాళి బావిగడ్డపై పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇక పంట దిగుబడి రాక, చేసిన అప్పులు తీర్చే దారి లేక సిద్ధిపేట్ జిల్లా గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్‌లో మరో రైతు ప్రాణాలు తీసుకున్నారు. శివరాములు (40) తనకున్న 18 కుంటల పొలంలో పచ్చిమిర్చి, కూరగాయలు చేయడంతో పాటు, అతడి సోదరికి చెందిన 11 గుంటల విస్తీర్ణంలో బీర తోట వేశారు. కానీ సాగు కలసి రాక అనుకున్న విధంగా దిగుబడి రాకపోవడంతో పంటల కోసం చేసిన 5 లక్షల రూపాయల అప్పులు తీర్చలేక పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.

## అధికారంలోకి రాగానే వైసీపీ రౌడీలను అణచివేస్తా : బ్రహ్మరెడ్డి

**విజయపురిసౌత్, మే 5 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని వైసీపీ రౌడీలను, గూండాలను అణచివేస్తానని కూటమి మాచర్ల అసెంబ్లీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాచర్ల మండలం చింతలతండా, విజయపురిసౌత్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మరెడ్డి మాట్లాడుతూ అక్రమార్జనతో సంపాదించిన డబ్బులు ఎన్నికల్లో ఎమ్మెల్యేనయ పిన్నెల్లి రామకృష్ణారెడినడ పంచుతున్నారన్నారు. ఎమ్మెల్యే పంచిన అక్రమ సంపాదన డబ్బులను తీసుకొని టీడీపీకి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనివ్వకుండా దోపిడీపై దృష్టి పెట్టారన్నారు. విజయపురిసౌత్‌లో వైసీపీ నేతలు ప్రజలను బయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగర్‌ను ప్రత్యేక పంచాయతీ చేసి బానిసత్వం నుంచి విముక్తి కల్పిస్తామన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గంలో అరాచకాలను అరికడతానన్నారు. వైసీపీ వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తానన్నారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప వైసీపీ నేతలకు అభివృద్ధి తెలియదన్నారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించలేదన్నారు. అరాచకాలకు, అక్రమ సంపాదనకే ప్రాధాన్యతనిచ్చారన్నారు. నియోజకవర్గంలో కనీసం మంచినీటి సదుపాయం కూడా కల్పించలేదన్నారు. కూటమి అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి సాగు, తాగునీరు అందిస్తామన్నారు. ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కూటమితోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాలకు చేరుకున్న బ్రహ్మరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## టిడిపిలోనే వడ్డెరులకు న్యాయం

**దుర్గి, మే 5, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీలోనే వడ్డెరులకు న్యాయం జరుగుతుందని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లెపు కృపారావు అన్నారు. ఆదివారం ఆయన సంఘస్తులతో కలసి దుర్గి జనసేన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గంలో 1లక్ష25వేల మంది వడ్డెర సామాజిక వర్గం ఉండగా, రాష్ట్రంలో సుమారు 70లక్షల మంది వడ్డెర సామాజిక వర్గం ఉండగా 2009 వరకు తమ వర్గానికి రాజకీయంలో ఎవరికి అవకాశం రాలేదన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో కూటమి విజయం తథ్యం జగన్ ఇంటికి పోవటం ఖాయమన్నారు. కూటమి అభ్యర్ధులు జూలకంటి బ్రహ్మరెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయులకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. లావు శ్రీకృష్ణదేవరాయులు తెలుగుదేశం పార్టీలోకి రావటం మంచి పరిణామన్నారు. కేంద్రంలో మోడి మంచి పరిపాలన దక్షుడని, అయోధ్య సమస్యను పరిష్కరించారన్నారు. కూటమి అభ్యర్ధులను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు వెలిండి శ్రీనివాసరావు, వడ్డెర సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు, దేరంగుల శ్రీనివాసరావు, ఒర్సు కోటేశ్వరరావు, జనసేన నాయకులు కాట్రాజు నరసింహారావులు పాల్గొన్నారు.

## పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికీ సముచితస్థానం

**- వైకాపా జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి**

**కారంపూడి, మే 5 ప్రభాతవార్త**



పార్టీలో కష్టపడే ప్రతిఒక్కరికీ సముచితస్థానం కల్పిస్తామని జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో 35 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రహ్మణ్యం, జవ్వాజి బాలరాజు, మాచర్ల ఏడుకొండలు, మామిడి శేఖర్, బత్తుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలు, అసత్యాల ప్రభుత్వాన్ని సాగనంపుదాం

**: డాక్టర్ అరవింద్‌బాబు**

**నరసరావుపేట, మే 5 ప్రభాతవార్త**



అబద్ధాలు, అసత్యాల ప్రభుత్వాన్ని సాగనంపుదామని టిడిపి నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఆదివారం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలుగుదేశంపార్టీకి, వ్యక్తిగతంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుకు మాత్రమే తెలుసునని అన్నారు. గత పదేళ్ళుగా ప్రతి గ్రామంలోనూ, వార్డులోనూ మనవాడిగా, కుటుంబసభ్యునిగా ప్రజలు ఆదరించారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నా, సంపద సృష్టించాలన్నా, ఆ సంపదను ప్రజలకు పంచిపెట్టాలన్నా చంద్రబాబునాయుడుతో మాత్రమే సాధ్యమన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లోనూ ఉద్యోగులు తెలుగుదేశానికి అత్యధిక మెజార్టీని అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఉద్యోగులను ప్రభుత్వం వేధించిందన్నారు. కనీసం వారికి సంబంధించిన వేతనాలను సైతం ప్రతి నెల చెల్లించకుండా ఇబ్బంది పెట్టిందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, ప్రభుత్వంలోని వివిధశాఖల ఉద్యోగులు, సిబ్బంది బహిరంగంగానే తెలుగుదేశం పార్టీకి అండగా నిలుస్తామని చెప్పడం జరిగిందన్నారు. పెద్ద ఎత్తున పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఉద్యోగులు తరలివచ్చి మొదటి రోజు పాల్గొనడం తెలుగుదేశం పార్టీకి అనుకూలమన్నారు. నియోజకవర్గంలో వ్యక్తిగతంగాను, రాజకీయంగానూ ఉద్యోగులు తమకు ఎంతో ఆప్తులన్నారు. అదే విధంగా సాధారణ ఓటర్లు సైతం అధికార వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు, కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజలను ఆకట్టుకుందన్నారు. ప్రజాపాలన మరి కొద్ది రోజుల్లోనే రాబోతుందని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వివరించారు.

## ఆర్యవైశ్యులకు సహాయం చేస్తాం...అండగా నిలుస్తాం

**: ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి**

**నరసరావుపేట, మే 5 ప్రభాతవార్త**



ఆర్యవైశ్యులకు అండగా నిలిచి సహాయం చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని జమిందార్ ఫంక్షన్‌హాల్లో ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు శిద్దా సుధీర్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 89 వేల కుటుంబాలు ఆర్యవైశ్యులు ఉంటే 33 వేల కుటుంబాలకు పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. 68 వేల కుటుంబాలకు ఈబిసి నేస్తం అందుతుందన్నారు. విదేశీ విద్య పథకంలో పట్టణానికి చెందిన ఆర్యవైశ్య కుటుంబానికి సిఎం జగన్ ప్రభుత్వం రూ.51 లక్షలను అందించిందని గుర్తు చేశారు. అదే విధంగా ఉచిత పథకాలు ఇస్తే శ్రీలంకగా మారుతుందని చెప్పిన టిడిపి ఇప్పుడు అందుకు రెట్టింపు పథకాలను అందిస్తానని ఏ విధంగా ప్రజలకు హామీ ఇస్తుందన్నారు. నియోజకవర్గంలో ఆర్యవైశ్య ప్రముఖులకు కోటప్పకొండ, ఇస్సపాలెం, విజయవాడ అమ్మవారి దేవాలయాల్లో గౌరవ పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా పూడా ఛైర్మన్‌గా మిట్టపల్లి రమేష్‌కు అవకాశం కల్పించామని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ నెల 13న జరగబోయే ఎన్నికలలో సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత పట్టణంలోని 27,28,29,30,31 వార్డుల్లో రోడ్ షో లు, ఇంటింటికి ప్రచారాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటా : కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మే 5 ప్రభాతవార్త**



ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని టిడిపి నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్ ఏసి ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు వారి వారి వ్యాపారాలు తప్ప మిగతా వాటి జోలికి రారన్నారు. ఏది చేయాలన్నా, ఏది నిర్ణయించాలన్నా ఆర్యవైశ్యులేనన్నారు. గతంలో రోశయ్య తర్వాత 2వ స్థానంలో ఆర్యవైశ్యులు తనను కలిసేవారని గుర్తు చేశారు. ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడు తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుందన్నారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా తనను, ఎం.పి.అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం కన్నాను ఆర్యవైశ్య సంఘ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**సత్తెనపల్లి, మే 5 ప్రభాతవార్త**



సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి సత్తెనపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఆదివారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే పోలింగ్ ప్రకియ ఏ విధంగా జరుగుతుందో పర్యవేక్షించారు. ఈ నెల 5వతేదీ నుండి 7వతేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు, అత్యవసర సర్వీసులలో పాల్గొనేవారు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను వినియోగించుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

## నాయీ బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ వైపు : మద్దరాల గంగాధర్

**పెదకూరపాడు, మే 5 ప్రభాతవార్త**



మండలంలోని చిన్నమక్కెన గ్రామంలో టిడిపిని గెలిపించుకుందామని నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగు నింపుదామని తెలుగుదేశంపార్టీ బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. బీసీ డిక్లరేషన్, నాయి బ్రాహ్మణుల హామీలతో కూడిన కరపత్రాన్ని మద్దిరాల గంగాధర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గంలో అన్ని సెలూన్ షాపులకి నాయి బ్రాహ్మణ కుటుంబాలకి కరపత్రాలను అందించడం చేయాలని ఆయన అన్నారు. నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌ని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని మద్దిరాల గంగాధర్ అన్నారు.

## బిసిలకు కూటమి నాయకత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది

**---- నాదెండ్ల మనోహర్**

**తెనాలి, మే 5 (ప్రభాతవార్త) :**



సమాజంలోని అన్ని వర్గాలతో పాటు బిసి సామాజిక వర్గానికి కూటమి నాయకత్వం అందుబాటులో ఉంటుందని, వారి ప్రయోజనాలను కాపాడుతుందని తెనాలి నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం స్థానిక బోసురోడ్డులోని నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండలంలో రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో నాదెండ్ల మనోహర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదేళ్ళుగా ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు, ఇబ్బందులు గుర్తు చేశారు. ప్రధానంగా తెనాలి నియోజకవర్గంలో పట్టణానికి సంబంధించి గంజాయి విక్రయాలు ఎవరి అండతో చేస్తున్నారో పోలీసు డిపార్టుమెంట్‌కు తెలుసని, రాజకీయంగా ఒత్తిడి ఉండటం వల్లే పోలీసులు చర్యలు తీసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెనాలి పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయాలను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే వారి పట్ల అధికారపక్షం అనుసరిస్తున్న అరాచక వైఖరి కారణంగా ఎంతో మంది తమ విలువైన జీవితాలను బలిచేసుకున్నారని అన్నారు. బిసి కుటుంబాలకు తన వంతుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెనాలి ప్రాంత అభివృద్ధి కోసం సమిష్టిగా సమన్వయంతో ముందుకు వెళదామన్నారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి బిసి సంక్షేమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నా అన్ని వర్గాలకు న్యాయం జరగాలన్నా ఎన్డీయే కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు నాగలింగం, అశోక్, హనుమంత్, జొన్నాదుల వెంకటేశ్వరరావు, వేముల కృష్ణ, తాడిబోయిన హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, అన్నం పిన్నారావు పలువురు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం విజయం వైపుకు నడిపిస్తుంది: శివకుమార్

**తెనాలి, మే 5 (ప్రభాతవార్త)**



రాజకీయాలను ప్రజలను ప్రభావితం చేసే విధంగా మలుచుకుని చిన్న మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ప్రజలకు నేరుగా అందించిన అభివృద్ధి, సంక్షేమం మరోసారి తమని విజయతీరాలకు నడిపిస్తుందని తెనాలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార పర్వంలో భాగంగా ఆదివారం 1వ వార్డు యడ్లపాటి వెంకట్రావు నగర్ నుండి రజక చెరువు వరకు పాదయాత్ర చేపట్టారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు వెంట రాగా తమ ప్రచారాన్ని పాదయాత్రగా ముందుకు తీసుకువెళ్ళారు, అడుగడుగునా శివకుమార్‌కు అభిమానులు నీరాజనాలు పలికారు. దేవాలయాల్లో ప్రత్యేక పూజ లు నిర్వహించారు. చర్చిలలో ఫాస్టర్లు శివకుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రార్ధనలు చేశారు. వివిధ వార్డుల కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు శివ కుమార్ వెంట రాగా కోలాహాల వాతావర ణంలో పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వార్డు కౌన్సిలర్ గడ్డేటి సురేంద్ర, గుంటూరు కోటేశ్వరరావు, ఝాన్సీ వాణి, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అడుగడుగునా అభిమానులు గజమాలలతో స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో విశేషంగా అభిమానులు గుర్రాలపై సవారీ చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు మేలు: గోనుగుంట్ల హరీష్

**వినుకొండ,మే5,ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుందని తద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు గోనుగుంట్ల హరీష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 10వ వార్డుతోపాటు తదితర వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హరీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన పట్ల అన్ని వర్గాల్లో అసంతృప్తి ఉందన్నారు. ఐదేళ్ల ప్రజలకు నరకం చూపించారనా న్నరు. వినుకొండ నియోజకవర్గంలోనూ, వినుకొండ పట్టణంలోనూ అభివృద్ధి ఎక్కడా జరగలేదన్నారు. ఒక్క సిమెంటు రోడ్డు కూడా వేయలేదన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్ళు నిండిన స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద రూ. 1500, తల్లివందనం పథకం ద్వారా ఎంత మంది ఉంటే అంతమంది పిల్లలకు ఏడాదికి రూ. 15000 చొప్పున అలాగే దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి వంటి పథకాలు తెదేపా అమలు చేయనుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి జీ.వీ ఆంజనేయులును, లావు కృష్ణదేవరాయులును గెలిపించాలని కోరారు.

## మద్యానికి బలైన ఒక్కప్రాణమైనా తిరిగి తేగలరా

**: ప్రచారంలో ప్రత్తిపాటి వెంకటకుమారి, డాక్టర్ స్వాతి**

**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త**



రాష్ట్రంలో నాసిరకం మద్యానికి బలైపోయిన వారిలో ఒక్కరి ప్రాణాన్నైనా తిరిగి తేగలరా అని మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకటకుమారి ప్రశ్నించారు. శనివారం రాత్రి పట్టణంలోని 6,7 డివిజన్లలో ప్రత్తిపాటి తరుపున ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారి, కుమార్తె డాక్టర్ స్వాతి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని నాయకులు, కార్యకర్తలు ప్రత్తిపాటి సతీమణి వెంకటకుమారికి, కుమార్తె స్వాతికి గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు వార్డులో ఇంటింటికి తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన దగ్గరనుండి ప్రభుత్వం అమ్ముతున్న చీప్ లిక్కర్ కారణంగా 30వేలమందికి పైగా బలైపోయినా కనీస భాద్యత లేనట్లు వ్యవహరిస్తూ ఉండటం దారుణమని వారన్నారు. మద్యం తాగి అన్ని వేలమంది చనిపోతే, ఆడపడుచుల తాళిబొట్లు తెగి కన్నీళ్లు పెడుతుంటే ఆ కుటుంబాలను ఎవరు ఆదుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికి పెద్దదిక్కును కోల్పోయిన ఆ చిన్నారుల భవిష్యత్‌కు ఎవరు భరోసా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బటన్‌నొక్కి లక్షల కోట్లు సంక్షేమం చేశానని చెపుతున్న ముఖ్యమంత్రి ఈ అభాగ్యుల కోసం ఏ బటన్ ఎందుకు ఉపయోగించలేకపోయారని ఆమె ప్రశ్నించారు. ఇలాంటి రాక్షపపాలన పోవాలంటే మే 13వతేదిన జరగనున్న ఎన్నికలలో అసెంబ్లీ కూటమి అభ్యర్ధి అయిన ప్రత్తిపాటి పుల్లారావు, పార్లమెంట్ కూటమి అభ్యర్ధి అయిన లావు శ్రీకృష్ణదేవరాయలకు సైకిల్ గుర్తుపై అమూల్యమైన రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసినదిగా వారు అభ్యర్దించారు.

## పేదలు కష్టాలు, కన్నీళ్లతో మగ్గాలన్నదే జగన్ దురాలోచన : ప్రత్తిపాటి

**- ప్రత్తిపాటి సమక్షంలో వైసిపికి చెందిన 100 కుటుంబాలు టిడిపిలో చేరిక**

**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త**



రాష్ట్రంలో పేదలు ఎప్పటికి పేదలుగానే ఉండాలని,వాళ్లు కష్టాలు, కన్నీళ్లతో మగ్గుతుంటే తన రాజకీయ పబ్బం గడుపుకోవాలన్నదే ముఖ్యమంత్రి జగన్ దుర్మార్గపు ఆలోచన అని మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. గడచిన ఐదేళ్లుగా ఎన్ని విమర్శలు వచ్చినా, వివాదాలు రేగినా రాష్ట్రాన్ని అన్నిరంగాలలో జగన్ అధోగతిపాలు చేసింది అందుకే అని ప్రత్తిపాటి తెలిపారు. ఆదివారం వైసిపి నుంచి తెలుగుదేశం పార్టీలోకి చేరికల జోరు కొనసాగింది. షుమారు 100 కుటుంబాలు వివిధ గ్రామాలనుంచి, పట్టణం నుంచి టిడిపిలో చేరారు. 30వ వార్డు వైసిపి బూత్ కన్వీనర్ మొహిద్దిన్ మియాతో పాటు 50 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలో చేరారు. అదేవిధంగా 14వ వార్డునుంచి సయ్యద్ మస్తాన్ పర్య వేక్షణలో షేక్ యాసిన్ ఆధ్వర్యంలో 30 వైసిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. 31వ వార్డునుండి బత్తినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైసిపికి చెందిన 6 కుటుంబాలు టిడిపిలో చేరాయి. 27వ వార్డు టిడిపి నాయకుడు మద్దిబోయిన శివ ఆధ్వర్యంలో 5 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పసుమర్రు టిడిపి నాయకుడు జాలాది సుబ్బారావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు టిడిపిలో చేరాయి. యడ్ల పాడు వైసిపి నుంచి 8 కుటుంబాలు టిడిపిలో చేరాయి. వేరు వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో వారందరికి ప్రత్తిపాటి పుల్లారావు పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## బడుగు, బలహీనవర్గాలకు న్యాయం చేసే పరిస్ధితి వైసిపిలో లేదు : ఎమ్మెల్సీ జంగా

**- యాదవుల ఆత్మీయ సభలో పాల్గొన్న మాజీమంత్రి, కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,మే5,ప్రభాతవార్త**



రాష్ట్రంలోని బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే పరిస్ధితి అధికార వైకాపాలో లేదని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అన్నారు. ఆదివారం పట్టణంలోని సింగ్ కళ్యాణమండపంలో జరిగిన యాదవుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్సీ,బీసి సీనియర్ నాయకులు జంగా కృష్ణమూర్తి, మాజీమంత్రి, నియోజకవర్గ కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి, నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి తన ప్రసంగాన్ని కొనసాగిసూ వైసిపి బీసిలకు పదవులు మాత్రమే ఇచ్చిందని, అధికారాలు,గౌరవం ఇవ్వలేదన్నారు. అక్కడ అవమానాలు పడలేక గౌరవం లభించక తెలుగుదేశం పార్టీలోకి చేరడంజరిగిందన్నారు. జనగణన చేస్తామన్నా ఇప్పటివరకు అదీ చేయలేదన్నారు. ఈ పరిస్ధితులలో రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే సాధ్యపడు తుందన్నారు. మాజీమంత్రి, కూటమి అభ్యర్ధి ప్రత్తిపాటి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి యాదవులు గుండెకాయలాంటి వారని, రాష్ట్ర వ్యాప్తంగా కూడా తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఉన్నా 90శాతం మంది యాదవులు పార్టీతోనే ఉంటారన్నారు. బీసిలకు బలహీనవర్గాలకు వెన్నెముక తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. తొలిసారిగా తాను జంగా కృష్ణమూర్తి 1999లో శాసనసభకు ఎన్నికయ్యామన్నారు. గౌరవం లేనిచోట ఉండకూడదని ఏ విధంగా అయితే శ్రీకృష్ణదేవరాయలు బయటకు వచ్చారో అలాగే జంగా బయటకు వచ్చారన్నారు. గౌరవం లేకపోయినా పర్వాలేదు, దోపిడి చేస్తామని జగన్‌రెడ్డితో ఉండే విడదల రజినిలాంటవారిని స్ధానిక ప్రజలు ఆదరించరని తెలిసి గుంటూరు పారిపోయారని అన్నారు. ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను కూడా మోసం చేసిన ఘనచరిత్ర అవినీతి మంత్రి రజినిదే అని ప్రత్తిపాటి మండిపడ్డారు. తెలుగుదేశం మేనిఫెస్టోలోపథకాలు చూసిన తర్వాత జగన్‌రెడ్డి గ్రాఫ్ రోజురోజుకి పడిపోతుంటే కూటమి గ్రాఫ్ రోజురోజుకి పెరిగిపోతుందన్నారు. జగన్‌రెడ్డిపై వ్యతిరేకత గానీ తెలుగుదేశం సూపర్‌సిక్స్ పథకాలు గానీ అభివృద్ధి కోరుకునే వాళ్లుగానీ, రాజధాని కావాలని కోరుకునే వాళ్లుగానీ, చంద్రబాబు, పవన్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. మోదీ కూడా ఇక బీసి అని, ఆయన మూడోసారి దేశానికి ప్రధాని కాబోతున్నారన్నారు. ఇది బీసిలంతా గర్వపడే విషయం అని అన్నారు. మరోసారి వైసిపి వస్తే బలహీనవర్గాలు వలసపోవలిసిందేనని అన్నారు. వైసిపిపై చేస్తున్న ధర్మాపోరాటంలో యాదవులంతా భాగస్వామ్యులు అవ్వాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. యంపి లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లడుతూ ఈ 5ఏళ్లలో పల్నాడుకు సంబంధించి వరికపూడిశెల ప్రాజెక్ట్‌కు అనుమతులు తీసుకురావడం, ఆసుపత్రితోపాటు వైద్యకళాశాల, రూ 3వేల కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ ఐదేళ్లలో మా ప్రవర్తన, వ్యక్తిత్వం ఎలా ఉన్నాయో చూసి ఓటేయాలని కోరారు. ఈ ఐదేళ్ల ప్రజలకు అందుబాటులో ఉన్నారా లేదా ప్రజలకు ఏమైనా ఇబ్బందులు వస్తు దాని గురించి అవసరమైన వారితో గట్టిగా మాట్లాడారా లేదా పార్లమెంట్‌లో మన ప్రాంత సమస్యలపై గళమెత్తారా లేదా ఇవన్నీ కూడా ఈ ఐదేండ్లలో చేశారా లేదా అని బేరీజు వేసుకోవాలన్నారు. బేరీజు వేసుకున్న తరువాత ప్రత్తిపాటికి, లావుకి ఓటు వేస్తే ఈ ప్రాంతానికి ఉపయోగం ఉంటుందా లేదా అనేది గమనించాలని సూచించారు. బీసిల కోసం తెలుగుదేశం పార్టీ కొన్ని ప్రత్యేక పథకాలు మేనిఫెస్టోలోకి తీసుకువచ్చిందని, 50 సంవత్సరాలకే రూ 4వేలు ఫించన్, బీసి ఉప ప్రణాళిక కింద నిధులన్నీ వారికే ఖర్చు చేస్తామని అన్నారు. ఎస్సీ,ఎస్టీల తరహాలోనే బీసిలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామన్నారు. డెయిరీ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని హమీ ఇచ్చారు.

## బొల్లాపల్లి మండలంలో జీ.వీకి ప్రజలు బ్రహ్మరధం..

**వినుకొండ,మే5,ప్రభాతవార్త**



వినుకొండ నియోజకవర్గంలో వైకాపా ఐదేళ్ళ పాలనలో ఎమ్మెల్యేగా బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధి పని ఒక్కటైనా ఉందా అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు ప్రశ్నించారు. బొల్లాపల్లి మండలంలోని కండ్రిక గ్రామం తదితర తండాల్లో ఆదివారం ఆయన విస్తృతం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు జీ.వీకి బ్రహ్మరధం పట్టారు. గ్రామాల్లోని మహిళలు, వృద్ధులు, యువతను కూటమి మద్దతుగా నిలవాలని అభివృద్ధి చేసే నాయకులు చంద్రబాబునాయుడు అని తెదేపా కూటమికి ఓటు వేయాలని కోరారు. తెదేపా అధికారంలోకి వస్తే సూపర్ సిక్ స పథకాలు అమలు చేసి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లడుతూ బూతులు మాట్లాడే ఎమ్మెల్యే బొల్లాకు మే 13న జరగనున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జీ.వీని, ఎంపిగా కృష్ణదేవరాయులును గెలిపించుకోవడం ద్వారా గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు కృష్ణదేవరాయులు అనుమతులు తీసుకొచ్చినా జగన్ ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. అలాగే వినుకొండ నియోజకవర్గ అభివృద్ధికి బొల్లా బ్రహ్మనాయుడు ఒక్క పైసా కూడా తీసుకురాలేని అసమర్ధుడని విమరి ్శంచారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి చేయగల సమర్ధులైన నేతలు జీ.వీ, కృష్ణదేవరాయలును గెలిపించాలని అభ్యర్ధించారు.

# మూడో దశ ఎన్నికలకు ప్రచారం సమాప్తం

## రేపటి పోలింగ్‌కు సర్వం సిద్ధం



**న్యూఢిల్లీ, మే 5:** సార్వత్రిక ఎన్నికల్లోమూడో దశ ఎన్నికలకుగాను ప్రచారంనేటితో పరిసమాప్తం అయింది. రాజకీయ నాయకులు తమతమ ర్యాలీలనుంచి వెనక్కి వస్తున్నారు. పదిరాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో మంగళవారం పోలింగ్‌జరుగుతుంది. దాద్రా నాగర్ హవేలి, డయ్యూడామన్‌లలో కూడా ఇదేరోజు పోలింగ్ జరుగుతోంది. ఉత్తరప్రదేశ్‌లో హైలెవెల్ రాజకీయ యుద్ధం కొనసాగుతోంది. రోడ్‌షోలు, ఇంటింటిప్రచారాలతో పోటాపోటీ ప్రచారం చేసుకున్న అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు.మొత్తం 1351 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ప్రధానిమోడీసైతం చివరిరోజు యుపిలోనే గడిపారు. రాజకీయ ర్యాలీల్లో పాల్గొన్న మోడీ ఇట్టావా, ధౌరాహ్రా నియోజకవర్గాల్లో పర్యటించారు. సాయంత్రం అయోధ్యలో నిర్వహించే ర్యాలీతో ప్రధాని పర్యటన ముగుస్తుంది. సుగ్రీవ్‌కోట ప్రాంతం నుంచి లతాచైక్ వరకూ సాగుతుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తోపాటు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్‌సింగ్ ధామి కూడా బదౌన్ రోడ్‌షోలో పాల్గొన్నారు. కౌశాంబిలో కాంగ్రెస్‌యుపి ఇన్‌ఛార్జి అవినాష్ పాండే ర్యాలీ నిర్వహించారు. మంగళవారం పోలింగ్‌ఝురిగే నియోజకవర్గాలు సంభల్, హత్రాస్, ఆగ్రా, ఫతేపూర్‌సిక్రీ, ఫిరోజాబాద్; మైయిన్‌పురి, ఈట్టాహ్, బదౌన్, ఓవ్‌న్లా,బరేలి నియోజకవర్గాలున్నాయి. మధ్యప్రదేశ్‌లోకూడా ఎన్నికల ప్రచారం సాయంత్రం ఆరుగంటలతోముగిసింది. తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలు మూడో విడత ఎన్నికలకు వస్తున్నాయి. ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఏడు గంటలవరకూ ఈనెల ఏడో తేదీ పోలింగ్ జరుగుతుంది. ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారం ఐదు గంటలతో ముగి సింది. ఏడు పార్లమెంటరీ నియోజకవర్గాలు మూడోదశ పోలింగ్‌లోకి వచ్చాయి. పార్టీ లఅభ్యర్థులు ఓటర్లను ఇంటింటికీ కలుస్తున్నారు. మూడో దశలో గుజరాత్‌లోని గాంధీనగర్‌నుంచి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, మధ్యప్రదేశ్ గుణ నుంచి జ్యోతిరాదిత్య సింధియా, బిజెపి రెబెల్‌నేత కెఎస్ ఈశ్వరప్ప షిమోగానుంచి, మెయిన్‌పురినుంచి అఖిలేష్ సతీమణి డింపుల్ యాదవ్, విదిశానుంచి ఎంపి మాజీ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్,బారామతినుంచి సుప్రియా సూలేలు పోటీలో ఉన్నారు. మూడోదశలో బిజెపి, కాంగ్రెస్, సమాజ్‌వాది, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులమధ్యనే పోటీ ప్రధానంగా సాగనుంది.

# తండ్రికొడుకులిద్దరూ లైంగిక వేధింపుల్లో 'కింగ్'లే..



**బెంగళూరు, మే 5:** కర్ణాటకలో కలకలంరేపుతున్న ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపులకేసులో సిట్ దర్యాప్తుదిశగా కీలక అడుగులువేసింది. ప్రధాన నిందితుడు హసన్ సిట్టింగ్ ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ కోసం ఇప్పటికే లుక్‌ఔట్ నోటీసులు జారీ అయ్యాయి. ఆయన తండ్రి జెడిఎస్ ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణను అరెస్టు చేసారు. అరెస్టుకు ఒక మహిళ కిడ్నాప్‌కేసును ప్రాథమిక కారణంగా చూపించారు. రేవణ్ణ దరఖాస్తు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను బెంగళూరులోని ప్రజాప్రతినిధుల న్యాయస్థానం నిరాకరించింది. ఈ తీర్పురాగానే బెంగళూరు మాజీ ప్రధాని దేవెగౌడ నివాసంలో ఉన్న రేవణ్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు రేవణ్ణ ఇప్పటికే మహిళలపై అత్యాచారం కేసులో విచారణ ఎదుర్కొంటున్నారు. బాధితులు ఐదారు వందలమందివరకూ ఉంటారని అనుమానిస్తున్నారు. రేవణ్ణ సతీమణి భవాని రేవణ్ణకూ సిట్ అధికారులు నోటీసులు జారీచేసారు. హసన జిల్లా హోళెనరసీపురలో భావానిలేని సమయంలో మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్లు నమోదయిన కేసులో ఈ నోటీసులు జారీచేసారు. అంతకుముందు లైంగిక దౌర్జన్యాలకు గురైన బాధిత మహిళలను పోలీసులు హసనలోని రేవణ్ణ నివాసానికి తీసుకొచ్చి విచారించారు. రేవణ్ణ నివాసంలో సహాయకురాలిగా ఉంటున్న ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపడుతున్నారు. ఈకేసులో ఏ1గా రేవణ్ణ ఎ2గా ఆయన కుమారుడు ప్రజ్వల్‌రేవణ్ణ ఉన్నారు. ప్రజ్వల్‌రేవణ్ణ కేసులో విచారణ వేగవంతం చేయాలని సీఎం సిద్ధరామయ్య సిట్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే బ్లూకార్నర్ నోటీసులుజారీచేసి తక్షణమే ఆతనిని బంధించాలని ఆదేశించారు. ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించినకేసుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం సిద్ధరామయ్యకు లేఖరాసారు. బాధితుల మనుగడకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈపరిణామాలతో దేవెగౌడ మనస్థాపంతో అస్వస్థతకు గురయ్యారు. కాగా ప్రధాన నిందితుడు ప్రజ్వల్ జర్మనీ నుంచి దుబాయ్‌కి అక్కడి నుంచి హంగేరీలోని బుడాపెస్ట్‌కి వెళ్లినట్లు సిట్ గుర్తించింది. రేవన్న , ప్రజ్వల్‌ల నివాసాలలో సిట్ అధికారులు సోదాలు నిర్వహించి, పలు ఆధారాలను సేకరించారు.

## ఎన్నికల ముందు ఉగ్రదాడులన్నీ బిజెపి ఎన్నికల స్టంట్

### పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జీత్‌సింగ్ చన్ని



**అమృత్‌సర్, మే 5:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో భారత వాయుసేన కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికేవలం బిజెపి సృష్టించిన ఎన్నికల స్టంట్ అని ఎన్నికల్లో గెలిచేందుకు బిజెపి ఆడుతున్న నాటకమని పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జీత్‌సింగ్ చన్ని ఆరోపించారు. ఇవేమీ ఉగ్రదాడులు కాదని, ఇదంతా ఎన్నికల స్టంట్ అని, బిజెపికి ఎన్నికల్లో ఇలాంటివి అలవాటేనని అన్నారు. ఈదాడుల్లో ఎలాంటి నిజం లేదని బిజెపి ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నదని మాజీ సీఎం ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలుపు కోసం బిజెపి ఇలాంటి సంఘటనలు సృష్టిస్తున్నదని బిజెపి ఎన్నికల్లో గెలుపు అవకాశాలను మరింత పెంచుకునేందుకు ముందుగానే రూపొందించిన నాటకమని చన్నీ దుయ్యబట్టారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఇలాంటి స్టంట్లు ప్లేచేస్తుంటారని, ఇదేవిధంగా గత సార్వత్రిక ఎన్నికల్లో కూడా రాజకీయ స్టంట్లు జరిగాయని గుర్తుచేసారు. జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్‌జిల్లాలో వాయుసేన కాన్వాయ్‌పై జరిగినదాడిలో ఒకరు మృతిచెందగా నలుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. తీవ్రగాయాలపాలయిన వారిలోకూడా ఒకరిపరిస్థితి విషమంగా ఉందని వాయుసేన వర్గాలుతెలిపాయి. దాడి తర్వాత ఉగ్రవాదులు అడవుల్లోకి పారిపోయినట్లుతెలుస్తోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఈ దాడిని ఖండించారు. పిరికిపందల చర్యగా అభివర్ణించారు.

# నిజ్జర్ హత్యకేసు దర్యాప్తు వేగవంతం

## కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో



**టొరంటో, మే 5:** కెనడాలో చట్టబద్ధమైన పాలన ఉందని ఆదేశ ప్రధాని జస్టిన్‌ట్రూడో అన్నారు. తమ దేశం స్వతంత్ర బలమైన న్యాయవ్యవస్థను కలిగి ఉందన్నారు. తమ పౌరులను రక్షించడమే ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకేసులో ముగ్గురు నిందితుల అరెస్టు వ్యవహారంపై స్పందించారు. ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోందని ట్రూడో తెలిపారు. కెనడాలో ఉన్నప్రతి వ్యక్తికి భద్రతతో జీవించే హక్కు ఉందన్నారు. వివక్షా పూరిత హింసాయుత వాతావరణం నుంచి రక్షణ వారి హక్కు అని వ్యాఖ్యానించారు. నిజ్జర్‌వ మృతి తర్వాత కెనడాలోని ఒక వర్గం అభద్రతతో జీవిస్తోందని చెప్పారు. నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ గత ఏడాది సెప్టెంబరులో ట్రూడో చేసిన నిరాధారారోపణలు తీవ్ర దుమారానికి దారితీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇరుదేశాలు మధ్య సంబంధాలు క్షీణించాయి. తాజాగా నిజ్జర్ కేసులో భారత్‌కు చెందిన ముగ్గురునిందితులు కరణ్‌ప్రీత్‌సింగ్ కమల్‌ప్రీత్‌సింగ్, కరణ్‌బ్రార్‌ను కెనడా పోలీసులు అరెస్టుచేసారు. ముగ్గురు నిందితులకు పాక్‌లోని ఐఎస్‌ఐతో సంబంధాలున్నట్లు భారత్ అనుమానిస్తోంది. కొంతమంది గ్యాంగ్‌స్టర్లు కెనడాలో ఉంటూ భారత్‌లో తమ నేరాలను కొనసాగిస్తున్నారు. ఎన్‌ఐఎ నిందితులుగా ఉన్న చాలా మంది ఆదేశంలో స్థిరపడినట్లు పలు సందర్భాల్లో బహిర్గతం అయింది. భారత వ్యతిరేక, ఖలిస్థానీ అనుకూల కార్యకలాపాలు సాగించేందుకు వారికి పాక్ ఐఎస్‌ఐనుంచి నిరంతరంనిధులు అందుతున్నట్లు సమాచారం. దీనిగురించి పలుసార్లు అనేకాధారాలు ఇచ్చినా కెనడా ప్రభుత్వం కానీ అక్కడి పోలీసులనుంచి కానీ ఎలాంటి మద్దతు రాలేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తాజా కేసులో మాత్రం ఎలాంటి ఆధారాలు లేకుండానే భారతప్రభుత్వంపై కెనడా నిందలువేస్తోంది. ఖలీస్థాన్ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యకు సంబంధించి జరుగుతున్న పరిణామాలు త్వరలో ఎన్నికలు జరిగే కెనడాలోని అంతర్గత రాజకీయాల కారణంగా తలెత్తుతున్నవని విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్ అన్నారు. వాటిల్లో భారత్‌కు ఎలాంటి సంబంధంలేదన్నారు. ట్రూడో తరచూ భారత్‌ను విమర్శిస్తుండటంపై ఆయన పైవిధంగా వ్యాఖ్యలు చేసారు.

## ప్రాణాలు హరించిన సోషల్‌మీడియా పోస్టు



**క్విటో(ఈక్వెడార్), మే 5:**ఇన్‌స్టాగ్రామ్‌లో పాపులర్ అయిన హీరోయిన్‌కు ఆమెచేసిన పోస్టే ఆమెకు ప్రాణాలకు ముప్పుతెచ్చింది. తనకోసం గాలిస్తున్న హంతకులకు చిరునామా ఇచ్చినట్లయింది. కొద్దిసేపట్లోనే ఆమెపై దుండులు కాల్పులు జరిపారు. ఈ ఘటన ఈక్వెడార్‌లోజరిగింది. అత్యంత నాటకీయంగా మోడల్ లాంటిపరాగా గోయ్‌బురో హత్యకు దురైంది.లాండీ పరాగా ఈక్వెడార్‌లోని ఓ రెస్టారెంట్‌లో భోజనంచేస్తున్న ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. దాంతో ఆమోడల్‌ను చంపడానికికాపుకాసిన ఇద్దరు దుండగులు ఆపోస్టుద్వారా ఆమె ఎక్కడ ఉన్నదీ తెలుసుకున్నారు. వెంటనే ఆరెస్టారెంట్‌కు చేరుకున్నారు. లాండీ తన స్నేహితుడితో మాట్లాడుతుండగా దుండగులు తుపాకులతో లోపలికి ప్రవేశించి ఆమెపై కాల్పులుజరిపారు. దీనితో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈఘటనకు సంబంధించినదృశ్యాలు సిసి కెమేరాలో రికార్డు అయ్యాయి. లాండీ పరాగా మిస్ ఈక్వెడార్ కంటెస్టెంట్. ఆమె మాదకద్రవ్యాల డీలర్ లియోనార్డో నోరెరోతో అఫైర్ ఉన్నట్లు సమాచారం. గత ఏడాది జైలులో జరిగిన ఓ ఘటనలో ఆతడుప్రాణాలు కోల్పోయాడు. నోరెరో భార్య ఈ హత్యకు కుట్రపన్నినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



## బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు 70 మంది మృతి,

### 70వేలమంది నిరాశ్రయులు

**బ్రాసిలియా, మే 5:** భారీ వర్షాలు బ్రెజిల్‌ను ముంచెత్తాయి.భారీకుంభ వృష్టి కాస్తా వరదల రూపంలో బ్రెజిల్‌ను ముంచెత్తుతున్నాయి. దేశ దక్షిణప్రాంతంలోని రియోగ్రాండ్ డి సుల్‌రాష్ట్రం అతలాకుతలం అయింది. సుమారు60 మంది మృతిచెందారు. మరో 70 మందివరకూ గల్లంతయ్యారు.సుమారు 70వేలమంది నిరాశ్రయులయ్యారు. వారందరినీ పునారావాస కేంద్రాలకు తరలించారు.గత 80ఏళ్లలో ఈస్థాయిలో వరదలు ముంచెత్తడం ఇదే తొలిసారి అని అక్కడి వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ ఏడాది బ్రెజిల్‌ను కుదిపేసిన నాలుగో విపత్తు ఇది. జులై సెప్టెంబరు, నవంబరులోనూ వరద లవల్ల 75 మంది మృత్యువు పాలయ్యాయరు. తాజాగా కొన్ని ప్రాంతాల్లో నమోదయిన వర్షపాతం 150 ఏళ్లనాటిరికార్డు స్థాయిని దాటిందని బ్రెజిల్ జియోలాజికల్ సర్వీస్ వెల్లడించింది. చాలాప్రాంతాల్లో తాగునీటి విద్యుత్ సమాచార వ్యవస్థలు స్తంభించిపోయాయి.

ఫలితంగా ఆయా ప్రాంతా ల్లో పరిస్థితిని అంచనావేయడం కష్టంగా మా రింది. ప్రభుత్వం పెద్దఎత్తున సహాయక చర్యలు చేపట్టింది. సైన్యాన్ని రంగంలోకి దించింది.

# నేను కూడా స్కూలులో బెత్తం దెబ్బలుతిన్నా..!

## బాల్యం గుర్తుచేసుకున్న సుప్రీం సిజెఐ

**ఖాట్మండు, మే 5:** పాఠశాలల్లో చిన్నారులపై ఉపాధ్యాయులు చేయిచేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. కానీ కొన్నేళ్లక్రితం విద్యనభ్యసించిన వారికి మాత్రం ఇది సాధారణమేనని భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ చెప్పారు. తాను కూడా చిన్నప్పుడు పాఠశాలలో బెత్తం దెబ్బలు తిన్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించడం గమనార్హం. ఆరోజును ఎప్పటికీ మరిచిపోలేనని తెలిపారు. జువైనల్‌జెస్టిస్ అంశంపై నేపాల్‌లో జరిగే సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తన బాల్యం గుర్తుచేసుకున్నారు. పిల్లలతో ఉపాధ్యాయుల ప్రవర్తనా విధానం వారి మనసుపై లోతైన ప్రభావం చూపిస్తుందని అదివారికి జీవితాంతం గుర్తుండిపోతుందని జస్టిస్ డివైచంద్రచూడ్ అన్నారు. తాను ఐదవ తరగతి చదువుతున్న రోజుల్లో జరిగిన సంఘటనను గుర్తుచేస్తూ ఆసమయంలో క్రాఫ్ట్ నేర్చుకుంటున్నానని, అసైన్‌మెంట్ కోసం అవసరమైన సైజుగల సూదులను తీసుకురాలేదు. ఈ విషయం తెలుసుకుని మా టీచర్‌నాపై ఆగ్రహం వ్యక్తంచేసారు. బెత్తంతో నాచేతిపై బలంగా కొట్టారు. చేతిపై కొట్టకుండా మరెక్కడైనా కొట్టమని ఎంతో వేడుకున్నా. దెబ్బలకు నాకుడి చేయి కందిపోయింది. అవమానంతో పది రోజులవరకూ ఎవరికీ చేతిని చూపించుకోలేదని అన్నారు. కొంతకాలంతర్వాత గాయం నయమైందని, కానీ ఆసంఘటన నాపై ఎంతోప్రభావం చూపించిందని, ఇప్పటికీ ఏదైనా పని చేస్తున్నపుడు గుర్తుకు వస్తున్నదన్నారు. చట్టపరమైన సంఘర్షణల్లో చిక్కుకున్న బాలల బలహీనతలు ప్రత్యేక అవసరాలను గుర్తించాలన్నారు. ముఠాల ద్వారా చిన్నారులు నేరకార్యకలా పాల్లోకి బలవంతంగా వెళుతున్న విషయాన్ని పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. దృష్టిలోపం ఉన్న పిల్లలతో వ్యవస్థీకృత నేర బృందాలు ఎలా బిక్షాటన చేయిస్తున్నాయో చూస్తూనే ఉన్నామని యుక్తవయసు పిల్లలు దివ్యాంగులకు కూడా ఈ ముప్పు ఉందని అన్నారు.



# నిద్రపోయిన స్టేషన్‌మాస్టర్.. నిలిచిపోయిన ఎక్స్‌ప్రెస్ రైలు!

**లక్నో, మే 5:** విధుల్లో ఉన్న స్టేషన్‌మాస్టర్ నిద్రలోకి జారుకోవడంతో సిగ్నల్ లేక ఓ ఎక్స్‌ప్రెస్ రైలు దాదాపు అరగంటపాటు నిలిచిపోయింది. ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా సమీపంలోని ఉడిమోర్ జంక్షన్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. అధికారుల వివరాల ప్రకారం పట్నా–కోటా మధ్య రాకపోకలు సాగించే ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 3న ఉడిమోర్ జంక్షన్ చేరుకుంది. అయితే.. అప్పటికే అక్కడున్న స్టేషన్‌మాస్టర్ నిద్రలోకి జారుకున్నాడు. మరోవైపు గ్రీన్‌సిగ్నల్ లేకపోవడంతో రైలును లోకోపైలట్ అక్కడే నిలిపేశాడు. స్టేషన్‌మాస్టర్‌ను మేల్కొలిపేందుకు అనేక సార్లు హారన్ కొట్టినట్లు సమాచారం. అప్పటికే రైలు అక్కడ దాదాపు అరగంటపాటు నిలిచిపోవడంతో ప్రయాణికులు అసహనానికి గురయ్యారు. విధుల్లో నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణించిన ఆగ్రా డివిజన్ రైల్వే అధికారులు.. స్టేషన్ మాస్టర్ నుంచి వివరణ కోరారు. అనంతరం తగు క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఆగ్రా రైల్వే డివిజన్ పిఆర్‌ఓ ప్రశస్తి శ్రీవాస్తవ ఓ వార్తా సంస్థకు తెలిపారు. స్టేషన్‌మాస్టర్ తన తప్పును అంగీకరించాడని, తప్పిదానికి క్షమాపణ చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. తన తోపాటు డ్యూటీలో ఉన్న పాయింట్‌మెన్ ట్రాక్ తనిఖీకి వెళ్లడంతో.. తాను స్టేషన్‌లో ఒంటరిగా ఉన్నట్లు తెలిపాడని వెల్లడించాయి.



# 'పోల్' పదనిసలు



అయోధ్యలో ప్రధాని రోడ్‌షో సందర్భంగా ఆయన కటౌట్లు, సిఎం ఆదిత్యనాథ్ కటౌట్లతో రోడ్లన్నీ నిండిపోయిన దృశ్యం

## నియోజకవర్గ ఓటర్లకు డిగ్గీరాజా లేఖ



**న్యూఢిల్లీ, మే 5:** దిగ్విజయ్‌సింగ్ తాజాగా సోషల్ మీడియా ఎక్స్ హ్యాండిల్‌లో రాజ్‌గఢ్ ప్రజలకు భావోద్వేగ లేఖ రాశారు. దానిలో ఆయన నేను నా తండ్రి మరణించాక ఇంజనీరింగ్ పట్టా పుచ్చుకుని రాజ్‌గఢ్ వచ్చాను. నాడుఇక్కడి ప్రముఖుడు కస్తూర్ చంద్‌జీ కఠారీని కలుసుకున్నాను. అప్పుడు ఆయన నాతో ప్రతి వ్యక్తి జీవితంలో 12 లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు. కుటుంబాన్ని పోషించేంతటి సంపాదన ప్రతి వ్యక్తికి అవసరమని అలాగే పొదుపు చేయాలని, నగలు కొనుగోలు చేయాలని ఆయన తెలిపారు. సొంత ఇంటిని నిర్మించుకోవాలని, ఇవన్నీ సమకూరితే అదృష్టవంతుడివని, అప్పుడు పేరు సంపాదించుకోవాలని వివరిం చారు. నా 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాగే ప్రయత్నించాను. అందులో నేను ఎంతవరకుసక్సెస్ అయ్యానో నేనే అంచనా వేయలేను. సామాన్యులు మాత్రమే అలా చేయగలరు. ఇవి నా జీవితంలో చివరి ఎన్నికలు. వీటిలో నేను ఎంతవరకు విజయం సాధిస్తానో మీరే నిర్ణయించాలి అని పేర్కొ న్నారు. మే 7వ తేదీన రాజ్‌గఢ్ లోక్‌సభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. దిగ్వి జయ్‌సింగ్ 10 ఏళ్ల పాటు మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రిగా ఉన్నారు. 1980, 90వ దశకంలో రాజ్‌గఢ్ నుండి పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించారు. ఇప్పుడు మూడు దశాబ్దాల తర్వాత తన సొంత ప్రాంతం నుంచి ఎన్నికల బరిలో దిగారు. ఈ ఎన్నికలు దిగ్విజయ్ సింగ్‌ప్రతిష్టకే కాదు, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ భవిష్యత్తుకు కూడా కీలకం కానున్నాయి.

## ఓట్ల కోసం కాంగ్రెస్ నిప్పుతో చెలగాటం: రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ, మే 5:** ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ హిందూ, ముస్లింల మధ్య చీలిక తీసుకొచ్చి నిప్పుతో చెలగాటమాడుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీలో పస లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నేతలు హిందూ, ముస్లిం మధ్య చిచ్చుపెడుతున్నాని దుయ్యబట్టారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్ కుయుక్తులు పన్నుతోందని, రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు. ముస్లింలను కాంగ్రెస్ కేవలం ఓటుబ్యాంక్‌గా పరిగణిస్తోందని దుయ్యబట్టారు. కేవలం ప్రభుత్వాలను ఏర్పాటుచేసేందుకు కాదు దేశాన్ని నిర్మించేందుకు రాజకీయాలను సాధనంగా చేసుకోవాలన్నారు. రాహుల్‌గాంధీలో ఏ మాత్రం ఫైర్ లేకున్నా, కాంగ్రెస్ మానరతం నిప్పుతో చెలగాటమాడుతోంద న్నారు. ప్రజల్లో భయోత్పాతం సృష్టించేందుకు కాంగ్రెస్ హిందూ, ముస్లింకార్డును ప్రయోగి స్తోందని ఆరోపించారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్‌నేతలు కోరుకుం టున్నారని విమర్శించారు. అధికారంలోకి వస్తే వారసత్వ పన్ను విధించాలని కాంగ్రెస్ యోచిస్తోందని ఆరోపించారు. అదే జరిగితే దేశంలో ఆర్థిక మాంద్యం తలెత్తుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్జెంటీనా, వెనిజులా దీన్ని అమలుచేసి తీవ్ర పరిణా మాలు ఎదుర్కొన్న విషయం మరువరాదని అన్నారు. ఇదే జరిగితే భారత్ పట్ల పెట్టుబ డిదారుల విశ్వాసం సన్నగిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370 సీట్లను సాధిస్తుందని ఎన్డీయే 400 స్థానాలకుపైగా విజయం సాధిస్తుందని రాజ్ నాథ్ ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్రమంత్రి స్మృతి ఇరానీని ఓడిస్తా: కిశోరిలాల్‌శర్మ



**అమేథి, మే 5:** యుపిలోని అమేథినుంచి బరిలోకి దిగిన కిశోరిలాల్‌శర్మ నియోజకవర్గంలో తాను కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని ఓడిస్తానని అన్నారు. అమేథినుంచి పోటీచేయడమనేది అధిష్టానం నిర్ణయం. నేను స్మృతి ఇరానిని ఓడించడం ఖాయం అని ఇదినేను చేస్తున్న కీలకప్రకటన అని కిశోరిలాల్ చెప్పారు. 1983లో యూత్‌కాంగ్రెస్ ద్వారా తాను ఇక్కడకు వచ్చినట్లు చెప్పిన కిశోరి స్వచ్ఛమైన రాజకీయ నాయకుడినని అన్నారు. లూథియకుకు చెందిన శర్మ 1983లో రాజీవ గాంధీతోకలిసి పనిచేయడంతో రాజకీయాల్లోకి వచ్చారు. 1991లతో రాజీవ్‌గాంధీ తర్వాత అతను కెప్టెన్ సతీష్‌శర్మతో కలిసి అమేథిలో పనిచేసారు. తర్వాత సోనియా గాంధీ 1999లో అమేథినుంచి తొలిసారి ఎన్నికల్లో పోటీచేసినపుడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కొనసాగారు. కొంతకాలం తర్వాత ఆయన రాయ్‌బరేలి, అమేథి రెండింటికీ ఇన్‌ఛార్జిగా పనిచేసారు.

గాంధీయేతర కుటుంబసభ్యుడిగా అమేథి నుంచి రెండోసారి పోటీకి వచ్చారు. గతంలో కాంగ్రెస్ సీనియర్‌నాయకుడు కెప్టెన్ సతీష్ శర్మను ఆస్థానానికి నియమించింది. 1970, 1990లలో కొన్నేళ్లు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినప్పటినుంచి 2019లో రాహుల్ గాంధీ ఓడిపోయేవరకూ అమేథి కాంగ్రెస్‌కు కంచుకోటగా నిలిచింది. ఈ సారి జరిగే ఎన్ని కల్లో ఎవరు గెలుస్తారనేది జూన్ నాలుగవ తేదీ తేలిపోతుంది.

## పెరోల్‌పై వచ్చి జెడియు అభ్యర్థికి మద్దతుగా భారీ ర్యాలీ



**పాట్నా, మే 5:** జైలుశిక్షపడిన ఎమ్మెల్యే బీహార్‌లో నితీష్‌కుమార్ పార్టీ అభ్యర్థికోసం పెరోల్‌పై వచ్చి మరీ మెగా రోడ్‌షో నిర్వహించాడు. 15రోజుల పెరోల్‌పై వచ్చిన ఆ మాజీ ఎమ్మెల్యే ఎకా ఎకీ ర్యాలీలో పాల్గొని జెడియు నేతకు బలం ఇచ్చాడు. అనంత్ కుమార్‌సింగ్‌ను బీహార్‌లో అందరూ ఛోటే సర్కార్‌అని పిలుస్తారు. మోకామా నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. పాట్నాలోని బియోర్‌సెంట్రల్‌జైలునుంచి ఆదివారం ఉదయమే విడుదలయ్యారు. ఆయనకు స్వాగతం చెప్పేందుకు భారీ ఏర్పాట్లుచేసారు. పూలవర్షం కురిపిస్తూ డప్పువాయిద్యాలతో మారుమోగించారు. పెద్దసంఖ్యలోకార్లుకూడా ఆయనకు కాన్వాయ్‌గా వచ్చాయి. సబ్నీమా గ్రామం నుంచి ప్రారంభించిన రోడ్‌షో బార్హ్ అసెంబ్లీ నియోజకవర్గంవరకూ సాగింది. ముంగేర్ జెడియు అభ్యర్థి లలన్‌సింగ్‌కు మద్ద తుగా ఆయనర్యాలీ నిర్వహించారు. మో కామా, బార్హ్ అసెంబ్లీనియోజకవర్గాలు ముం గేర్ లోక్‌సభ స్థానంలోనే ఉన్నాయి. ర్యాలీలోఛోటే సర్కార్ తన కారుదిగిన వెంటనే భారీ స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ఆయనకు మద్దతుగా నినాదాలుచేసారు. లలన్‌సింగ్‌కు సైతం ఈ ర్యాలీలో పెద్దపెట్టున నినాదాలు చేసారు. జైలుశిక్ష పడిన ఈ నాయకుడికి జేజేలు పలికేందుకు భారీ ఎత్తున తరలివచ్చిన జనం గంటలకొద్దీ వేచి ఉన్నారు. 2020లో ఆర్జేడి టికెట్‌పై ఎమ్మెల్యేనయగా గెలిచారు. ఆయుధాల కేసులో ఆయనకు శిక్షపడింది. పదేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు.

6-5pg6exHMNWJQE.qxd:6-5pg6exHMNWJQE.qxd 01/01/01 8:05 AM Page 1



# పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాలి

- మల్లయ్యకొండను కరిగించేశారు - భూచట్టాన్ని రద్దు చేస్తా
- ప్రజాగళం అంగళ్లు సభలో చంద్రబాబునాయుడు



**కురబలకోట, మే 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైకో జగన్‌ను, జిల్లాలో పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయ సమాధి చేయాల్సిన సమయం వచ్చిందని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళు బస్టాండులో ఆదివారం ప్రజాగళం ఎన్నికల ప్రచారసభలో ఆయన బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డితో కలసి ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అందరికి భయాందోళనలు కలిగించే భూ చట్టాన్ని రద్దు చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఒక్క అవకాశం ఇస్తే నియంతలా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేశావని జగన్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు మద్య సిఎం ఓ ట్రస్టి మాత్రమే నియంతలా వ్యవహరించి ప్రజల హక్కులను హరించేశావని ఆరోపించారు. రాష్ట్రంలో ఇడుపుల పాయ, లేపాక్షి, నాలెడ్జ్‌హబ్, కాకినాడ తదితర ప్రాంతాల్లో వేలాది ఎకరాలు కబ్జాకు పాల్పడి హస్తగతం చేసుకొన్నారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే తిరిగి స్వాధీనంచేసుకొంటామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రాన్ని మద్యం, ఎర్రచందనం, గంజాయి, మైనింగ్ తదితర వనాలను దోచుకొని జిల్లా మంత్రి పెద్దిరెడ్డి, ముఖ్యమంత్రి జగన్ వాటాలు పంచుకొన్నారని ఆరోపించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో భూకబ్జాలు, ఇసుక అక్రమ రవాణా వైసిపి మూకల అల్లర్లు, దౌర్జన్యాలతో జరగనున్న ఈ ఎన్నికల్లో ప్రజలను భయాభ్రాంతులకు గురిచేసి ఓటుహక్కుకు ప్రజలను దూరం చేయాలన్న వైసిపి కుతంత్రాలకు ఈసి ప్రతి పోలింగ్ బూతుల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. బాబాయ్ వివేకానందరెడ్డి హత్యకేసును ఇంతవరకు తేల్చలేదని దుయ్యబట్టారు. ఎర్రచందన స్మగ్లర్లకు టికెట్టు ఇచ్చిన ఘనత వైసిపికే దక్కిందన్నారు. కడప జిల్లాలోని గండికోట నుంచి హంద్రీనీవాకు సమాంతర కాలువ పని కాంట్రాక్టు కోసం పేదల భూములు లాక్కొన్నారని ఆక్షేపణ కోసం అంగళ్ళుకు వస్తే నాపై దాడికి పాల్పడి 600మంది కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. తాను పదే పదే అంగళ్ళుకు వస్తానని అడ్డు వస్తే సైకిల్‌తో తొక్కిస్తానని స్పష్టం చేశారు. వైసిపి కబంద హస్తాల్లో బలిపశువులు కావద్దని వారిని తరిమికొట్టే సమయం ఆసన్నమైందని చంద్రబాబు తెలిపారు. ఈ సభలో రాజంపేట బిజెపి అభ్యర్థి నల్లారికిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డిలు పాల్గొని ప్రసంగించారు.

# దుర్గమ్మ సేవలో సీనియర్ పోలీస్ అధికారి క్రాంతిరాణా టాటా



క్రాంతిరాణా టాటా దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 5, ప్రభాత'వార్త' :** బెజవాడ దుర్గమ్మను సీనియర్ పోలీస్ అధికారి క్రాంతిరాణా టాటా సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

**- భక్తుల విరాళాలు:** దుర్గమ్మ ఆలయ బంగారు తాపడానికి డోనర్‌సెల్‌కు ఆదివారం విజయవాడకు చెందిన యార్లగడ్డ లక్ష్మీ చారుమతి, కుటుంబ రాజేశ్వరరావులు రు.1లక్ష విరాళాన్ని అందించారు. అలాగే నిత్యాన్నదా పథకానికి విజయవాడకు చెందిన ఎస్‌బివి రామగుప్త, ఆయన కుటుంబసభ్యులు రు.1,001,116ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలందించారు.

**- సూర్యోపాసనతో లోకసంక్షేమం:** దుర్గమ్మ ఆలయంలో లోకసంక్షేమార్థం సూర్యోపాసన పూజలు ఆదివారం నిర్వహించారు. అరుణ పారాయణ, ఆదిత్యహృదయం పఠిస్తూ ద్వాదశాదిత్య పూజలను నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

**- భక్తుల రద్దీ:** దుర్గమ్మదర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిత్యోత్సవాలైన ఖడ్గమాలార్చన, సుప్రభాతం, శాంతికళ్యాణం, శ్రీచక్రనవణార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం లలో పాల్గొన్నారు.

**- అలరించిన ధర్మపథం:** కళాశ్రీ డాన్స్ అకాడమి కి చెందిన కూచిపూడి నృత్యకారులు దుర్గమ్మను నృత్యశౌరభాలతో అలరించారు. మహాగణపతి, శరణం భవ, విన్నపాలు, భావములోన, భో శంభో, భరతవేదముల, కొండలలో నెలకొన్న, దేవిశృతి, ముద్దుగారే యశోద, అకిలాండేశ్వరి అంటూ సాగిన కీర్తనలకు అద్భుతనృత్య విన్యాసంతో వీక్షలకులను అలరించారు.

# ఎన్‌డిఎ కూటమి అభ్యర్థులను గెలిపించే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రజలదే

- ముస్లిం మైనార్టీ రిజర్వేషన్లకు తెలుగుదేశం పార్టీ హామీ
- మన భూములపై హక్కు లేకుండా చేయాలని జగన్ కుట్ర
- అనంతపురం ప్రజాగళంలో చంద్రబాబునాయుడు

**అనంతపురం అర్బన్, మే 05 ప్రభాతవార్త** రాష్ట్రంలో వచ్చేది ఎన్‌డిఏ ప్రభుత్వమేనని కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలందరూ కూటమి అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆదివారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ప్రజలనుద్దేసించి మాట్లాడుతూ రా ష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను సర్వనాశనం చేసిన ఘనత సైకో జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. కావున ప్రజలు అభివృద్ధి దిశగా అడుగులు వేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. దుర్మార్గుడు జగన్‌రెడ్డిని శాశ్వతంగా ఇంటికి పంపాలని కోరారు. మూడు రాజధానుల పేరుతో అమరావతిని విధ్వంసం చేశాడన్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని ఆరోపించారు. ఎన్నికల తరువాత కేంద్ర సహకారంతో అమరావతిని రాజధానిగా చేసి రాష్ట్రాన్ని నెంబర్ 1 గా నిలబెట్టే బాధ్యత నాదన్నారు. ప్రజల జీవనాడి అయిన పోలవరాన్ని విధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం పూర్తి చేసే బాధ్యత నాదన్నారు. అనంతపురం జిల్లాలో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశాడా అని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే సూపర్ సిక్స్ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పేదరికం లేకుండా చేయడమే తన ధ్యేయమన్నారు. డ్వాక్రా సంఘాలకు పది లక్షల రుణాలందించి లక్షాధికారులను చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఐదేళ్ళలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేస్తామని హామీ ఇచ్చారు. అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా మార్చి రైతాంగాన్ని పరుగులు పెట్టించే బాధ్యత నాదేనన్నారు.

కావున రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ వైసీపీ ప్రభుత్వాన్ని ఓడించే బాధ్యత తీసుకోవాలని సభాముఖంగా కోరారు. రాష్ట్రానికి పట్టిన శని మే 13వ తేదీతో తొలగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ 1 స్థానంలో నిలబెట్టే వరకూ విశ్రమించనన్నారు.

ప్రజాగళం సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో జనం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎంఎల్ఏ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం మాజీ ఎంఎల్ఏ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జనసేన జిల్లా అధ్యక్షుడు టి.సి.వరుణ్, జిల్లా బిజెపి అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, తదితర తెలుగుదేశం, జనసేన, బిజెపి అగ్రనేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును తిరస్కరించరాదు

స్పాట్‌లోనే ఫార్మ్ 12ను స్వీకరించి ఓటు హక్కును కల్పించండి

జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

**సచివాలయం. మే 5. ప్రభాతవార్త:** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్‌లోనే ఫార్మ్ 12ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం 12ను సకాలంలో సమర్పించలేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేక పోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి, ఓటరు ఓటు హక్కును తిరస్కరించరాదన్నారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1మే 2024 లోపు ఫారమ్ 12ను సమర్పించలేకపోతే ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫార్మ్ 12 సమర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించు కొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు.

ఈ నెల 7 మరియు 8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటేషన్ కేంద్రాలు పని చేస్తాయన్నారు. ఉద్యోగులకు

మంజూరు చేసిన స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను సద్వినియోగం చేసుకుంటూ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటీ సెంటర్ ఓటు హక్కు అవకాశాన్ని వినియోగించు కోవచ్చునన్నారు.

# అనంతపురం డిఎస్పీపై బదిలీ వేటు

- యాక్షన్ కమిషన్‌పై విమర్శలు - 2 కోట్లు టిడిపి అభ్యర్థి నుంచి పట్టుకున్నందుకే బహుమానమా?

**అనంతపురం, మే 5 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం అర్బన్ డిఎస్పీ జి.వీర రాఘవరెడ్డిపై ఎలెక్షన్ కమీషన్ బదిలీ వేటు వేయడం విమర్శలకు తావిస్తోంది, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా, డిఎస్పీగా ఆయా స్థానాల్లో గతంలో చక్కని విధులను నీతి నిజాయితీతో నిర్వహించి మంచి పేరు సంపాదించుకున్నారు. శాంతి భద్రతలను ప రిరక్షించడంలో డిఎస్పీ జి.వీరరాఘవరెడ్డికి మంచి గుర్తింపు వుంది. ఈ నేపథ్యంలో ఆదివారం డిఎస్పీ వీరరాఘవరెడ్డిని బదిలీ చేస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోవడం ప్రజల్లో విమర్శలకు తావిస్తోంది. ఇటీవల ఒక టిడిపి అభ్యర్థికి సంబంధించి దాదాపు రెండు కోట్ల రూపాయలను ప్రత్యేక వాహనాల్లో తరలిస్తుంటే అనంతపురం డిఎస్పీ వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి డబ్బు పట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సంఘటన రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో ఇటీవల అనంతపురం పట్టణంలో ఒ వైసీపీ నాయకునిపై టిడిపి వర్గీయులు అందరూ చూస్తుండగానే హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనను పురస్కరించుకొని అనంతపురం నగరంలో శాంతి భద్రతలను కాపాడేందుకు, ఈ హత్యాయత్నం సంఘటనకు బాధ్యులైనవారిపై డిఎస్పీ వీరరాఘవరెడ్డి నేతృత్వంలో పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకొని ఈ సంఘటనలను దృష్టిలో ఉంచుకొనితెలుగుదేశం, సిపిఐ నాయకులు వేర్వేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. డిఎస్పీ వీర రాఘవరెడ్డిని బదిలీ చేయాలని వారు కోరారు. ఈ నేపథ్యంలో అనంతపురం డిఎస్పీ వీర రాఘవరెడ్డి, రాజచోటి డిఎస్పీ మహబూబ్‌ను ఎన్నికల విధుల నుంచి తప్పిస్తూ రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆదివారం ఆదేశాలివ్వడం చర్చనీయాంశంగా మారింది, మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న డిఎస్పీ వీర రాఘవరెడ్డిని బదిలీ చేయడం ఏమిటని అది ఎంతవరకూ సమంజసమని సామాన ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారు.

# 'జగ్గయ్యపేట' గెలుపెవరిదో సుస్పష్టంగా తెలిసిపోతోంది

**జగ్గయ్యపేట, మే 5, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు సింహద్వారంగా, తెలంగాణా నుండి ఆంధ్రా ప్రవేశానికి 12 సరిహద్దులు కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గంలో ఎన్నికలవేడి రోహిణీకార్తె ఎండవేడిని మించి సెగపెడుతోంది. ఎప్పటిలాగే ఈదఫా నాల్గవ సారి కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి సిట్టింగ్ ఎంఎల్ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, తెలుగుదేశం పార్టీ నుండి టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రధాన అభ్యర్థులుగా మళ్ళీ తలపడుతున్నారు. అయితే 2019 ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తారని గంపెడాశపెట్టుకున్న తెలుగుదేశం పార్టీ తాతయ్యకు ఓటమి తప్పలేదు. వరుసగా 1999, 2004 ఎన్నికల్లో విజయం సాధించిన సామినేని ఉదయభాను కూడా 2009లో హ్యాట్రిక్ విజయం సాధిస్తారే ఆశలకు నాడు తెలుగుదేశం పార్టీ గండి కొట్టింది. అలాగే చరిత్ర పునరావృతం అయినట్లు 2009, 2014 ఎన్నికల్లో విజయం సాధించిన టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ 2019లో పరాజయం చెందారు. ప్రస్తుతం 70+ వయసులోవున్న ఉదయభాను, అలాగే 60+లోవున్న రాజగోపాల్ ఈఎన్నికలను తమ ఉనికికి అత్యంత ప్రతిష్టాత్మకంగా, గెలుపు తప్పనిసరిగా పరిగణించారు. మండుటెండలను ఖాతరు చేయకుండా కాళ్ళకు చక్రాలు కట్టుకుని తిరిగిన చందాన నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి మండలం, పెనుగంచిప్రోలు మండలం, నందిగామ మండల పరిధిలోని ఏటిపట్టె 10 గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ముమ్మరంచేశారు. పలు గ్రామాల్లో ప్యాకేజ్‌స్టార్స్ తమ ప్రాభవాన్ని సొమ్ముచేసుకుంటున్న వైనాల గురించి ఆయా గ్రామాల్లో రచ్చబండ చర్చలు జరుగుతూనే



శ్రీరాం రాజగోపాల్ (తెలుగుదేశంపార్టీ)



సామినేని ఉదయభాను (వైఎస్ఆర్‌సిపి)

ఉన్నాయి. గ్రామస్థాయి నాయకుల అనుయాయుల ఓట్ల కోసం ఈవిధమైన ఎన్నికల అనుబంధాల విషయాలు బహిరంగ రహస్యాలే. తాను చేసిన అభివృద్ధిని, ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయండి అంటూ వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి ఉదయభాను సవాల్ చేస్తూ తన అనుభవాలతో కూడిన రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు తంటాలు పడుతున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా రంగంలోవున్న శ్రీరాం రాజగోపాల్ చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు, తాను దశాబ్దకాలంలో ఎంఎల్ఏగా ఉండగా చేపట్టిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల గురించి ప్రజల మన్ననలతో ఓట్లు సాధించేందుకు మల్లగుల్లాలు పడుతున్నారు. అయితే టిడిపిలో ఒక వర్గంలో నెలకున్న ఆధిపత్య ధోరణి రాజగోపాల్‌కు ప్రతికూలంగా పరిణమిస్తుందనే భావన వైఎస్ఆర్‌సిపి వారికి కొంత ఊరట కలిగిస్తున్నట్లు నాయకులు, కార్యకర్తల మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతోంది. ఈవిషయాన్ని అసలు పరిగణలోకి తీసుకునే అవసరమే లేదన్న అభిప్రాయం టిడిపిలోని పలువురు రాజగోపాల్ అనుయాయులతోపాటు రాజగోపాల్ సోదరుల నుండి వ్యక్తం అవుతుంది. ఓటమికి దారితీసే అవకాశాలున్నాయనే అస్పష్ట సమాచారం కొంత కలవరపెడుతుండగా ఈలోటును ఓటుకు నోటు పరిష్కరిస్తుందనే అభిప్రాయాలకు మొగ్గుచూపుతూ ఆదిశగా కూడా రెండు ప్రధాన పార్టీలు రాజకీయ వ్యూహాలు పన్నినట్లు సమాచారం. ఎత్తుకు పైఎత్తులు రెండు ప్రధాన శిబిరాల్లో కొవర్టులు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే దిశగా కసరత్తు కొనసాగిస్తున్నారు. సోషల్ మీడియాను కూడా ఈదఫా ప్రధాన పార్టీలు పోటాపోటీగా వినియోగించుకుంటున్నాయి. తెలుగుదేశం పార్టీ విజయం ఇరువురు అగ్రనాయకుల ప్రాభవానికి దోహదపడనుండగా, వైఎస్ఆర్‌సిపికి భవిష్యత్ ఉనికిని కాపాడుకునేందుకు అత్యావశ్యకమైవుంది. ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్ శనివారం ప్రారంభం కాగా ప్రధాన పార్టీలు నజరానాలను అందజేసినట్లు ఆ ఉద్యోగుల ద్వారానే తెలుస్తోంది.

ఈనేపథ్యంలో గెలుపు ఎవరిని వరిస్తుందనేది స్పష్టంగా తెలుస్తోందని పరిశీలకులు అంటున్నారు. అయితే ఆ రహస్యం ఏమిటనేది బహిరంగంగా వ్యక్తంచేయటం నియమ, నిబంధనలకు వ్యతిరేకం కాబట్టి నోటిని కుట్టేసుకుంటూ చెవులతో ఆలకించటమే శ్రేయస్కరమనే అభిప్రాయాలు విన్పిస్తున్నాయి మరి ! రెండువేల సంవత్సరాల చారిత్రక ప్రాభవం కలిగివున్న జగ్గయ్యపేటకు గెలిచిన వారు గెలుస్తూ, ఓడిన వారు ఓడుతూ వెళ్తున్నారేగాని ఈతరంలోని యువనేతలకు మాత్రం ప్రధాన పార్టీలు టిక్కెట్ల కేటాయింపుల్లో అవకాశాలు ఇవ్వటంలేదు.

# తిరుమల సమాచారం

## రూ.38లక్షలు విరాళంతో ఒకరోజు అన్నప్రసాద వితరణకు అవకాశం

- దాతలు స్వయంగా లేదా పేరున వడ్డింపు



**తిరుమల,మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణా గోవిందా....అంటూ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు రుచిగా, శుచిగా అన్నప్రసాదాలు వడ్డించేందుకు దాతలు ముందుకు రావాలని తిరుమల తిరుపతి దేవస్థానం పిలుపునిచ్చింది. ఈ పథకం క్రింద దాత ఒకరోజుకు 38లక్షలు రూపాయలు విరాళాలిస్తే దాత స్వయంగా వచ్చి వడ్డించే అవకాశమేగాక దాత పేరు ప్రదర్శన చేస్తామని తెలిపారు.తిరుమలకొండపై భక్తులు ఆకలి అనేది తెలియకుండా అక్షయపాత్రలా వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి రుచిగా అన్నప్రసాదాలు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనంలోనేగాక మరికొన్ని ప్రాంతాల్లో అన్నప్రసాదాలు అందిస్తున్నారు. ఇందుకుగాను ఒకరోజు విరాళ పథకం ప్రారంభించి, ఉదయం అల్పాహారం కోసం 8లక్షలు రూపాయలు, మధ్యాహ్నం భోజనం కోసం 15లక్షలు, రాత్రి భోజనం కోసం 15లక్షలు రూపాయలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించవచ్చు.విరాళం అందించే దాత పేరు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ప్రదర్శిస్తారు. దాతలు కోరిక మేరకు ఒకరోజు ఇక్కడ అన్నప్రసాదాలు వడ్డించే అవకాశం ఉంది. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోనూ టిటిడి అన్నప్రసాదం ఉచితంగా వితరణ జరుగుతోంది. తిరుపతిలో గోవిందరాజస్వామి ఆలయం, శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్స్‌లు, రుయా, స్విమ్స్ ఆస్పత్రి, మెటర్నటీ, బర్డ్, ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనంలో భక్తులకు సదుపాయం ఉంది.

**- తిరుమలలో అన్నప్రసాదాలు ప్రాంతాలు:** దేశవిదేశాల నుండి ఏడుకొండలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు తిరుమలలో రుచిగా, శుచిగా పలు ప్రాంతాల్లో అన్నప్రసాదాల కౌంటర్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నారు. మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనం, వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1,2,లోని కంపార్టుమెంట్లు, వృద్ధులు,దివ్యాంగులు వేచి వుండే కాంప్లెక్స్, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన కంపార్టుమెంట్లు, ప్రదాన కల్యాణకట్టలో టీ,కాఫీ, పాలు అందిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఉదయం 8.30గంటల నుండి 10.30గంటల వరకు చట్నీతో కలిపి ఉప్మా, పొంగళి, సేమ్యా ఉప్మా అందిస్తారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ,తిరిగి సాయంత్రం 5గంటల నుండి రాత్రి 10.30గంటల వరకు చక్కెరపొంగలి, చట్నీ,అన్నం, కూర,సాంబారు,రసం ,మజ్జిగతో భక్తులకు వడ్డిస్తున్నారు. అన్నప్రసాదాల తయారీకి రోజుకు 14నుండి 16.5టన్నుల బియ్యం, 6.5టన్నుల నుండి 7.5టన్నుల కూరగాయలను వినియోగిస్తున్నారు.

## శ్రీవారి దర్శనంతో అంతా శుభమే

- మాజీ సిఇసి గోపాలస్వామి





**తిరుమల,మూ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో ఉత్సాహంగా ఉందని మాజీ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి గోపాలస్వామి, డిఆర్‌డిఒ ఛైర్మన్ వెంకట్‌కామత్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబసభ్యులతో,అనుచరులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. అనంతరం మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా - రిలయన్స్‌సిఇఒ ప్రసాద్





**తిరుమల, మే 5ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలని, స్వామివారి దీవెనలు అందరిపై ఉండాలని వేడుకున్నట్లు ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్‌వి సుబ్రమణ్యం, రిలయన్స్‌సంస్థ సిఇఒ పిఎంఎస్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి సాంప్రదాయదుస్తుల్లో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేసవిసెలవులు.. వారాంతం కొండ కిటకిట - వెంకన్న సర్వదర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 5 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ఆరంభం..ఆపై వారాంతం కావడంతో ఆదివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయం వేళ వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లోని అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. టైమ్‌స్లాట్ సర్వదర్శనం కోసం 4గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనాలకు 4గంటలు సమయం కేటాయిస్తున్నారు. వేసవిరద్దీని ముందే ఊహించిన టిటిడి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు.

తమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్య భక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకొంటున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు.

6-5pg9 ELECTION.qxd:6-5pg9 ELECTION.qxd 01/01/01 8:07 AM Page 1






# అరకులో పాగా వేసేదెవరో..

(ప్రభాతవార్త / పాడేరు)
భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గాల్లో అరకు పార్లమెంట్ ఒకటి. అరకు పార్లమెంట్ పరిధిలో పార్వతీపురం మన్యం జిల్లా, అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా వాటిలో అల్లూరి జిల్లాలో పాడేరు(ఎస్టీ), అరకు(ఎస్టీ), రంపచోడవరం(ఎస్టీ), పార్వతీపురం మన్యం జిల్లా పరిదిలో కురుపాం(ఎస్టీ), సాలూరు(ఎస్టీ),పాలకొండ (ఎస్టీ) పార్వతీ పురం (ఎస్సీ) అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి.అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 15 లక్షల 54 వేల,633 మంది ఓటర్లు ఉండగా ఇందులో ఏడు లక్షల 53 వేల 709 మంది పురుష ఓటర్లు ఉండగా మహిళా ఓటర్లు 8లక్షల 813 మంది ఓటర్లు ఉన్నారు.అలాగే సేవా ఓటర్లు 2,520 మంది ఉండగా వికలాంగుల ఓటర్లు 21వేల 894 మంది ఓటర్లు ఉన్నారు. అరకు పార్లమెంట్ పరిధిలో 23 మంది ఎన్ఆర్ఐ ఓటర్లు సైతం ఉన్నారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని బిజెపి అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా అరకు మాజీ ఎంపి కొత్తపల్లి గీతను ఎన్నికల బరిలో దించగా, వైసిపి అరకు ఎంపి అభ్యర్థిగా డాక్టర్ గుమ్మా తనూజరాణిని ఎంపి అభ్యర్థిగా బరిలో దించగా ఇండియా కూటమి సిపిఎం అభ్యర్థిగా అప్పలనర్స పాచి పెంట తలపడుతున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో ప్రధానంగా బిజెపి-వైసిపి మధ్య తీవ్ర పోటీనెలకొని ఉంది. నువ్వా నేనా అంటూ అరకు పార్లమెంట్‌లో ఇరుపార్టీలు పోటీ పడుతున్నాయి. రాష్ట్రంలో విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు వైసిపి ఎంపి అభ్యర్థిగా మొదటి సారిగా కొత్తపల్లి గీత పోటీ చేసి సుమారు 92 వేలకు పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో కొత్తపల్లి గీత పోటీ చేయలేదు. అయితే 2019 ఎన్నికల్లో అరకు వైసిపి ఎంపి అభ్యర్థిగా గొడ్డేటి మాధవి పోటీ చేసి అరకు ఎంపిగా విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో టిడిపి తరుపున సీనియర్ పార్లమెంటీరియన్ కిశోర్ చంద్రదేవ్, కాంగ్రెస్ తరుపున కిశోర్ చంద్రదేవ్ తన కుమార్తె శృతి దేవి వైరిచర్ల పోటీ చేసారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం అరకు పార్లమెంట్‌కు జరిగిన రెండు ఎన్నికల్లో వైసిపి ఎంపి అభ్యర్థులే ఎంపిలుగా విజయం సాధించారు. అరకు పార్లమెంట్ సభ్యురాలు గా గతంలో ఎంపిగా పనిచేసిన అనుభవం కలిగిన మాజీ ఎంపి కొత్తపల్లి గీత అభ్యర్తిత్వాన్ని ఖరారు చేస్తూ అరకు పార్లమెంట్ ఎన్డీఎ కూటమి ఎంపి అభ్యర్థిగా బరి లో దించారు. ఎన్డీఎ అభ్యర్థి కొత్తపల్లి గీత అరకు పార్ల మెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవార్గల్లో విస్తృతం గా పర్యటిస్తూ రోడ్ షోలు, సమావేశాలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా అరకు పార్లమెంట్ నియోజక వర్గాన్ని కైవశం చేసుకుని బిజెపి సత్తా చాటాలని ఎంపి గీత ప్రతిష్టాత్మకంగా ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. వైసిపిలో ఉంటూ బిజెపిలోకి చేరిన గీతకు వైసిపిలో ఉన్న నాయకులతో కార్యకర్తలతో ఉన్న పరిచయాలు ఉండటంతో గీతకు కలిసి వస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. కొత్తపల్లి గీత నామి నేషన్‌కు భారీ ఎత్తున జనసమీకరణ చేపట్టడమే కాకుండా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఫగన్ సింగ్ హజరు కావడం అలాగే అరకులోయలో సినీనటి ఖుష్బూ చేత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రి వర్గంలో కూడా గీత కు స్థానం ఉంటుందనే ప్రచారం కూడా జోరుగా సాగు తుంది. వైసిపి ధీటైన అభ్యర్థి కొత్తపల్లి గీత కావడంతో



పాటు ఎన్నికల ప్రచారంలో ముందుండటంతో ప్రత్యర్థుల్లో అందోళన గుబులు పట్టుకుంది. అయితే వైసిపికి ఓటు బ్యాంక్ ఉండటంతో అరకు ఎంపికి బిజెపి-వైసిపి అభ్య ర్థుల మద్యే పోటీ ఉండనుంది.వైసిపి అభ్యర్థి డా.గుమ్మ తనూజరాణి అరకు పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్నారు. ఈమె అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు కోడలు. అరకు పార్లమెంట్ పరిధిలో 2014,2019ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యేలే విజయం సాధించి ఉన్నారు. పార్లమెంట్ పరిధిలో ఏడు నయోజకవర్గాల్లో కూడా వైసిపి ఎమ్మెల్యేలు ఉన్నారు.అరకు పార్లమెంట్ ఎన్నికల్లో తనూజరాణి ఎన్నికల బరిలో ఉంటూ ప్రత్యేకంగా ప్రచారం నిర్వహిస్తు న్నారు. అభ్యర్థి తనూజరాణి గెలిపించాలంటూ స్టార్ క్యాంపేయిన్‌గా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,జిల్లా చైర్‌పర్సన్ సుభద్ర, పరిశీలకులు శోభా హైమావతి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.అరకు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు,రోడ్‌షోలు,బహిరంగ సభల్లో ఎంపి అభ్యర్థిగా పాల్గ్గొంటూ వారితో కలిసి ఎన్నికల ప్రచారంలో ఎంపి అభ్యర్థి తనూజరాణి పాల్గొన్నారు.
అరకు పార్లమెంట్ నియోజక వర్గంలో వైసిపికి పట్టు ఉండటంతో నియోజక వర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులను ఫాలో అవుతూ వారితో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. కేవలం పార్లమెంట్ పరిధిలో వైసిపికి గిరిజన ప్రజల్లో ఆధరణ ఉండటంతో ఈ ఎన్నికల్లో కూడా వైసిపికే ప్రజలు పట్టం కడతారనే నమ్మకంతో ప్రచారంలో పాల్గొంటున్నారు. క్రాస్ ఓటింగ్ ఉండదనే నమ్మకంతో ఆయా ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రచారంలో పాల్గొంటూ ముందుకు సాగుతున్నారు. అయితే పోటీ మాత్రం బిజెపి-వైసిపి మధ్య ఉంటుంది, ఆ దిశగా వైసిపి ఎంపి అభ్యర్థి తనూజరాణి ఎన్నికల ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. ఇండియా కూటమి సిపిఎం-సిపిఐ వామపక్ష పార్టీలు అరకు పార్లమెంట్ ఎంపి అభ్యర్థిగా అప్పలనర్స పాచిపెంట ను ఎన్నికల బరిలో దించారు.అయితే ఎంపి అభ్యర్థి అప్పలనర్స గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జిఒ నెంబర్3 సాధన కమిటీ అధ్యక్షులుగా,వివిద గిరిజన విద్యార్థి సంఘాలకు నాయకులుగా ఉంటూ గిరిజన హక్కులు, చట్టాలుపై పోరాటాలు చేస్తూ అరకు పార్లమెంట్‌లో అన్ని వర్గాలకు సుపరిచితులు కావడంతో ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి ఎంపి అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారు.అయితే ఓటింగ్ శాతం ఎలా ఉంటుందో తెలియదు గానీ అధికార వైసిపికి బిజెపికి సిపిఎం ఎంపి అభ్యర్థి అప్పలనర్స గట్టి పోటీ ఇచ్చేఅవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా ఈ ఎన్నికల్లో అరకు పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా కైవశం చేసుకోవాలని ఎన్డీఎ కూటమి ఎంపి కొత్తపల్లి గీత,మూడవ సారి అరకు ఎంపి స్థానంపై వైసిపి జెండా ఎగురవేయాలని అధికార పార్టీ వైసిపి పోటాపోటీగా హోరా హోరీగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు.ఈ ఎన్నికల్లో గిరిజన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కాబట్టీ గెలుపు బిజెపిదే నంటూ ఎంపి అభ్యర్థి గీత ధీమా వ్యక్తం చేస్తుండగా మూడవ సారి అరకు ఎంపి పీఠం వైసిపిదే నంటూ ఆ పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తుండగా..రెండు పార్టీలను కాదని ఈ సారి ఇండియా కూటమికే గిరిజన ప్రజలు పట్టం కట్టనున్నారని సిపిఎం పార్టీ అబిప్రాయం వ్యక్తం చేస్తుంది.

# ఎండవేడిమికి మారిన ప్రచార శైలి

## ఉదయం సాయంత్రం ప్రచారం - మధ్యాహ్నం మంతనాలు

(ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్) ఎండల వేడిమి రికార్డు స్థాయికి చేరడంతో ప్రచార శైలిలో మార్పులు చేసుకున్నారు. ఉదయం ఆరున్నర, ఏడు గంటల సమయంలోనే ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు, పార్టీనేతలు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం పదిన్నర, పదకొండు గంటల వరకు ప్రచారం కొనసాగించి తిరిగి ఎన్నికల శిబిరాలకు, ఇళ్లకు చేరుకుంటున్నారు. కుల సంఘాల ప్రతినిధులు. వర్గాలు, ఇతర నేతలతో చర్చించడానికి మధ్యాహ్నం సమయం కేటాయిస్తున్నారు. భోజనం తరువాత కొంత విరామం తీసుకుని మూడున్నర నాలుగు గంటలకు మళ్లీ ప్రచారానికి బయలుదేరుతున్నారు. సాయంత్రం ఆరుగంటల వరకు ప్రచారం నిర్వహించి ఆ తరువాత రోడ్‌షోలు. సభలకు హాజరుఅవుతున్నారు. పార్టీలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి నేతల పర్యటన సమయంలో మాత్రమే ప్రచారంలో మార్పులు చేసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌లో నాల్గవ దశలో పోలింగ్ ఉండటంతో ఎన్నికల వేడి సమస్య అభ్యర్థులు ప్రచారం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం పది గంటల నుంచి తీక్షణమైన ఎండ ప్రభావం ఉంటోంది. సాయంత్రం నాలుగైదు గంటల వరకు వడగాలులు వీస్తూనే ఉన్నాయి. దీనితో



ఎదురౌతోంది. ఎండ ప్రభావం అధికంగా ఉండటంతో కార్యకర్తలు కూడా నాయకుల వద్దకు వెళ్లడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. జనసమీకరణ మరో సమస్యగా మారింది. సాధారణంగా సభలు విజయవంతం కావడానికి కొందరికి డబ్బు ఇచ్చి తీసుకువస్తుంటారు. సాధారణంగా ఒక్కొక్కరికి 5 వందల రూపాయలు ఇచ్చి బిర్యానీ ప్యాకెట్లను అందించే వారు. అయితే ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో డబ్బు తీసుకుని సహలకు హాజరయ్యేవారు తమ రేటును కూడా అదనంగా వంద నుంచి రెండు వందలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. సభలకు ప్రజలు హాజరుకాకుండా వెలవెలబోతే ఆయా అభ్యర్థులకు ప్రజల ఆదరణ ఉండటం లేదన్న భావన కలిగే ప్రమాదం ఉంటుంది. దీనితో డబ్బు ఖర్చుకు వెనుకాడకుండా అభ్యర్థుల జనసమీకరణపై దృష్టి పెడుతున్నారు. ముఖ్యంగా కీలక నేతల సభలు, రోడ్‌షోలో మిట్టమధ్యాహ్నం జరిగే పరిస్థితి ఉంటే అభ్యర్థులు జనసమీకరణ విష యంలో మరింత ఎక్కువఖర్చు పెట్టవలసివస్తోంది.



# ఒంగోలు పార్లమెంటులో ఢీ అంటే ఢీ!

(ప్రభాతవార్త / ఒంగోలు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద రాజకీయ చర్చకు చెరదించింది. రెండు నెలలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎవ్వరు అనే విషయంలోఉత్కం ఠత నెలకొంది. ఆఖరి జాబితా లో చంద్ర బాబు నాయుడు మాగుంట శ్రీనివాసుల రెడ్డి పేరును ఖరారుచేస్తూ ఉత్కంఠతకు తెరదించారు. మాగుంట శ్రీనివాసుల రెడ్డి 2019 లో వైసీపీ నుండి ఒంగోలు ఎంపీగా ఎన్నిక య్యారు. తిరిగి తనకు టికెట్ దక్కు తుందని ఆశించిన వైసీపీ అధినేత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనకు 2024లో టికెట్ ఇవ్వలేదు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితం దక్కలేదు. విధిలేని పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారు. చంద్రబాబు హామీ మేరకు ఒంగోలు పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. ఇప్పటికే నాలుగుసార్లు ఎంపీగా మాగుంట గెలిచారు. ఒక సారి ఎమ్మెల్సీ అయ్యారు. తిరిగి ఎంపీగా పోటీలోకి దిగారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన మాగుంట ఆయన సోదరుడు దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి వారసత్వంగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. నెల్లూరుకు చెందిన పలువురు రాజకీయ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా రాణించారు. వారం దరిలో ప్రత్యేక స్థానంలో నిలిచే వ్యక్తి దివం గత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి, ఆయన ఎంపీగా పనిచేసేంది ఒక్కసారి అయినా తన సేవా కార్యక్రమాలతో ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన సోదరుడే మాగుంట శ్రీనివాసులురెడ్డి. ఆయన మరణానంతరం మాగుంట శ్రీనివాసులురెడ్డి రాజకీయ అరంగేట్రం చేశారు.




మాగుంట శ్రీనివాసులురెడ్డి 1953 అక్టోబరు 15న నెల్లూరు జన్మించారు. ఆయన వ్యక్తిగత జీవితాన్ని పరిశీలిస్తే ఆయన భార్య పేరు మాగుంట గీతాలత, వారికి ఇద్దరు సంతానం. ఒంగోలు ఎంపీగా 1996, 2004, 2009, 2019 ఎన్నికల్లో గెలుపొందారు. 2014 ఎన్నికల సమయంలో ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి టీడీపీలో చేరారు. 2014 ఒంగోలు ఎంపీగా టీడీపీ తరుపున పోటీ చేసి ఆయన ఓటమి పాల య్యారు. 2015లో ప్రకాశం జిల్లా స్థానిక సంస్థల తరుపున శాసనమండలి సభ్యునిగా తెలుగుదేశం పార్టీ నుండి పోటీ చేసి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కానీ పార్టీలో తలెత్తిన అంతర్గత కారణాల వల్ల ఆయన 2019 మార్చి 16న టీడీపీకి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఒంగోలు లోకసభ స్థానం నుండి వైసీపీ తరుపున పోటీ చేసి భారీ విజయాన్ని సాధించారు. 2024 ఫిబ్రవరి 28న పలు కారణాలతో వైఎస్సార్ సీపీకి రాజీనామా చేసి మార్చి 16న తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ఎన్నిక ల్లో తన కుమారుడు రాఘవరెడ్డిని ఎంపీగా బరిలోకి దింపాలని భావించారు. కానీ ఈసారిఎన్నికల్లో మాత్రం ఆయనే పోటీ చేయాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. తాజాగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ఒంగోలు టీడీపీ టికెట్ కేటాయించారు. ఒంగోలు పార్లమెంటుకు వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా తిరుపతి జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రంగంలోకి దించారు. సీఎం జగన్ కావాలనే చెవిరెడ్డిని ఒంగోలు నుంచి రంగంలోకి దింపారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

### మాగుంట బలమేమిటి?

ఒంగోలు కేంద్రంగా రాజకీయ జీవితం ప్రారంభించడం, వ్యాపారాలను కూడా ఒంగోలు నుంచే మానిటరింగ్ చేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం, దేశంలో ఎక్కడ పర్యటించిన నెలలో కనీసం రెండు సార్లు ఒంగోలులో బస చేయడం, ఆయన ఉన్నప్పుడు వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం కల్పించడం, ప్రత్యేకించి పర్యవేక్షించడానికి ఒక కార్యాలయం, సిబ్బందిని ఏర్పాటు చేయడం, ఎంపీ ఎక్కడున్నారు, ఎప్పుడువస్తారు, ఆ రోజు కార్యక్రమాలేంటి అనే విషయాలను క్రమం తప్పకుండా విడుదల చేయడం, ఎవరైనా వృద్ధులు, పేదవారు వచ్చి సాయం చేయాలని కోరితే సొంత నిధుల నుంచి ఆర్థిక సాయం అందించడం ఒక్కో సారి వివిధ నియోజకవర్గాల్లో నుంచి వచ్చిన ముఖ్య నాయకులకు ఉచితంగా దారి ఖర్చు అందజేయడం, ఒంగోలు వచ్చిన ప్రతి సారి మీడియాతో మమేకం అవడం, చేస్తున్న కార్యక్ర మాల గురించి వివరించడం, నెలలో కనీసం ఒకటి రెండు నియోజకవర్గాల్లో పర్యటించడం, అక్కడి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది. స్థానికులు ఇచ్చినఅర్జీలను రాష్ట్ర, దేశ స్థాయిల్లో అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ సమాచారాన్ని నేరుగా మాగుంట కార్యాలయం ద్వారా అర్జీ దారులకు తెలియజేయడం జరుగుతుంది. జిల్లా కేంద్రంలో కలెక్టర్ ఎస్పిల వద్దకు నేరుగా వెళ్ళి నియోజకవర్గాల్లో ఉంటే సమస్యలను వివరించి స్థానిక నాయకులను, అధికారులను పరిచయం చేసి ఎప్పుడైనా వివిధ సమస్యలు నిమిత్తం వస్తే సాయం చేయాలని చెప్పడం కార్యాలయంలో ఉన్నంత సేపు చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరు చెప్పేవి కూలంకుషంగా విని నోట్ చేయించి ఆ మేరకు వారికి తిరిగి సమాచారాన్ని అందించి సమస్యలు పరిష్కరిస్తుంటారు.

### చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బలం





వైఎస్సార్‌సీపీ బలమే చెవిరెడ్డి బలం. ప్రస్తుతం ఒక నియోజకవర్గం మినహా తక్కిన వాటిల్లో వైసీపీ ఎమ్మెల్యేలు ఉండటం, జగన్ ఫొటోతో ప్రచారంలో దిగడం, వేరే మార్గం లేకపోవడం, ఎన్నికల ఖర్చుల కింద ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టేందుకు వెనుకాడకపోవడం, రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ దగ్గర ఏ పనినైనా పట్టుపట్టి సాధించుకోవడం చెవిరెడ్డి దిట్ట. తిరుపతి డెవలప్‌మెంట్ అథారిటి బోర్డు సభ్యునిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల వారికి వెంకటేశ్వర స్వామి దర్శన భాగ్యం కల్పించడం, ప్రస్తుతం వైసీపీ ఎమ్మెల్యేలందరూ నాకు తప్పకుండా సహకరిస్తారనే నమ్మకాన్ని కలిగి ఉండటం చెవిరెడ్డి నమ్ముకున్నారు. తాను గెలిస్తే జిల్లాను సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా మేనిఫెస్టోను రూపొందిస్తామని వైసీపీ ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేర్కొనడం విశేషం. మాగుంట, చెవిరెడ్డి ఇద్దరు పశ్చిమ ప్రాంతంపైన ఎక్కువ దృష్టి పెట్టడం విశేషం. ఎక్కువగా రెడ్డిసామాజిక ఓట్లు ఎవరికి పడతాయో, ఇరు పార్టీల అభ్యర్థులు యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలపై కేంద్రీకృతం చేసుకోవడం పరిపాటిగా మారింది. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అయితే పొదిలి కేంద్రంగా అద్దె ఇల్లు తీసుకొని నిత్యం పశ్చిమ ప్రాంతంలో పర్యటించడం జరుగుతుంది. మాగుంట శ్రీనివాసులురెడ్డి కూడా మార్కాపురంలో అద్దె ఇల్లు తీసుకుని విస్తృతంగా పశ్చిమ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. వీరి గెలుపోటములు పశ్చిమ ప్రాంతంలో ఎవరి వైపు మొగ్గుచూపుతారో వారే ఈ ఎన్నికల్లో గెలుపొందుతారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఏదీఏమైనా ఇద్దరు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రతీకారాల నందికొట్కూరులో బ్యాలట్ యుద్ధం

(ప్రభాతవార్త / నందికొట్కూరుటౌన్)
నందికొట్కూరు ఒకప్పుడు కక్షలు కార్పణ్యాలు, హత్యలు, ప్రతీకార హత్యలతో అట్టుడికింది. కానీ నేడు నేటి తరాలు ఒకటే అయినా ఈ రాజకీయ యుద్ధ సమీకరణలో తన, మన, బంధువర్గం అంటూ ఏదీ లేదు. ఎన్నికల కారుమేఘాలు కమ్ముకున్నాయి. గెలుపు తమదేనంటున్న వైసీపీ, మెజారిటీపైనే మా దృష్టి అంటున్న తెలుగుదేశం. ఇలా నువ్వా..నేనా.. సై అంటే సై.. అంటూ విమర్శనాస్త్రాలకు పదును పెడుతున్నారు. అందరూవారే. వేరేవారెవరూలేరు. అంతా ఒకప్పుడు కలిసి ఉన్నవారే. ఒక నాయకుడువేసిన రాజకీయ బీజం వల్ల నందికొట్కూరులో రాజకీయం రావణకాష్టంలా రగులుతూనే ఉంది. నందికొట్కూరు నియోజకవర్గం ఒకప్పుడు మాజీ మంత్రి బైరెడ్డి శేషశయనారెడ్డి, మాజీ ఎంపీ మద్దూరు సుబ్బారెడ్డి వర్గాలు రాజకీయాలు వారి కనుసన్నల్లో నడిపారు. అప్పట్లో బైరెడ్డి శేషశయనారెడ్డికి అత్యంత సన్నిహితంగా కలిసి వున్న వ్యక్తి గౌరు జనార్ధనరెడ్డి. వీరిరువురు ఒక వర్గం, మద్దూరు సుబ్బారెడ్డి మరో వర్గంగా పోటీ పడేవారు. అయితే గౌరు జనార్ధనరెడ్డి మరణానంతరం అనూహ్యంగా ఎవరూ ఊహించనివిధంగా రాజకీయ ఆగర్భ శత్రువులుగా ఉన్న బైరెడ్డి శేషశయనారెడ్డి వర్గంలోని జనార్ధనరెడ్డి కుమారుడు గౌరు వెంకట రెడ్డిని రాజకీయ ఆరంగేట్రానికి మద్దూరు సుబ్బారెడ్డి శ్రీకారం చుట్టి సఫలీకృతమయ్యాడు. దీంతో అత్యంత సన్నిహితంగా కలిసి ఉన్న బైరెడ్డి, గౌరువర్గాలు రాజకీయంగా ఢీఅంటేఢీ అంటూ పోటీపడ్డారు. అనూహ్యంగా బైరెడ్డి శేషశయనారెడ్డి కుమారుడు బైరెడ్డి రాజశేఖరరెడ్డి రాజకీయంగా తెరపైకి రావడంతో అతనికి పోటీగా మద్దూరు సుబ్బారెడ్డి గౌరువెంకటరెడ్డిని ఎన్నికల బరిలోకి దించారు. ఈ ఎన్నికల్లో బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. అనంతరం జంట హత్యల కేసులో గౌరు వెంకటరెడ్డికి జీవితఖైదు పడింది. మరోసారి 2004లో ఎన్నికలు రాగా బైరెడ్డి రాజశేఖరరెడ్డిపై గౌరువెంకటరెడ్డి భార్య గౌరు చరితారెడ్డి ఎన్నికల్లో బరిలో నిలవగా గౌరు చరితారెడ్డి విజయం సాధించారు. అయితే మరోసారిఎన్నికల సమయానికి 2009లో నందికొట్కూరును ఎస్‌సి రిజర్వేషన్‌ను కేటాయించడంతో బైరెడ్డి రాజశేఖరరెడ్డి, గౌరు చరితారెడ్డిలు ఇరువురూ పాణ్యం నియోజకవర్గానికి వలస వెళ్లారు. అనంతరం వీరిమద్దతుతో రాజకీయాలు జరిగాయి. అనంతరం గౌరు వెంకట రెడ్డి బావ మాజీ ఐపిఎస్అధికారి మాండ్ర శివానందరెడ్డి రాజకీయఅరంగేట్రం చేసి 2014 సంవత్సరంలో వైసీపీపార్టీ తరుపునతాను బలపరచిన ఐజయ్యను నందికొట్కూరు ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారు. కాగా అపుడు తెదేపా అధికారంలోకి రావడంతో మాండ్ర శివానందరెడ్డి తెదేపాలో చేరి, ఇప్పటి వరకు అదే పార్టీలో కొనసాగుతున్నాడు. ఈ తరుణంలో ఎవరూ ఊహించనివిధంగా బైరెడ్డిశేషశయనారెడ్డి మరో కుమారుడు అయిన బైరెడ్డి మల్లికార్జునరెడ్డి చిన్న కుమారుడు బైరెడ్డి సిద్దార్థరెడ్డి నంది కొట్కూరు రాజకీయంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి వారసుడి గా రాజకీయ ఆరంగేట్రం చేశారు. కాగా కొద్ది రోజులకే తన పెద్దనాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డికి, సిద్దార్థరెడ్డిల మధ్య దూరం పెరిగింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో తెలుగుదేశం పార్టీ తరుపున బండి జయరాజును మాండ్ర శివానందరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేయించగా, పోటీగా వైసీపీ పార్టీ తరుపున తోగూరు ఆర్థర్‌ను బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మద్దతుతో రంగంలోకి దించారు. ఈ ఎన్నికల్లో ఆర్థర్ విజయం సాధించారు. కానీ వారి మధ్య కొద్ది రోజులకే అభిప్రాయ బేధాలు పొడచూపడంతో చివరిదాకా కొనసాగాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో నంది కొట్కూరుతో పాటు పగిద్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో సార్వత్రిక ఎన్నికల్లో 77 సర్పంచ్‌లకుగానూ దాదాపు 68 సర్పంచ్ స్థానాలు ఏపీ క్రీడాప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ మద్దతుదారులు విజయం సాధించగా, తెలుగుదేశంమద్దతుదారులు 9మంది, బిజెపి మద్దతుదారులు ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా 65 ఎంపీటీసీస్థానాలు ఉండగా 57ఎంపీ టీసీలు వైసీపీ మద్దతు దారులు విజయం సాధించగా, టీడీపీ తరుపున ఐదు, బిజెపితరుపున ఒక్కరు విజయం సాధించారు. అదేవిధంగా ఎంపీపీలు ఆరుమంది వుండగా వైసీపీ మద్దతుదారులు ఆరుగురు, జెడ్‌పిటీసీలు ఆరుగురుకుగానూ వైసీపీ అభ్యర్థులే విజయం సాధించారు.ప్రస్తుతం సింగిల్‌విండో చైర్మన్లు ఎనిమిదిమంది సిద్దార్థ మద్దుతుదారులుపదవుల్లో కొనసాగుతున్నారు. అదేవిధంగా నంది కొట్కూరు మున్సిపాలిటీలో 29 వార్డులకు 29 మంది కౌన్సిలర్లు వుండగా ఎమ్మెల్యే ఆర్థర్ మద్దతుదారులు నలుగురు, సిద్దార్థ మద్దతుదారులు 24 మంది, టీడీపీ నుంచి ఒక్కరు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నారు. అయితే పై కౌన్సిలర్లలో సిద్దార్థరెడ్డి ఆరుగురు తన మద్దతుదారులను కౌన్సిలర్‌గా పోటీచేయించి విజయం సాధించేందుకు కృషిచేశారు. 2024అసెంబ్లీఎన్నికలు సమీపించడంతో నందికొట్కూరు రాజకీయ చిత్రపటం రూపు రేఖలు అనూహ్యంగా మారిపోయాయి. అందులో మొదటిది అధికార పార్టీ ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్‌కు మరోసారి ఎమ్మెల్యే టికెట్ ఆపార్టీ నుంచి రాకపోవడం, సిద్దార్థ రెడ్డి చెప్పిన వ్యక్తి ధారసుధీర్‌కు రావడం, అదేవిధంగా బైరెడ్డి రాజశేఖరరెడ్డితో పాటు ఆయన కూతురు బైరెడ్డి శబరిలు టీడీపీ పార్టీ కండువా కప్పుకున్నారు. మరోవైపు అప్పటిదాకా నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా మాండ్ర శివానందరెడ్డిబరిలో ఉన్నాడనే విషయంపై నీలినీడలు కమ్ముకున్నాయి. కారణం నంద్యాల పార్లమెంట్ తెదేపా అభ్యర్థిగా బైరెడ్డి శబరి రంగంలోకి దిగుతున్నట్లు పుకార్లు షికార్లుచేశాయి. దీంతో మాండ్ర, బైరెడ్డిలు ఒకేపార్టీలో ఉన్నా రాజకీయవైరం తప్పని పరిస్థితిగా మారింది. ఏదైతేనేమీ చంద్రబాబు నాయుడు మాండ్ర శివానంద రెడ్డికి నచ్చజెప్పి బైరెడ్డి శబరికి నంద్యాల పార్లమెంట్ టికెట్ కేటాయించేలా నిర్ణయంతీసుకోవడం జరిగింది. అదేసమయంలో ఎమ్మెల్యేతోగూరు ఆర్థర్ టీడీపీ టికెట్ ఆశిస్తున్నాడనే సమాచారం ఉన్నా, మాండ్ర శివానందరెడ్డి మద్దతుదారుడు గిత్తాజయసూర్యకు ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. దీంతో తోగూరుఆర్థర్ కాంగ్రెస్ ఏఐసిసి అధ్యక్షురాలు షర్మిళ సమక్షంలో కాంగ్రెస్ తీర్థంపుచ్చుకున్నారు. దీంతోపార్టీల బలాబలాల అంచనాల మార్పులు,చేర్పులు కనపడే పరిస్థితి నెలకొందనే చర్చమొదలైంది. నందికొట్కూరు నియోజకవర్గంలో అధికారపార్టీకి చెందిన బైరెడ్డిసిద్దార్థరెడ్డి బలమైన అనుచరవర్గం, ప్రజాప్రతినిధుల క్యాడర్‌ఉంది. దీంతో గెలుపు తమదేననే ధీమా ఆపార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం కూడా గ్రామగ్రామాన మరోవైపు తోగూరుఆర్థర్ తనదైనశైలిలోతనకుపట్టు ఉన్నమండలాలు,గ్రామాల్లో పర్యటిస్తూ ఓట్లు చీల్చడమే ధ్యేయంగా పావులు కదుపుతున్నారు.







06-5pg10fB.qxd:06-5pg10fB.qxd 01/01/01 7:03 AM Page 1



# పంజాబ్‌పై చెన్నై ప్రతీకార విజయం



## 28 పరుగుల తేడాతో 6వ గెలుపు

**న్యూఢిల్లీ:** డిఫెండింగ్ చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ప్రతీకార విజయం సాధించింది. ఐపిఎల్ 17వ సీజన్‌లో తమపై ఆధిపత్యం చెలాయిస్తున్న పంజాబ్ కింగ్స్‌కు ఎట్టకేలకు చెక్ పెట్టింది. ఐపిఎల్‌లో చెన్నైను రఫ్ఫాడించే ప్రయత్నం చేసిన పంజాబ్ కింగ్స్ ఎట్టకేలకు భంగపడింది. చెన్నై నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని ఛేదించ లేక పంజాబ్ 9 వికెట్ల నష్టానికి 139 పరుగులు చేసి చతికిలపడింది. దీంతో 28 పరుగుల తేడాతో గెలుపొందిన చెన్నై 6వ విజయంతో 12 పాయింట్లను చెన్నై సూపర్ కింగ్స్ తన ఖాతాలో వేసుకుంది. బౌండరీలతో జోరు మీదున్న ప్రభ్ సిమ్రాన్‌ను జడేజా బోల్తా కొట్టించగా, శశాంక్‌ను శాంట్నరన పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత మరోసారి తన మ్యాజిక్ చూపించిన జడేజా ఒకే ఓవర్లో సామ్ కరణ్ (3), అశుతోష్ శర్మ (7)లను ఔట్ చేసి పంజాబ్‌ను ఓటమి అంచుల్లోకి నెట్టాడు. 78 పరుగలకే టాప్ బ్యాటర్లంతా డగౌట్‌కు చేరిన వేళ టెయిలెండర్లు హర్షల్ పటేల్ (12), రాహుల్ చాహర్ (16), హర్‌ప్రీత్‌బ్రార్ (17)లు కాసేపు ప్రతిఘటించారు. ధర్మశాలలో పంజాబ్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆది నుండి వరుస షాక్‌లు తగిలినా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా (43) పోరాటంతో జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. రాహుల్ చాహర్ 3/23), హర్షల్ పటేల్ (3/24)ల విజృంభణతో డిఫెండింగ్ చాంపియన్ పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే ఆపద్బాంధవుడిగా జడేజా మారగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (32), డారిల్ మిచెల్ (30)లు ఫర్వాలేదనిపించారు. పవర్ ప్లేలో ఓపెనర్ అజింక్యా రహానే (9) వికెట్ కోల్పోయిన చెన్నై ఆ తర్వాత మరింత కష్టాల్లో పడింది. స్పిన్నర్ రాహుల్ చాహర్ ఒకే ఓవర్లో కెప్టెన్ రుతురాజ్, డేంజరస్ శివం దూబే (0)ను గోల్డెన్ డక్‌గా వెనక్కి పంపాడు. దాంతో అప్పగి వరకూ పటిష్ట స్థితిలో ఉన్న చెన్నై 69 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది.


డారిల్ మిచెల్, మోయిన్‌అలీ ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యత తీసుకున్నారు. అయితే కాసేపటికే మిచెల్‌ను హర్షల్ పటేల్ ఎల్బీగా ఐట్ చేయడంతో చెన్నై మరింత ఒత్తిడిలో పడింది. ఆ దశలో మొయిన్ అలీ (17), మిచెల్ సాంట్నర్ (11) జతగా జడేజా (43) జట్టు స్కోర్ 100 దాటించారు. శార్దూర్ ఠాకూర్ (11) ఉన్నంత సేపు ధనాధన్ ఆదాడు. జడేజా ఏడో వికెట్‌కు 28 రన్స్ జోడించాడు. ఈ సీజన్‌లో ఆఖరి ఓవర్లలో బౌండరీలతో చెలరేగుతున్న ఎంఎస్ ధోనీ (0)ని హర్‌షల్ లో యార్కర్‌తో బౌల్డ్ చేశాడు. అర్‌షదీప్ సింగ్ వేసిన 20వ ఓవర్లో జడేజా సిక్సర్ బాది తర్వాతి బంతికే ఔట య్యాడు. దాంతో 167 పరుగులు చేసి పంజాబ్ ముందు 167 లక్ష్యాన్ని ఉంచింది.




## అక్టోబరు 6న భారత్-పాక్ మహిళా క్రికెట్ మ్యాచ్

### మహిళల టీ 20 వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదల చేసిన బంగ్లా ప్రధాని హసీనా

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక మహిళల టీ 20 వరల్డ్ కప్-2024 షెడ్యూల్ విడుదలైంది. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా చీఫ్ గెస్ట్‌గా హాజరై ఈ టీ 20 మహిళా టోర్నీ లాంఛ్ ఈవెంట్ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ఆదివారం విడుదల చేశారు. అక్టోబరు 3 నుండి 20వ తేదీ వరకూ మహిళల టీ 20 ప్రంచ కప్ టోర్నీ జరగనుంది. 17, 18 తేదీల్లో సెమీస్, 20న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఇక సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉన్నట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. ఈ టోర్నీలో 10 జట్లు పాల్గొనున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ జట్లు నేరుగా టోర్నీకి అర్హత సాధించగా, మరో రెండు స్థానాల కోసం క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. కాగా ఈ 10 జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కోజట్టు తమ గ్రూపులోని మిగిలిన నాలుగు టీమ్స్‌తో ఒక్కో మ్యాచ్‌ను ఆడతాయి. అక్టోబరు 3న ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మధ్య మ్యాచ్‌తో ఈ టోర్నీ ప్రారంభమవుతుంది. అక్టోబరు 6న భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌కు సిల్‌హెట్ వేదిక కానుంది.. ఇక 19 రోజుల పాటు సాగే ఈ టోర్నీలో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ స్టేజ్ మ్యాచ్‌ల అనంతరం రెండు గ్రూపుల్లో టాప్-2లో ఉన్న జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి. ఈ ఈవెంట్‌లో ప్రధానితో పాటు, బంగ్లాదేశ్ మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ నిగర్ సుల్తానా, టీమిండియా మహిళా క్రికెట్ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు బంగ్లాదేశ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఢాకా, సిల్‌హెట్ స్టేడియంలలో ఈ మ్యాచ్‌లు జరగనున్నాయి.



## ఆసియా బాక్సింగ్‌లో భారత్‌కు 43 మెడల్స్ ఖాయం

**న్యూఢిల్లీ:** ఆసియా అండర్-22, యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఇండియా బాక్సర్లు పంచ్‌ల మీద పంచ్‌లతో అదరుగొడుతున్నారు. ఇప్పటి వరకూ 43 మెడల్స్ ఖాయం చేసుకున్నారు. మెన్స్ 60 కిలోల సెమీస్‌లో సీనియర్ నేషనల్ చాంపియన్ ఆకాశ్ గోర్ఖా 5-0తో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన ఇలసోవ్ సూయత్‌పై గెలిచి ఫైనల్స్‌లోకి అడుగుపెట్టాడు. యూత్ వరల్డ్ చాంపియన్ విశ్వనాథ్ సురేశ్ 48 కిలోల విభాగంలో ఊడా 5-2తో ఫిలిప్పీన్స్ బాక్సర్ బరికుట్రో బ్రయాన్‌ను ఓడించి టైటిల్ ఫైట్‌కు అర్హత సాధించాడు. ఇక నిఖిల్ 57 కిలోల విభాగంలోను, ప్రీత్ మాలిక్ 67 కిలో విభాగంలోను 5-2 తేడాతో వరుసగా మంగోలియాకు చెందిన డొరియాంబు గన బోల్డ్‌పై, అలాగే కిర్గిస్తాన్‌కు చెందిన అల్మాజ్ ఒర్జాబెకోవ్‌పై నెగ్గి గోల్డ్ ఫైట్‌లోకి ప్రవేశించారు.

## జూన్ 9న భారత్, పాక్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్




### న్యూయార్క్ వేదికగా తలపడనున్న జట్లు

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య హైవోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థుల మధ్య జరిగే ఈ మ్యాచ్‌పైనే యావత్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది జూన్ 9న రెండు దేశాల క్రికెట్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. ఇందుకు న్యూయార్క్ వేదికగా తలపడనున్నాయి. దీనికి తగినట్లుగా ఈ గ్రౌండ్‌కు మరింత ప్రత్యేకత సంతరించుకుంది. క్రికెట్ గ్రౌండ్ యొక్క ప్రామాణిక పరిమాణం మార నుంది. అయితే ఇదుకు కొన్ని సాధారణ మార్గదర్శకాలు విధిగా అమలు చేయాల్సి ఉంటుంది. భారత్, పాకిస్థాన్ జట్లు ఢీ అంటే ఢీకి సిద్ధమవుతున్న నేపథ్యంలో న్యూయార్క్‌లోని నసావు క్రికెట్ స్టేడియంలో సాధారణం కంటే తక్కువ దూరంలో బౌండరీలు ఉండనున్నాయి. ఇందుకు అనుగుణంగా నసావు క్రికెట్ మైదానంలో ప్రస్తుతం పిచ్ పనులు జరుగుతున్నాయి. అయితే సాధారణ స్టేడియంల కంటే ఈ నసావు గ్రౌండ్‌లో బౌండరీ లైన్ చాలా దగ్గరా ఉండేలా ఏర్పాటు చేయడం విశేషం. పిచ్ నుండి నలువైపులా 65-70 మీటర్లకు కొంచెం అటు ఇటుగా బౌండరీ లైన్ ఉండేలా పగడ్బందీగా పిచ్‌ను రూపొందిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా పిచ్, దాని చుట్టు పక్కల మైదానాంతో సహా ఆట స్థలం యొక్క పరిమాణం 450 అడుగులు (137 మీటర్లు) వ్యాసం కలిగి ఉంటుంది. క్రికెట్ మైదానం పరిమాణం, కొలతలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్దేశించిన నియమాలు, నిబంధనలు ప్రకారం ఇక్కడ పిచ్‌ను ఏర్పాట్లు చేస్తున్నారు.


ప్రధానంగా ఇక్కడ డ్రాప్ ఇన్ వికెట్ పిచ్‌లు అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఈ రకమైన పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలిస్తాయి. దాదాపు 10 పిచ్‌లను తాజాగా ఫ్లోరిడా నుండి న్యూయార్‌కు 20 ట్రక్కుల ద్వారా తీసుకొచ్చారు. ఈ స్టేడియం మధ్యలో నాలుగు పిచ్‌లు ఉండేలా చూస్తు న్నారు. ఈ పిచ్‌ల పైనే భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ జరగనుంది. మిగిలిన 6 పిచ్‌లను స్టేడియంలోనే ప్రాక్టీస్ కోసం ఉపయో గించుకునేలా అక్కడక్కడా ఉంచనున్నారు. హగ్, పిచ్‌లన్నీ మంచి కండి షన్‌లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

స్టేడియం నిర్మాణంలో ఈ కీలక ఘట్టం పనులన్నీ ఆడిలైడ్ ఓవర్ పిచ్ క్యురేటర్ డామైన్ హగ్ పర్యవేక్షణలో జరుగుతున్నాయి. 34 వేల సీటింగ్ కెపాసిటీతో, అంతర్జాతీయ మ్యాచ్‌లకు అనుగుణంగా ఈ స్టేడియం నిర్మాణం జరుగుతోంది. ఈ లెక్కన చూస్తే భారత్‌లోని బెంగుళూరు చిన్నస్వామి స్టేడియం కంటే ఇది మరింత తక్కువ దూరం. దీంతో ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌లో భారీ స్కోర్లు ఖాయమనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో వ్యక్త మవుతోంది.

## టి- 20 వరల్డ్ కప్ టోర్నీకి 26 మంది అఫీషియల్స్



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ 26 మంది మ్యాచ్ అఫీషియల్స్‌ను ప్రకటించింది. అమెరికా, వెస్టిండీస్‌లో కలిపి 9 వేదికల్లో జరిగే 55 మ్యాచ్ లకు 20 మంది అంపైర్లను ఎంపిక చేసింది. ఇందులో నలుగురు భారత్‌కు చెందిన వారు ఉన్నారు. ఇండియా నుండి రిఫరీ జవగళ్ శ్రీనాథ్‌తో పాటు, అంపైర్లు నితిన్ మేనన్, జయ రామన్ మదన్‌గోపాల్ ఈ 26 మంది అఫీషియల్స్‌లో ఉన్నారు. అలాగే ఇందులో ధర్మసేన, ఇల్లింగ్‌వర్త్, కెటిల్ బరో, మదన్ గోపాల్, నితిన్ తదితరులు అంపైర్లుగా పని చేయనున్నారు. ఇక శ్రీనాథ్, డేవిడ్ బూన్, మధుగలే తదితరులు రిఫరీలుగా వ్యవహరించనున్నారు. జూన్ 1 నుండి ప్రారంభమయ్యే ఈ వరల్డ్‌కప్ మెగాటోర్నీలో వీళ్ల ఫస్ట్‌రౌండ్స్ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేయనున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14